సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 8 సెప్టెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 318

| పేజీలు10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC

పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో

నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం బహుల పాడ్యమి రా.10.21 వరకు, పూర్వాభాద్ర రా.10.09 వరకు, వర్జ్యం ఉ.6.38 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.25 నుంచి 1.15 వరకు తిరిగి మ.2.54 నుంచి 3.44 వరకు

# ఓటు చోరులకు రక్షణ కల్పిస్తున్న ఈసీ

● ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు ● 2023లో కర్ణాటక అలంద్ నియోజకవర్గంలో వేలాది ఓట్ల తొలగింపే శాంపిల్ ● ఇందుకు కొన్ని గొప్పమైన శక్తులు ప్రయత్నించాయన్నది వాస్తవం ● ఈ దుశ్చర్యను అప్పుడే కాంగ్రెస్ వెలుగులోకి తీసుకువచ్చింది ● తాజా ఎన్నికలలోనూ అదే పంథాను అనుసరిస్తున్న కమలం పార్టీ

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల కమిషన్ వ్యవహారాలపై తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఈసీ ఓటు చోరీల్ని ప్రోత్సహిస్తూ, ప్రజాస్వామ్యానికి చేటు చేస్తున్నదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



6 లో

బీజేపీ ఎంపీలకు

## వర్క్ షాప్

ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం రెండు రోజుల పాటు నిర్వహణ



6 లో

వెనుజువెలా ఆక్రమణకు

## అమెరికా సిద్ధం



6 లో

● కరేబియన్‌లో ఉద్రిక్త వాతావరణం ● భారీగా సైన్యం మొహరింపుతో ఎప్పుడైనా ప్రత్యక్ష దాడికి ఛాన్స్ ● ఏడు యుద్ధాలు ఆపానని గొప్పగా చెప్పుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ● ఇప్పుడు మరో దేశంపై సైనిక చర్యకు సన్నద్ధమవుతుండటంపై చర్చనీయాంశం

13న ప్రధాని మోడీ

# మణిపూర్ పర్యటన

జాతి ఘర్షణల తర్వాత, తొలిసారి మణిపూర్‌లో పర్యటించనున్న ప్రధాని

● ఇంఫాల్ వ్యాప్తంగా సుందరీకరణ పనులు, విస్తృత భద్రతా ఏర్పాట్లు ● చారిత్రాత్మక కాంగ్లా కోట లోపల జరిగే సభను ఉద్దేశించి ప్రసంగం ● చూరచంద్‌పూర్‌లోని పీస్ గ్రౌండ్‌లో జరిగే సమావేశంలో నూ పాల్గొననున్న ప్రధాని

2023లో మణిపూర్‌లో కుకీలు, మైయితీలకు మధ్య జాతి ఘర్షణలు ప్రారంభయ్యాయి. అప్పటి నుంచి ఆ రాష్ట్రం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. ఇప్పుడిప్పుడే శాంతి నెలకొంటోంది. ఘర్షణలు ప్రారంభమైన రెండేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్రమోడీ మణిపూర్ పర్యటనకు వెళ్లుతున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ సెప్టెంబర్ 13న ఇంఫాల్‌కు చేరుకుని, చారిత్రాత్మక కాంగ్లా కోట లోపల జరిగే సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.



6 లో

సూపర్ సిక్స్ హిట్‌పై అనంతపురంలో

# కూటమి పార్టీల సభ

● సవాళ్లున్నా సంక్షేమం - అడ్డంకులను అధిగమించి అభివృద్ధి ● సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్... మేనిఫెస్టో హామీల అమల్లో బెస్ట్ ● 10వ తేదీ సాయంత్రం అనంతలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభ



3 లో

సూపర్ సిక్స్ విజయంపై రాష్ట్రంలో కూటమి పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక కూటమి తొలిసారి ఉమ్మడి సభ నిర్వహిస్తోంది. డబుల్ ఇంజన్ సర్కార్ 15 నెలల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్‌లో ఈ సభను నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా రాజీనామా

● ఇటీవల ఎన్నికల్లో పార్లమెంటు ఎగువసభలో మెజారిటీ కోల్పోయిన అధికార పార్టీ ● పార్టీలోని కొన్ని వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి ● 2024 అక్టోబరులో ప్రధానిగా బాధ్యతల స్వీకరణ ● కొత్త నేత ఎన్నికపై అధికార ఎల్‌డీపీ కసరత్తు ● జపాన్ రాజకీయాల్లో నెలకొన్న అనిశ్చితి



6 లో



## బిహార్‌లో రాజుకుంటున్న ఎన్నికల వేడి

సీట్ల సర్దుబాటుపై పార్టీల నేతల తర్జనభర్జన

6 లో

## పీఎంఎఫ్‌బివైలో కీలక మార్పులు

పథకంలో చేరిన పాడి, ఆక్వా రంగాల పంటలు



బుజ్జగింపా..?.

# మంత్రి పదవా..!

● వంగవీటి రాధా, మంత్రి లోకేష్ భేటీపై చర్చ ● కాపు సామాజికవర్గం, రాధా అనుయాయుల్లో ఉత్సుకత ● గత ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా నిబద్ధతతో ప్రచారం ● మా రాధాబాబుకు మంచి రోజులు రానున్నయనే భావనలో సన్నిహితులు ● భేటీ కీలక మలుపు అంటున్న రాజకీయ విశ్లేషకులు

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే, తెదేపా కాపు నేత వంగవీటి రాధాకృష్ణల భేటీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. లోకేష్ కార్యాలయం నుంచి వచ్చిన పిలుపు మేరకు రాధా ఆయనను ఇటీవల కలిశారు. వ్యక్తిగత పనులపై హైదరాబాద్ లో ఉన్న రాధా హుటాహుటిన విజయవాడ చేరుకుని మంత్రి లోకేష్‌ని కలిశారు.



2 లో

మాతా, శిశు వైద్య

# సేవలకు ఊతం

● అందుబాటులోకి రానున్న 1,000 పడకలు ● గుంటూరు జిజిహెచ్‌లో 500, కాకినాడ జిజిహెచ్‌లో 500 ● రూ.128 కోట్ల వ్యయంతో రెండు నూతన ఎంసిహెచ్ బ్లాకులు ● రు.51 కోట్లతో వైద్య పరికరాల కొనుగోలుకు మంత్రి సత్యకుమార్ ఆమోదం

ప్రభుత్వాస్పత్రుల్లో మాతా, శిశు వైద్య సేవలను విస్తరింపజేసి గర్భిణులు, నవజాత శిశువుల మరణాలను తగ్గించే కూటమి ప్రభుత్వ ప్రయత్నాల్లో ఒక పెద్ద అడుగు ముందుకు పడనుంది. గుంటూరు, కాకినాడ సర్వజన ఆస్పత్రు(జిజిహెచ్ )ల్లో రెండు నూతన ఎంసిహెచ్ (మదర్ అండ్ ఛైల్డ్ కేర్) బ్లాకుల ద్వారా సేవలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ రెండు బ్లాకుల్లో వైద్యసేవలందించడానికి అవసరమయ్యే వైద్య పరికరాలను, ఇతర అవసరమైన వస్తువులను రూ.51.33 కోట్లతో కొనుగోలు చేయడానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.



2 లో

పీపీపీ విధానంలో

# మెడికల్ కాలేజీలు

● గత పాలకులు చేస్తున్నవన్నీ అసత్య ఆరోపణలు ● 17 కాలేజీలు తెచ్చామంటున్న వాళ్లు కాలెజి నిర్మాణాలెందుకు పూర్తి చేయలే ● పనుల వేగవంతం కోసమే పిపిపి విధానం తీసుకొచ్చాం అని చెప్పుకున్న ● నిర్మాణాలనంతరం యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతాయి ● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

కొత్తగా నిర్మించే మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం అంటూ గత పాలకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆది వారం ఒక ప్రకటనలో ఖండించారు.



2 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


మా ఆయుధాలతోనే

## రష్యాపై దాడి



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉపయోగిస్తున్న ఆయుధాల్లో 60 శాతం తమ దేశంలోనే ఉత్పత్తి చేస్తున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇతర దేశాల నుంచి ఆయుధాలను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ.. స్వదేశీ ఉత్పత్తులపైనా దృష్టి పెట్టామన్నారు. ఓ వైపు సంఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ కీవ్ బలమైన, అత్యాధునిక ఆయుధాలను తయారు చేసే స్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు.

వివరాలు-6లో

అభివృద్ధిని అంతా

# రాష్ట్రానికి వినిపిద్దాం

● మంత్రి గొట్టిపాటి రవికుమార్ ● చంద్రబాబు సమర్థత వల్లనే పథకాలు అమలవుతున్నాయి ● ఎమ్మెల్యే ఆనందరావు, పరిటాల శ్రీరామ్

ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి సంక్షేమ ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలనిఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ప్రజల అభిప్రాయం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో డబ్బులు ఉండి పథకాలు అమలు చేయడం లేదని.. చంద్రబాబు నాయుడు సమర్థత వల్లే పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేపే విధంగా సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



2 లో

హలో... అమ్మా, నాన్నా...

# బాగున్నారా..?

● 110 గురుకులాల్లో 6 చొప్పున పే ఫోన్లు ● కార్పొరేట్ విద్యా సంస్థల తరహాలో టెలిఫోన్ బాక్సులు ● నిర్ణీత సమయంలో రోజుకు 2 గంటల పాటు తల్లిదండ్రులతో విద్యార్థులకు మాట్లాడుకునే అవకాశం ● నేడు పెనుకొండలోని రొద్దం ఎంజేపీలో టెలిఫోన్ బాక్సులను ప్రారంభించనున్న మంత్రి సవిత



2 లో

ట్రంప్ సుంకాలపై స్పందించే

## ధైర్యముందా?



6 లో

● అమెరికా కాటన్ దిగుమతులపై ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఎందుకు? ● ప్రతికూల పరిణామాలు స్థానిక రైతులు ఎదుర్కొనే అవకాశం ● అమెరికా రైతులను సంపన్నులు చేసేలా ప్రధాని చర్యలు ● ప్రధాని మోడీకి మాజీ సిఎం కేజ్రీవాల్ సవాల్

# ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించండి

**● కర్ణాటకలో మంత్రి లోకేశ్ పర్యటన ● పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహా స్వామీజీకి వినతి ● శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**



అమరావతి: కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ద్వారా చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీని మంత్రి లోకేశ్ సందర్శించారు. సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు తెలిపారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని నారా లోకేశ్ కోరగా.. పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ అంగీకారం తెలిపారు.

# అభివృద్ధిని అనంత జిల్లా నుంచి నుంచి రాష్ట్రానికి వినిపిద్దాం

**● మంత్రి గొట్టిపాటి రవికుమార్ ● చంద్రబాబు సమర్థత వల్లనే పథకాలు అమలవుతున్నాయి ● ఎమ్మెల్యే ఆనందరావు, పరిటాల శ్రీరామ్**



ఏపీస్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 07 : ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి సంక్షేమ ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలనిఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ప్రజల అభిప్రాయం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో డబ్బులు ఉండి పథకాలు అమలు చేయడం లేదని.. చంద్రబాబు నాయుడు సమర్థత వల్లే పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేపే విధంగా సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరొకసారి వైసీపీ నాయకులకు అవకాశం ఇవ్వకుండా వారు చేసే దుష్ప్రచారాలకు తెరదించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఇందు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ముందుకు రావాలన్నారు. అనంతపురం జిల్లాలో 14 స్థానాలకు 14 గెలిచారని అందుకే ఈ జిల్లా నుంచి రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు... ప్రజల అభిప్రాయం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో డబ్బులు ఉండి పథకాలు అమలు చేయడం లేదని.. చంద్రబాబు నాయుడు సమర్థత వల్లే పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేపే విధంగా సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరొకసారి వైసీపీ నాయకులకు అవకాశం ఇవ్వకుండా వారు చేసే దుష్ప్రచారాలకు తెరదించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఇందు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ముందుకు రావాలన్నారు. అనంతపురం జిల్లాలో 14 స్థానాలకు 14 గెలిచారని అందుకే ఈ జిల్లా నుంచి రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు... పథకాలను అనంత జిల్లా నుంచే రాష్ట్రానికి వినిపిద్దామని విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొనగా బాబు సమర్థత వల్లనే పథకాలు అమలవుతున్నాయని అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు, నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పార్టీ కార్యాలయం నందు 10 వ తేదీన జిల్లా కేంద్రమైన అనంతపురంలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంపై కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డితో పాటు ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ పరిటాల రవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ సందర్భంగా వెంకటాపురం వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీరామ్ నాయకత్వంలో ఇక్కడ పార్టీ ఎంత బలంగా ఉందో అర్థమవుతోందన్నారు. ఇక్కడ ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామస్థాయిలోకి వెళ్లి జన సమీకరణ చేయాలని సూచించారు. మనం చేసిన మంచి గురించి ప్రజలకు చెప్పే అవకాశం ఇప్పుడు మనకు లభించిందన్నారు. సంక్షేమ పథకాల విషయంలో అందరూ సంతోషంగా ఉన్నారని ఈ నేపథ్యంలో ఈ సభను విజయవంతం చేసేందుకు కూడా ప్రజలు ముందుకొస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఏ విధంగా అధ్వానంగా మారిందో అందరికీ తెలుసునన్నారు. ఇలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా చెప్పిన మాట ప్రకారం అన్ని పథకాలు అమలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ప్రజల అభిప్రాయం అని అన్నారు.

# బుజ్జగింపా..?. మంత్రి పదవా..!

**● వంగవీటి రాధా, మంత్రి లోకేష్ భేటీపై చర్చ ● కాపు సామాజికవర్గం, రాధా అనుయాయుల్లో ఉత్సుకత ● గత ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా నిబద్ధతతో ప్రచారం ● మా రాధాబాబుకు మంచి రోజులు రానున్నయనే భావనలో సన్నిహితులు ● భేటీ కీలక మలుపు అంటున్న రాజకీయ విశ్లేషకులు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే, తెదేపా కాపు నేత వంగవీటి రాధాకృష్ణల భేటీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. లోకేష్ కార్యాలయం నుంచి వచ్చిన పిలుపు మేరకు రాధా ఆయనను ఇటీవల కలిశారు. వ్యక్తిగత పనులపై హైదరాబాద్ లో ఉన్న రాధా హుటాహుటిన విజయవాడ చేరుకుని మంత్రి లోకేష్ ని కలిశారు. ఏపీ రాజకీయాల్లో ఇది మరో కీలక మలుపు తిరగబోతోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా కాపు సామాజికవర్గం గంపగుత్తుగా టీడీపీకి అనుకూలంగా మారే అవకాశాలు లేకపోలేదని పరిశీలకులు అంటున్నారు. రాష్ట్రంలో మంత్రి నారా లోకేశ్, ప్రముఖ నాయకుడు వంగవీటి రాధాకృష్ణ (రాధా) ఒకే వేదికపై ఇటీవల కలవడం రాజకీయ వర్గాల్లో భారీ చర్చ నడుస్తోంది. చాలా విరామం తర్వాత ఈ ఇద్దరు నేతలు భేటీ కావడం గమనార్హం. ఈ సమావేశం వెనుక దాగి ఉన్న అజెండా ఏమిటి? అనే అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణాజిల్లాలో వంగవీటి రాధా అసెంబ్లీ టికెట్ ను ఆశించారు. కొన్ని ప్రత్యేక రాజకీయ కారణాల దృష్ట్యా వంగవీటి రాధాకు టికెట్ అప్పట్లో తెదేపా ఇవ్వలేక పోయింది. సార్వత్రిక ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా రాష్ట్రంలో తెదేపా, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థుల విజయం కోసం వంగవీటి రాధాకృష్ణ విస్తృతంగా ప్రచారం చేశారు. అప్పుడే రాధాకు కూటమి ప్రభుత్వంలో మంచి గుర్తింపు లభిస్తుందని అంతా భావించారు. మరీ ముఖ్యంగా కాపు సామాజికవర్గం, వంగవీటి రంగా అభిమానులు ఎంతో ఆశపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎప్పటికప్పుడు రాధాకు కూటమి ప్రభుత్వం నుంచి పిలుపు వస్తుందని అంతా భావించారు. అయితే ఎటువంటి పిలుపు రాకపోవడంతో అంతా నిరుత్సాహానికి గురయ్యారు. కాపు సామాజికవర్గంలో కొందరు రాధాపై వత్తిడి కూడా తీసుకువచ్చారు. అయితే గతంలో మాదిరి కాకుండా రాధా అచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎంతో సంయమనం పాటిస్తున్నారు. తొందరపడకూడదు..తనకు గుర్తింపు వస్తుంది. అప్పటి వరకు వేచి ఉందామని అభిమానులకు సర్ది చెప్పుతున్నారు. ఆ సంయమనం, వివాదాలకు దూరంగా ఉంటూ అవసరమైన సమయంలో పార్టీకి అండగా ఉంటూ వస్తున్నారు. దీనికితోడు రాధాకు తెదేపా అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ తో పాటు జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కూడా మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

ఈ నేపథ్యంలోనే పార్టీకి కష్టపడి పనిచేసిన నేతలకు పదవులు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగా మంత్రి లోకేష్. వంగవీటి రాధా తో చర్చించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు నాలుగు రోజుల క్రితం లోకేష్ పిలుపుమేరకు హైదరాబాదు విజయవాడ వచ్చిన వంగవీటి రాధా మంత్రిని కలిసి పలు విషయాలు చర్చించినట్లు సమాచారం. అయితే లోకేష్ వంగవీటి రాధాను బుజ్జగించారా? లేదా మంత్రి పదవి ఇవ్వడానికి ఆఫర్ ఇచ్చారా అనే విషయం బయటకు రాలేదు. వారిద్దరి మధ్య జరిగిన చర్చలు గోప్యంగా ఉన్నాయి. రాధా కూడా ఇరువురి మధ్య జరిగిన సంభాషణల వివరాలను రహస్యంగానే ఉంటారు.

**నారా లోకేశ్ నుంచి స్పష్టమైన హామీ**

అయితే, ఎన్నికలు ముగిసి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా వంగవీటి రాధాకు ఎలాంటి పదవి లభించకపోవడంపై ఆయన అనుచరుల్లో కొంత అసంతృప్తి నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ పదవి లేదా మరో కీలక నామినేటెడ్ పదవిని వారు ఆశించారు.

# హలో... అమ్మా...నాన్నా...బాగున్నారా..?

**● ఎంజేపీ స్కూల్‌లో పే ఫోన్లు ఏర్పాటు ● 110 గురుకులాల్లో 6 చొప్పున పే ఫోన్లు ● కార్పొరేట్ విద్యా సంస్థల తరహాలో టెలిఫోన్ బాక్సులు ● నిర్ణీత సమయంలో రోజుకు 2 గంటల పాటు తల్లిదండ్రులతో విద్యార్థులకు మాట్లాడుకునే అవకాశం ● ఫోన్ సేవలతో విద్యార్థుల్లో తీరనున్న ఇంటి బెంగ ● నేడు పెనుకొండలోని రొద్దం ఎంజేపీలో టెలిఫోన్ బాక్సులను ప్రారంభించనున్న మంత్రి సవిత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హలో... అమ్మా... నాన్నా... బాగున్నారా..? నేను మీ చిన్నాను... అంటూ బీసీ బిడ్డలు తమ తల్లిదండ్రులకు ఫోన్లో రోజూ పలుకరించే అవకాశం... కళ్లెదుటే ఉండాల్సిన బిడ్డ ఎక్కడో దూరంగా గురుకులంలో ఉంటూ తింటున్నాడో.. లేదో..? బెంగతో మదనపడే తల్లిదండ్రులకు రోజూ తమ బిడ్డ పలుకరింపు వినే సదావకాశం కూటమి ప్రభుత్వం కల్పించింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సౌకర్యార్థం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల్లో పే ఫోన్ పేరుతో టెలిఫోన్ బాక్స్ లు ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 గురుకుల పాఠశాలల్లో పే ఫోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో గురుకుల పాఠశాలలో ఆరు చొప్పున పే ఫోన్లు ఏర్పాటు చేయబోతోంది. ఈ ఫోన్లను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సోమవారం పెనుకొండ నియోజక వర్గం రొద్దం ఎంజేపీ స్కూల్లో ప్రారంభించబోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 గురుకుల పాఠశాలల్లో 40 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కుటుంబానికి, తల్లిదండ్రులకు దూరంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతుంటారు. నెలకో, రెండు నెలలకో తల్లీదండ్రి వస్తే వారితో కాసేపు మాట్లాడడం, వారు వెళ్లిపోయాక దిగాలు పడిపోవడం విద్యార్థులకు పరిపాటిగా మారిపోయింది. విద్యార్థుల మానసిక వేదనను గుర్తించిన ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో పే ఫోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ఫోన్ల ద్వారా తమ తల్లిదండ్రులు, బంధువులతో రోజూ మాట్లాడుకునే అవకాశం కలుగుతుంది. తరుచూ తల్లిదండ్రులతో మాట్లాడుతుండడం వల్ల విద్యార్థులకు ఇంటిపై ఉన్న బెంగపోవడంతో పాటు విద్యపై దృష్టి సారించడానికి అవకాశం కలుగుతుందనేది ప్రభుత్వ భావన.



**రోజుకు రెండు గంటల మాత్రమే అవకాశం**

రాష్ట్రంలో ఉన్న 110 గురుకుల పాఠశాలల్లో ఆరు పే ఫోన్లు చొప్పున ఏర్పాటు చేయనున్నారు. తల్లిదండ్రులు, బంధువులతో ఫోన్ లో మాట్లాడానికి రోజుకు రెండు గంటల సమయం కేటాయించనున్నారు. ఉదయం తరగతలు ప్రారంభానికి ముందు ఒక గంట, సాయంత్రం మరో గంట ఫోన్లో మాట్లాడానికి అవకాశం కల్పిస్తారు. ఆయా పాఠశాలల సౌలభ్యాన్ని సమయం నిర్ణయించుకునే అవకాశం ప్రిన్సిపాళ్లకు ప్రభుత్వం కల్పించింది.

**స్మార్ట్ కార్డుతో ఫోన్ చేసుకునే వీలు**

విద్యార్థులకు ప్రభుత్వం ఏటీఎం కార్డుల తరహాలో స్మార్ట్ కార్డులు అందజేస్తోంది. ఈ కార్డులకు రూ.10లు రీ ఛార్జి చేయాల్సి ఉంటుంది. ఒక్కో నిమిషానికి ఒక్కో రూపాయి వ్యయమవుతుంది. విద్యార్థులే తమ కార్డులకు రీఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థి ఎన్ని పర్యాయాలైన స్మార్ట్ కార్డుకు రీఛార్జి చేసుకోవొచ్చు. తల్లిదండ్రులు సూచించిన నాలుగు ఫోన్ నెంబర్లు మాత్రమే ఆ స్మార్ట్ కార్డులో పొందుపరుచుతారు. విద్యార్థులు ఆ ఫోన్ నెంబర్లకు మాత్రమే ఫోన్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. విద్యార్థుల సౌకర్యం కోసం ఏర్పాటు చేస్తున్న పే ఫోన్లు దుర్వినియోగం కాకుండా ఉండేలా సీసీ కెమెరాలతో పర్యవేక్షించనున్నారు.

**కార్పొరేట్ విద్యా సంస్థల తరహాలో**

కార్పొరేట్ విద్యా సంస్థల్లో పే ఫోన్లు సౌకర్యం ఉంటుంది. ఇపుడీ అవకాశం ఎంజేపీ స్కూళ్లో చదువుకునే బీసీ విద్యార్థులకు వచ్చింది. ప్రభుత్వ పరిధిలో ఉన్న మిగిలిన గురుకుల సంక్షేమ పాఠశాల్లో ఈ తరహా టెలిఫోన్ బాక్సులు ఇంకా ఏర్పాటు చేయలేదు. గురుకుల పాఠశాలల్లో చదివేదే అత్యధిక మంది పేద విద్యార్థులే. తమ బిడ్డలను చూసుకోవడం సుదూర ప్రాంతాల్లో ఉండే పేద తల్లిదండ్రులకు ఆర్థిక భారంతో కూడుకున్నది. పే ఫోన్ల ఏర్పాటుతో తమ బిడ్డలతో రోజూ మాట్లాడుకునే అవకాశం తల్లిదండ్రులకు, బంధువులకు, సంరక్షలకు కులుగుతుంది.

**ప్రభుత్వంపై భారం లేదు**

110 గురుకుల పాఠశాల్లో ఏర్పాటు చేసే పే ఫోన్ల వల్ల ప్రభుత్వంపై ఎటువంటి భారమూ పడడం లేదు. ఎం.ఆర్. కె.ఆర్. ఐటీ సొల్యూషన్ సంస్థ ఈ ఫోన్ల ఏర్పాటుకు ముందుకొచ్చింది. విద్యార్థులు చేసుకునే రీ ఛార్జే ఆ సంస్థకు ఆదాయంగా వస్తుంది. కార్పొరేట్ విద్యా సంస్థల్లోనూ ఇదే తరహాలో టెలిఫోన్ బాక్సులు ఏర్పాటు చేస్తుంటారు.

**పే ఫోన్లతో విద్యార్థులకు మేలు**

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీ విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా బీసీ హాస్టళ్లు, గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించింది. గత ప్రభుత్వం పెట్టిన డైట్, కాస్మోటిక్ ఛార్జీల బకాయిలను అధికారంలోకి రాగానే చెల్లించాం. హాస్టళ్ల మరమ్మతులకు, వసతుల కల్పనకు నిధులు మంజూరు చేశాం. పౌష్టికాహారం అందజేయడంలో మెనూను సక్రమంగా అమలు చేయిస్తున్నాం. విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నాం. ఇంటిలో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం నిధులు అందజేశాం. రూ.2,250ల విలువ కలిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేశాం. గురుకుల పాఠశాలల్లో కంప్యూటర్ లేబ్ లు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే లక్ష్యం. 110 ఎంజేపీ స్కూళ్లో పే ఫోన్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు కలుగుతుంది. తమ వారితో రోజూ మాట్లాడుకునే అవకాశం కలుగుంది. దీనివల్ల విద్యార్థుల్లో మానసిక ధృడత్వం పెరిగి విద్యపై మరింత దృష్టి పెట్టే అవకావం కలుగుతుంది.

## పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొత్తగా నిర్మించే మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం అంటూ గత పాలకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఏమన్నారంటే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై గత ప్రభుత్వాధినేత, పాలకులు చేస్తున్నవి అసత్య ఆరోపణలు అని కొట్టిపారేశారు.మెడికల్ కాలేజీను ప్రభుత్వాలు నిర్వహించడం కన్నా ఆయా రంగాల్లో నిపుణులైన వారు నిర్వహిస్తే ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో పీపీపీ విధానం ద్వారా నిర్మాణాల్లో వేగం పెరుగుతుందని, నిర్మాణం పూర్తైన అనంతరం కాలేజీలపై నియంత్రణ, యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని తద్వారా వైద్య విద్య ఎక్కువ మందికి అందుబాటులోకి వస్తుందని, ప్రభుత్వంపై భారం తగ్గుతుందని స్పష్టం చేశారు. అంతేగాక పీపీపీ విధానంలో నిర్మిస్తున్న కొత్త మెడికల్ కాలేజీలతో పాటు ప్రతి మెడికల్ కాలేజీలో కనీసం 150 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. వైద్య విద్య, ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని కానీ విపక్షం ఈ వాస్తవాలను పక్కన పెట్టి రూ.8,500 కోట్ల విలువైన కాలేజీలను రూ.5,000 కోట్లకు బినామీలకు లీజుకు ఇస్తున్నారని వక్రీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. అసలు నిర్మాణాలు కూడా పూర్తి చేయకుండా సగంలో పెట్టి ఏదో విపక్షనేత సంపాదించి పెట్టిపోయిన ఆస్తిని అమ్మేస్తున్నట్లుగా బిల్డప్ ఇస్తున్నారని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు.ఆర్థిక సమస్యలతో మూలనపడ్డ కాలేజ్ లను మళ్లీ పిపిపి విధానంలో పట్టాలు ఎక్కించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. సుదీర్ఘ కసరత్తు చేసి కేబినెట్ లో సమగ్రంగా చర్చించి తీసుకున్న నిర్ణయాన్ని గత పాలకులు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పు దోవ పట్టించడం సరైన విధానం కాదని హెచ్చరించారు. మంత్రి దుర్గేష్ ఇంకా ఏమన్నారంటే సెల్ఫ్ ఫైనాన్స్ విధానం అని మెడికల్ సీట్ల ఫీజును రూ.12 లక్షలు చేసి అమ్మకానికి పెట్టే విధానాన్ని తెచ్చిన గత ప్రభుత్వాధినేత నేడు పిపిపి విధానాన్ని తప్పు పట్టడం విచిత్రంగా ఉంది . తాము 17 మెడికల్ కాలేజీలు కడితే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేస్తుందని ఆయన చేస్తున్నది విష ప్రచారం. గత ప్రభుత్వంలో మార్కాపురం కాలేజీని 17 శాతం, మదనపల్లె కాలేజీని 12 శాతం, పులివెందుల కాలేజీని 77 శాతం, ఆదోని కాలేజీ కేవలం 15 శాతం మాత్రమే పూర్తి చేశారు. 17 కాలేజీలు తెచ్చాను అని చెప్పుకున్న ఆయన ఒక్క మెడికల్ కాలేజీని కూడా పూర్తిచేయలేదు. అన్ని కాలేజ్ లకు కలిపి రూ.8,500 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా వారి హయాంలో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వ హయాంలో 5 కాలేజీలు నిర్మించినట్లు చెప్పుకొంటున్న కాలేజీల్లోనూ క్లాసులు కూడా ప్రారంభం కాలేదు.కనీసం సిబ్బందిని కూడా నియమించలేదు. హాస్టళ్లు అందుబాటులో లేవు.అడ్మినిస్ట్రేషన్ విధానం లేదు. 2023-24 విద్యా సంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో అరకొర వసతులతోనే కళాశాలలు ప్రారంభమయ్యాయి.

## మాతా, శిశు వైద్యసేవలకు ఊతం



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ సెప్టెంబర్ 07 : ప్రభుత్వాస్పత్రుల్లో మాతా, శిశు వైద్య సేవలను విస్తరింపజేసి గర్భిణులు, నవజాత శిశువుల మరణాలను తగ్గించే కూటమి ప్రభుత్వ ప్రయత్నాల్లో ఒక పెద్ద అడుగు ముందుకు పడనుంది. గుంటూరు, కాకినాడ సర్వజన ఆస్పత్రు(జిజిహెచ్ )ల్లో రెండు నూతన ఎంసిహెచ్ (మదర్ అండ్ ఛైల్డ్ కేర్) బ్లాకుల ద్వారా సేవలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ రెండు బ్లాకుల్లో వైద్యసేవలందించడానికి అవసరమయ్యే వైద్య పరికరాలను, ఇతర అవసరమైన వస్తువులను రూ.51.33 కోట్లతో కొనుగోలు చేయడానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.

**రెండు నూతన ఎంసిహెచ్ బ్లాకులు**

గుంటూరు జిజిహెచ్ లో పూర్వ విద్యార్థుల (%+వీజూచీూ%) ఆర్థిక సహకారంతో రూ.86 కోట్లతో నిర్మించబడుతున్న నూతన ఎంసిహెచ్ బ్లాకు త్వరలో పూర్తి కానున్నది. దీనిలో 500 పడకల ద్వారా మాతా, శిశు వైద్యసేవల్ని విస్తృతం చేయనున్నారు. ఇదే రీతిన, కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల (%=వీజూచీూ%) సహకారంతో రూ.46 కోట్లతో నిర్మాణంలో వున్న మరో ఎంసిహెచ్ బ్లాకు కూడా త్వరలో పూర్తి కానున్నది. దీనిలో కూడా మరో 500 పడకలతో సేవలందించేదుకు వీలుంది

**రూ.51 కోట్లతో వైద్య పరికరాలు**

ఈ రెండు ఎంసిహెచ్ బ్లాకు ల ద్వారా సేవలందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు, అనుబంధ సామ్రగిని రూ.51.33 కోట్లతో కొనుగోలు చేయడానికి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అనుమతించారు. మొత్తం 332 రకాలకు చెందిన 5,687 పరికరాలు మరియు సామ్రగిని కొనుగోలు చేస్తారు. గుంటూరు జిజిహెచ్ లో 37 రకాలకు చెందిన 1,187 పరికరాలను రు.23.51 కోట్లతో అందజేస్తారు. కాకినాడ జిజిహెచ్ లో 295 రకాలకు చెందిన 4,500 పరికరాలను రు.27.82 కోట్లతో ఏర్పాటు చేస్తారు. ఈ కొత్త బ్లాకుల కోసం పడకలు, బెడ్లు, ఐసియు బెడ్లు, పేషెంట్ మోనిటర్లు, వెంటిలేటర్లు, డీఫిబ్రిలేటర్లు, ఇసిజి మెషీన్లు, మొబైల్ ఎక్స్‌రే యూనిట్లు, మొబైల్ అల్ట్రా సౌండ్ మెషీన్లు, నిబులైజర్లు, డెలివరీ సెట్లు, ఆక్సీ మీటర్లు, ఫోటో థెరపీ యూనిట్లు, సర్జికల్ ఛైర్లు వంటి పలు రకాల వైద్య పరికరాలను భారీ స్థాయిలో కొనుగోలు చేయనున్నారు.

**మంత్రి అభినందనలు**

ఈ రెండు ఆస్పత్రుల్లో ఎంసిహెచ్ బ్లకుల నిర్మాణానికి ముందుకొచ్చిన గుంటూరు మెడికల్ కాలేజీ అలమ్నై ఆఫ్ నార్త్ అమెరికా (%+వీజూచీూ%), కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ అలమ్నై ఆఫ్ నార్త్ అమెరికా (%=వీజూచీూ%)లను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఈ బ్లాకుల నిర్మాణాలకు కృషి చేసిన ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లు, సిబ్బందిని మంత్రి ప్రశంసించారు.

## జైలు నుంచి లిక్కర్ కేసు నిందితుల విడుదల



విజయవాడః ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో ముగ్గురు నిందితులు బెయిల్ పై విడుదల య్యారు. విజయవాడ ఏసీబీ కోర్టు వారికి బెయిల్ మంజూరు చేయడంతో, వారు జైలు నుంచి బయటకు వచ్చారు. బెయిల్ పొందిన వారిలో ధనుంజయ రెడ్డి (ఏ-31), కృష్ణమోహన్ రెడ్డి (ఏ-32), మరియు బాలాజీ గోవిందప్ప (ఏ-33) ఉన్నారు. వీరు మే నెలలో ఈ కేసులో అరెస్టు అయ్యారు. అప్పటి నుండి వారు విజయవాడలోని సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. సుదీర్ఘ కాలం జైలులో గడిపిన తర్వాత వారికి ఇప్పుడు ఊరట లభించింది. నిందితులకు బెయిల్ మంజూరు చేయడంపై కేసు విచారణ చేస్తున్న స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఏసీబీ కోర్టు ఇచ్చిన బెయిల్ పై స్టే విధించాలని కోరుతూ సిట్ హైకోర్టుకు వెళ్లే యోచనలో ఉంది. ఈ కేసులో కీలక నిందితులుగా భావిస్తున్న వీరికి బెయిల్ లభిస్తే, కేసు విచారణకు అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉందని సిట్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో, సిట్ హైకోర్టులో అప్పీల్ చేసి, బెయిల్‌ను రద్దు చేయించడానికి ప్రయత్నాలు చేయనుంది. ఈ కేసులో నిందితులకు బెయిల్ లభించడం అనేది భవిష్యత్తు విచారణపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. ఒకవైపు సిట్ హైకోర్టులో కేసు వేయడానికి సిద్ధమవుతుండగా, మరోవైపు నిందితులు జైలు నుంచి విడుదలయ్యారు. ఈ పరిణామాలు ఈ కేసులో కొత్త మలుపులకు దారి తీసే అవకాశం ఉంది. కేసు విచారణ, తదుపరి చర్యలు, మరియు హైకోర్టులో సిట్ దాఖలు చేయబోయే అప్పీల్ పై ఉత్కంఠ నెలకొంది.



"స్వాతంత్ర్యం దేవుని అందించిన వరం, అది ఏ విధంగానైనా రక్షించాలి."
ఛత్రపతి శివాజీ మహారాజ్



"నేను జీవించిన కుక్క కంటే చనిపోయిన సింహాన్ని ఇష్టపడతాను."
మహారాణా ప్రతాప్



"ధైర్యం మరియు జ్ఞానం కలిసినవి పాలకుడి ఆత్మ."
రాణి రుద్రమ దేవి

## సూపర్ సిక్స్ హిట్‌పై అనంతపురంలో కూటమి పార్టీల సభ

● సవాళ్లున్నా సంక్షేమం- అడ్డంకులను అధిగమించి అభివృద్ధి. ● సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్... మేనిఫెస్టో హామీల అమల్లో బెస్ట్
● సుపరిపాలనతో బ్రాండ్ ఇమేజ్-పెట్టుబడులకు భరోసా ● అన్ని వర్గాలకు బాసటగా కూటమి పాలన
● 15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అనంత లో ఎన్డీఏ మీటింగ్
● 10వ తేదీ సాయంత్రం అనంత లో సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభ



అమరావతి, సెప్టెంబరు7: సూపర్ సిక్స్ విజయంపై రాష్ట్రంలో కూటమి పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక కూటమి తొలిసారి ఉమ్మడి సభ నిర్వహిస్తోంది. డబుల్ ఇంజన్ సర్కార్ 15 నెలల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేలా అనంతపురంలోని ఇంద్రప్రస్థనగర్ లో ఈ సభను నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ అగ్ర నేతలు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు హాజరు కానున్నారు. ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది ప్రజలు హాజరయ్యేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలు నిర్వహించే తొలి సభ కావటంతో దీన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఏడాది కాలంలోనే అత్యంత కీలకమైన నిర్ణయాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమం అందించటంపై ఈ సభలో ప్రధానంగా ప్రస్తావించనున్నారు. మొత్తంగా 15 నెలల పాలనా విజయాలను అభివర్ణించేలా సభను నిర్వహించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. పార్టీల వారీగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాయి. 2024 ఎన్నికల ముందు కూటమిగా ఏర్పడిన మూడు పార్టీలు ప్రజల ముందుకు కలిసి వెళ్లాయి. 94 శాతం స్ట్రైక్ రేట్ తో సాధారణ ఎన్నికల్లో కలిసి విజయం సాధించాయి. 164 సీట్లతో కనీవినీ ఎరుగని విజయం దక్కించుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పాలనా పగ్గాలు చేపట్టిన అనంతరం సంయుక్త నిర్ణయాలతో ప్రజా పాలన సాగిస్తున్నాయి. ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరింది. అలాగే ప్రభుత్వంగా ఇప్పటి వరకు అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ బహిరంగ సభ ద్వారా ప్రజలకు చెప్పాలని కూటమి అగ్రనాయకత్వం భావిస్తోంది.

**సవాళ్లున్నా సంక్షేమం అభివృద్ధి వైపు అడుగులు :** గత పాలకులు చేసిన విధ్వంసంతో ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారింది. వ్యవస్థలు ధ్వంసం అయ్యాయి. అవినీతి అక్రమాలతో రాబడి కుంటుపడింది. పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పారిపోయాయి. ఏపీ రోడ్ల గురించి పొరుగు రాష్ట్రాల్లోనూ హేళనగా మాట్లాడిన దుస్థితి. అనేక ఆర్థిక సవాళ్లు ఉన్నా ఊహించని స్థాయిలో సంక్షేమం, అభివృద్ధి చేసేందుకు సంకల్పించింది. 15 నెలల క్రితం అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా నిర్ణయాలు అమలు చేసింది. సంక్షేమం ఒకవైపు, అభివృద్ధి ఇంకోవైపు అంటూ పాలనను పరుగులు పెట్టించింది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగానే పాలనా పగ్గాలు చేపడుతూనే పెంచిన పెన్షన్లను అమలు చేసేలా తొలిసంతకం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. హామీ ఇచ్చిన నాటి నుంచే పెంచిన పెన్షన్లను అమల్లోకి తెచ్చి మూడు నెలల బకాయిలు కలిపి వృద్ధులు, దివ్యాంగులు, ఇలా వివిధ కేటగిరీలకు చెందిన పెన్షనర్లకు అందించింది కూటమి సర్కారు. ప్రతీ నెల జరిగే సామాజిక పండుగగా పెన్షన్ల పథకం అమలు చేస్తోంది కూటమి ప్రభుత్వం. ఇప్పటి వరకూ దాదాపు రూ.45 వేల కోట్లను వ్యయం చేసింది. మహిళలకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇచ్చేలా దీపం 2.0 పథకాన్ని దిగ్విజయంగా అమలు చేస్తోంది. 2.3 కోట్ల ఉచిత గ్యాస్ సిలెండర్లు మహిళల ఇళ్లల్లో వెలుగులు నింపాయి. తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉన్నా వారందరికీ ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలిచింది. 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ.13 వేల చొప్పున నిధుల్ని జమ చేసింది. దీని కోసం రూ.10 వేల కోట్లను కూటమి వెచ్చించింది. గతంలో ఒక్కరికి మాత్రమే ఈ సాయం అందేది.. కానీ కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్నా వర్తింప చేసింది. అన్నదాతలకు ఆత్మ బంధువుగా నిలుస్తూ 44 లక్షల మంది రైతులకు రూ.20 వేల చొప్పున మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తోంది. గత పాలకులు ఏడాదికి రూ.7,500 విదిలిస్తే.. కూటమి సర్కారు ఒక్క విడతకే రూ.7 వేలను వారి ఖాతాల్లో వేసింది. దీని కోసం రూ.3,200 కోట్లను వ్యయం చేసింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ స్త్రీశక్తి పథకం అమలు చేస్తోంది కూటమి. 5 కోట్ల పైచిలుకు ప్రయాణాలతో మహిళలు ఈ పథకాన్ని సూపర్ హిట్ చేశారు. దీని కోసం రూ.2 వేల కోట్లను వెచ్చిస్తున్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీనీ నిలబెట్టుకుంది కూటమి సర్కారు. అలాగే పెట్టుబడులను ఆకర్షించడం... పరిశ్రమలు స్థాపించడం ద్వారా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు, ఉపాధి కల్పన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సుపరిపాలనతో రాష్ట్ర బ్రాండ్ ఇమేజీని పునరుద్ధరించి... 15 నెలల కాలంలో దాదాపు రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకుంది ప్రభుత్వం. వీటి ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

**అందరికీ—ఆరోగ్య—సేవ :** పేదవాడికి ఆకలి తీర్చేలా రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిన ప్రభుత్వం రూ.5కే భోజనం అందిస్తోంది. ఇప్పటి వరకూ 5.6 కోట్ల భోజనాలు అన్నార్తుల కడుపు నింపాయి. ఇక రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య ధీమా కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం విప్లవాత్మకం. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా పేద ధనికా అనే తారతమ్యం లేకుండా 5



కోట్ల మంది ప్రజలకు వర్తింప చేస్తూ యూనివర్సల్ హెల్త్ పాలసీని అమలు చేస్తూ నిర్ణయం తీసుకుంది. రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలు ఉచితంగా చేయించుకునేందుకు ఆస్కారం కల్పించింది రాష్ట్రప్రభుత్వం. సంక్షేమాన్ని-అభివృద్ధిని కలగలిపి పాలన చేస్తూ ఇప్పటికే సంక్షేమంపై రూ. లక్ష కోట్లకు పైగా వెచ్చించింది కూటమి సర్కారు. గత పాలకులు ఐదేళ్ల కాలంలో 2 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించామని గొప్పలు చెప్పుకుంటుంటే.. కేవలం 15 నెలల కాలంలోనే రూ. లక్ష కోట్లకు పైగా వ్యయం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఏడాదిలోనే ఇరిగేషన్ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించింది ప్రభుత్వం. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా రాయలసీమ చివరి భూములకు తొలి సారి సాగు నీరు అందించింది ప్రభుత్వం.

**అన్ని వర్గాలకు అండగా :** బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది. చేతి వృత్తులు, కులవృత్తులైన అన్ని వర్గాలకు బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అండగా నిలుస్తోంది. బీసీల రక్షణ చట్టం తీసుకుని వచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను గత ప్రభుత్వం 24 శాతానికి తగ్గిస్తే... తిరిగి 34 శాతానికి పెంచేలా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు రూ.98,000 సబ్సిడీ ఇస్తోంది. దేవాలయాల్లో పని చేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు ప్రభుత్వం పెంచింది... అలాగే ఈ వర్గాలకు దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించేలా నిర్ణయం తీసుకుంది. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తోంది. మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టు కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్లు కేటాయించింది. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తోంది. మత్స్యకారుల సేవలో



పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించింది. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్కు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్స్కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5 శాతం రీయింబర్స్మెంట్ ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నేతన్న భరోసా కింద చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయంగా ఇవ్వాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 10 శాతం కేటాయింపు, కురబలకు, యాదవులకు సబ్సిడీలో గొర్రెలు, మేకలు, పశువులు అందించి ఉపాధి కల్పిస్తోంది. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా...ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. ఏజెన్సీ ప్రాంతాల్లో 'అడవితల్లి బాటలో' కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టింది. మైనారిటీల హక్కులు పరిరక్షిస్తూ, అవసరాలు తీరుస్తోంది. ఇమామ్లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తోంది. హజ్ యాత్రికులకు ఒకొక్కరికి రూ.1 లక్ష ఆర్థికసాయం అందిస్తున్నాం. గన్నవరం ఎయిర్పోర్టును ఎంబార్కేషన్ పాయింట్గా చేసింది. 8,427 మంది పాస్టర్లకు రూ.5,000 గౌరవ వేతనాన్ని ప్రభుత్వం ఇస్తోంది. ఇక అర్చకుల జీతాలను రూ. 15 వేలు చేసిన ప్రభుత్వం... ధూప దీప నైవేద్యాలకు ఆలయానికి రూ. 10 వేల చొప్పున చెల్లిస్తోంది. ఇక వేద విద్యార్థులకు రూ. 3 వేల స్టైఫండ్ కూటమి ప్రభుత్వం అందిస్తోంది.

**టీమ్ ఎన్డీఏగా సక్సెస్ :** చిన్నపాటి పొరపొచ్చాలు కూడా లేకుండా కూటమి సర్కారు పాలన కొనసాగిస్తోంది. ఎన్నికలకు ముందు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా... సీట్ల సర్దుబాటు చేసుకున్న మూడు పార్టీలు... అధికారంలోకి వచ్చాక కూడా అదే పంథాతో వెళ్తున్నాయి... కలిసికట్టుగా నడుస్తున్నాయి. 15 నెలల కాలంలో సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్-మంత్రి లోకేష్-బీజేపీ అగ్ర నేతలు అత్యంత సమన్వయంతో పని చేస్తున్నారు. అవసరమైన సమయాల్లో కేంద్రంతో, ప్రధాని మోదీతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేయిస్తున్నారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ మూడు పార్టీల మధ్యే అంతే సమన్వయం, సహకారం కన్పిస్తోంది. ప్రాంతాలు, జిల్లాల వారీగా... ఆయా సామాజిక వర్గాల సమీకరణాలను బేరీజు వేసుకుని నామినేటెడ్ పదవుల కూర్పు చేపడుతున్నారు. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఇప్పటి వరకు సుమారు 60 వేల మేర నామినేటెడ్ పదవుల భర్తీ సాఫీగా జరిగింది. కలిసి వచ్చాం, కలిసి గెలిచాం, కలిసి పని చేస్తున్నాం.. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం అనే రీతిలో ఓ బలమైన సంకేతాన్ని ఈ వేదిక ద్వారా పంపాలన్నది కూటమి నేతల లక్ష్యంగా కన్పిస్తోంది.



## నిండుకుండలా కళకళలాడుతున్న నాగార్జునసాగర్

### 14 గేట్లు ఎత్తి నీటి విడుదల



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మరోసారి తెరిచారు. 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్కు ఇన్ఫ్లో 1,67,702 క్యూసెక్కులు వస్తుండగా, అంతే మొత్తంలో ఔట్ఫ్లోగా వదులుతున్నారు. కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,454 క్యూసెక్కులు, పవర్హౌస్కు 33,942 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 589.80 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 311.44 టీఎంసీలుగా నమోదైంది.

## కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ సభలో మంత్రి రామానాయుడు




ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : రాష్ట్రంలో మానవత్వంతో పని చేసే కూటమి ప్రభుత్వం ను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని, జరిగిన మేలును పదిమందికి చెప్పాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో ఆయన కార్యాలయంలో నియోజకవర్గం లో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 53 మందికి రూ22 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. పేదలకు వైద్య సాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే ఏడాది కాలంలో 6 కోట్లు50 లక్షలు వరకు అందించమన్నారు. వారం వారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయంగా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి వర్గాలు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ సాయం కోసం ఒకసారి దరఖాస్తు చేసుకుంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మంజూరు అయిన తర్వాత పిలిచి ఇస్తున్నామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు దరఖాస్తు చేసుకుంటే డ్రైన్ల, కాలువల వెంబడి పడవేసేవారని ఆ పార్టీ నాయకుడు దరఖాస్తు చేసుకుంటేనే దిక్కు లేదన్నారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ చంద్రబాబు ఫోటోలు ఇంట్లో పెట్టుకుని ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా క్షేమంగా సంతోషంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒకే రోజు 53 మందికి 22 లక్షలు వైద్యసాయం అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిడిపి జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యం



రాప్తాడులో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన విస్తృత పర్యటన అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని ,ఏడాది పాలనలోనే ఇచ్చిన హామీలను అమలుచేసి చూపారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనివిని ఎరుగని రీతిలో ఏడాదిలోనే ఇచ్చిన హామీలు నా అమలు చేసి సంక్షేమ సారథిగా చరిత్రలో నిలిచారన్నారు. ఈనెల 10న జరగబోయే "సూపర్ సిక్స్%% సూపర్ హిట్" బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలతో కలిసి పర్యటించారు. పర్యటనలో భాగంగా పరిటాల రవీంద్ర స్వగ్రామం వెంకటాపురం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి, పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పరిటాల నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సున్నితమ్మ, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ లు ఎమ్మెల్యే ఏలూరి కి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. తొలుత ఎమ్మెల్యే పల్లె సింధూర అనంతపురం నివాసంలో అల్పాహారం స్వీకరించిన ఆయన, తరువాత మంత్రులతో కలిసి వెంకటాపురంలో విస్తృత పర్యటించారు.

## విశాఖలో మహిళల ప్రపంచ కప్

● తొలి మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా మంత్రి లోకేశ్
● మీడియాకు వెల్లడించిన ఏసీఏ ప్రధాన కార్యదర్శి సానా సతీశ్



విశాఖపట్నం: మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 మ్యాచ్లకు విశాఖ ఆతిథ్యమివ్వనుంది. ఈ నేపథ్యంలో ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో మహిళల ప్రపంచకప్ ట్రోఫీని ఏసీఏ ప్రధాన కార్యదర్శి సానా సతీశ్, ఏసీఏ సభ్యులు ఆవిష్కరించారు. ఈ టోర్నీలో ఐదు మ్యాచ్లు విశాఖలో జరగనున్నట్లు సానా సతీశ్ తెలిపారు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మహిళా క్రికెటర్లు విశాఖకు వస్తున్నట్లు చెప్పారు. తొలి మ్యాచ్కు మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రంలో మహిళా క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆలోచనతో మంత్రి లోకేశ్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. క్రికెట్తోపాటు ఇతర క్రీడల్లోనూ మహిళలను ప్రోత్సహిస్తామన్నారు.

## పరిశ్రమలకు ఏపీ గమ్యస్థానం...

● పెట్టుబడులతో రాష్ట్రానికి రండి!
● కోయంబత్తూరు పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ భేటీ



కోయంబత్తూరు: రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోయంబత్తూరు చేరుకున్నారు. కోయంబత్తూరు ఎయిర్ పోర్టులో తమిళనాడు బీజేపీ నేత అమర్ ప్రసాద్ రెడ్డి, అక్కడి తెలుగు ప్రజలు మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కోయంబత్తూరులోని పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉంది. పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తున్నాం. పరిశ్రమదారులు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టుతో రాష్ట్రానికి వచ్చాక నిర్మాణం పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యత మాదే. రాష్ట్రంలో పెద్దఎత్తున వాయు, జల, రోడ్డు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్ హబ్ గా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రంలో అమలు చేస్తున్న పరిశ్రమ అనుకూల విధానాల వల్ల జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇప్పటికే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిన ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

## త్వరలో ఏపీలో ఐఏఎస్ అధికారుల బదిలీలు..

● కార్యదర్శి స్థాయి అధికారుల నుంచి బదిలీలు ప్రారంభం
● అసెంబ్లీ సమావేశాల్లోపు ఈ బదిలీల ప్రక్రియ పూర్తయ్యే ఛాన్స్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీలపై కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సచివాలయంలో ఉన్న ఉన్నతాధికారుల నుంచే ఈ బదిలీలు ప్రారంభం కాబోతున్నాయని సమాచారం. కాగా, ఈ ట్రాన్స్ఫర్స్ కి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. అయితే, ఇటీవల కొంతమంది అధికారుల పని తీరు.. వస్తున్న ఇబ్బందులు వంటివి దృష్టిలో పెట్టుకుని మార్పులు చేయనున్నట్లు టాక్. అయితే, సీఆర్డీఏ అధికారులను సైతం బదిలీ చేసే అవకాశం ఉంది అని సమాచారం. ముందుగా కార్యదర్శి స్థాయి అధికారులను బదిలీలు చేసి.. ఆ తర్వాత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను ట్రాన్స్ఫర్ చేసే యోచనలో ఏపీ సర్కార్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కాగా, వర్షకాల అసెంబ్లీ సమావేశాల్లోపు బదిలీల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.

## అంబటిని తాకనున్న " విజిలెన్స్ " సెగ..!

● అవినీతి, అక్రమాలపై అభియోగాలు ● జైలుకు పంపితే భయపడతానా అంటున్న అంబటి ● ఆరోపణలపై పారదర్శకంగా విచారణ ● అంబటి ఫైర్ అసలు ఎవరి పైన ● ఇతర కేసులెందుకు.. నాపై లిక్కర్ కేసు పెట్టండి అంటూ అంబటి వ్యాఖ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి అంబటి రాంబాబు పై త్వరలో కేసు నమోదు అవుతుందనే. ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. దీనిపై వైసీపీ నాయకులు కూడా ఈ మధ్యకాలంలో రియాక్ట్ అవుతున్నారు. ఇటీవల ఒక సమావేశంలో మాట్లాడిన అంబటి రాంబాబు తనపై ఇతర కేసులు ఎందుకు? లిక్కర్ స్కాం కేసులు పెట్టండి? అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసులంటే భయపడను.. అన్నిటికీ సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చా.. అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. అయితే మాజీ మంత్రి అంబటి పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని కోణంలో దర్యాప్తు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తాజా సమాచారం ప్రకారం అంబటి రాంబాబు మంత్రిగా ఉన్న గత వైసిపి ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడనే అభియోగాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వానికి చెందిన కొంతమంది నేతలు చెబుతున్నారు. ఈ ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. దీనిపై అంబటి రాంబాబు సీరియస్ గానే స్పందిస్తున్నారు. కొంతమంది రాష్ట్ర మంత్రులపై ఆయన ఫైర్ అవుతున్నారు. ఇటీవల అవినీతి విమర్శలు రావటం,ఆ తర్వాత ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడాన్నిమాజీ మంత్రి అంబటి తీవ్రంగా పరిగణించారు. ఒక మంత్రి కుట్రవల్లే ఇదంతా జరుగుతోందని అంబటి ఆక్రోషంగా ఉంది.ఆ తర్వాత విజిలెన్స్ విచారణ అంటూ కేసు పెట్టేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అంబటి వ్యాఖ్యానిస్తున్నాడు . కేసులు పెట్టి జైలుకు పంపుతామంటే తాను భయపడే రకం కాదని కూడా ఆయన చెబుతున్నారు. దీన్నిబట్టి ఏ కేసులోనైనా ఆయనను చేస్తారని అభిప్రాయంతో ముందస్తుగానే మానసికంగా కొంతమేరకు ఆయన సిద్ధపడుతున్నారు.

మంత్రి నారా లోకేశ్ రెడ్ బుక్ బెదిరింపులకు తాను భయపడనని కూడా మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు. కుట్రతోనే నాపై కేసులు పెడుతున్నారని, 14 నెలల తర్వాత నాపై అవినీతి ఆరోపణలు గుర్తుకువచ్చాయా? అంటూ ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వైసీపీ తరపున నేను గట్టిగా మాట్లాడుతున్నానని, నా గొంతు నొక్కాలని విజిలెన్స్ విచారణకు ఆదేశించారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతోందని అందులో భాగమే అంబటి పై విజిలెన్స్ విచారణ జరిగే అవకాశం ఉందని కూటమి నేతలు చెబుతున్నారు.విచారణ జరగకముందే ముఖ్యమంత్రి చంద్రబాబు డైరెక్షన్ ప్రకారంపై తనకు వ్యతిరేకంగా రిపోర్టు సిద్ధమైందనేది అంబటి రాంబాబు వాదనగా ఉంది. తనపై ఏసీబీ విచారణ జరిగిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ఒక ప్రక్క అంబటి అనుయాయులు వాదిస్తున్నారు. ఇలా అంబటి రాంబాబు చేస్తున్న పలు రకాల ఆరోపణలు, వెళ్ళ కక్కుతున్న ఆక్రోసాన్ని కూటమి మేతల ఖండిస్తున్నారు.రాష్ట్రంలో మంత్రి నారా లోకేశ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి అంబటి ఆరోపణ. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి జగన్ ను వేధించేందుకు, ఆయన వద్ద పనిచేసిన అధికారులు, ఆయనతో ఉన్న నేతలను కేసుల్లో ఇరికిస్తున్నారని కూడా అంబటి విమర్శనాస్త్రాలు ఎక్కు పెడుతున్నారు.లిక్కర్ కేసు ఉండగా, తనపై స్పెషల్ కేసు ఎందుకు పెడుతున్నారో అర్థం కావడం లేదని అంబటి మరో ప్రక్క వాదిస్తున్నాడు . లేని ఆరోపణలు చూపి అంబటిని కేసుల్లో ఇరికించాల్సిన అవసరం తమకు లేదని ఇప్పటికే కూటమినేతల స్పష్టం చేశారు. అతనిపై అవినీతి ఆరోపణలు ఉన్నందునే విజిలెన్స్ విచారణ కి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంలో తప్పేంటని తెదేపా నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్ శాఖలో కూడా తాను అవినీతి చేశానేమో అని వెతుకుతున్నారని అంబటి అనుమానంగా ఉంది.తనపై కుట్ర పూరితంగా నిందలు వేస్తున్నారని అంబటి ఆవేదనంగా ఉంది.తనపై కేసులు పెట్టి సంబరాలు చేసుకుంటున్నారని, కేసు పెడితే తాను ఎంజాయ్ చేస్తానని అంబటి వ్యాఖ్యానించారు. గతంలో డ్యాన్స్ చేసి ఎంజాయ్ చేశా.. ట్రెక్కింగ్ చేసి ఎంజాయ్ చేశా.. ఇప్పుడు కేసు పెట్టి జైలుకు పంపితే జైలింగును ఎంజాయ్ చేస్తా అంటూ ఆయన ఇటీవల హాస్యాస్పదంగా చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయి .తాను అవినీతిపరుడినో కానో సత్తెనపల్లిలో అడిగి తెలుసుకోవాలని మంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందంటున్నారు. పిరికివాడిగా బతకకూడదని నిర్ణయించుకున్నానని చెప్పిన అంబటి.. తనకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రపై కోర్టుల్లోనే తేల్చుకుంటానని అంబటి స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది.తనను జైలులో వేసినా ఫర్వాలేదు. మాకు ఓ రోజు వస్తుందని ఆయన చెబుతున్నారు అయితే అంబటి రాంబాబు పై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడం వైకాపా నేతలకు మింగుడు పటం లేదు. ఏ ఏ అంశాల మీద అంబటి పై విజిలెన్స్ విచారణ చేస్తారంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 8 సెప్టెంబర్ 2025
suryaeditpage@gmail.com

## గీరల బండి



సొప్పబెండు పుల్లల బండి
సీతాఫల కాయల గీరలండి
బక్కారెడ్డి బాయి కాడి
బంతి వన్నెల సొప్ప ఎండినదండి!

ఎద్దులు లాగని బండి
ఎత్తుపల్లాలెరుగని బండి
ఎంత దవ్వైనా ఖర్చులేని బండి
ఎంత నడిచిన పొగరాని బండి!

ఊరంతా చూడరండి
పర్యావరణ హితమండి
ఉరకలేసే ఉత్సాహ మండి
పట్టాలు లేని గీరల బండి!

ఆట పాటల బండి
పిల్లలాడుకునే బండి
సరదా కాలక్షేపాల బండి
చేయిచేయి కలిపే స్నేహాలబండి!

– పట్లోళ్ళ బక్కారెడ్డి
9705315250

## ఆలోచించను



అవును...
ఆలోచనలన్నీ గడ్డ కట్టుకపోనీ
మెదడులో కదలిక మొదలైతే :
నీకైతే –
విప్లవం సమసమాజం నవసమాజం
నాకైతే –
నా మొదటి ఆలోచన
నెల మొదటి తారీఖే...
పాలబిల్లు నీళ్ళబిల్లు
కరెంటుబిల్లు కేబుల్బిల్లు
ఇంటికిరాయి ఆటోకిరాయి
స్కూలుఫీజు టివిషన్ఫీజు
ఇంకేమైనా మరిచానా!
మధ్యతరగతిజీవులున్నజి
ప్రతీచోట విప్లవమొచ్చిందంట !!
నీవంటుంటే

నాకదో వింత
నాకెందుకీ తంట...
నేను బాగుండాలి
నా భార్యాపిల్లలు బాగుండాలి
అమ్మ మోకాళ్ళనొప్పులు తగ్గాలి
నాన్న దవాఖాన ఖర్చులు తగ్గాలి
నెలజీతం ఒకటినే రావాలి
ఒక రూపాయైనా ఈ నెల మిగలాలి...
కొత్త సినిమా టీవీలో రావాలి
పిల్లలు తొందరగా నిదరోవాలి
రాతిరి శ్రీమతి నవ్వాలి
రేప్పొద్దున బస్ టైంకి దొరకాలి
బాసు నన్నే శభాష్ అనాలి...
అవును...
నా ఆలోచనలన్నీ గడ్డ కట్టుకపోనీ
మెదడులో కదలిక మొదలైతే :
అమ్మో... ఇంకేమైనా వుందా...
ప్రశ్నించేతత్వం మొగ్గ తొడుగుతుంది
నాదసలే మధ్యతరగతి జీవితం...
నాదంతా ఒక నెల జీవితం...
విప్లవం కాదు వెచ్చని నిద్ర కావాలి...

– అశోక్ గుంటుక
. 9908144099

## అయిష్టమే అందలమెక్కితే



అది నిప్పుల
సుడిగుండం అని తెలియదు
అక్కడ
అసమానత్వం
నిండి ఉందని తెలియదు
అక్కడ
దుతరాష్ట్ర కౌగిలిలు ఉంటాయని
అర్థంకాలేదు
అక్కడ
గౌరవం ఉంటుందేమ్మెనని
అక్కడ
మనుషులు అర్థం చేసుకుంటారని
అనుకుంటాం
అయిష్ఠమే అందలమెక్కి
కూర్చుంటుంది అనుకోలా
విదిల్చుకురానిజి

బ్రతుకుకు....సంకెళ్ళ పర్వంవేసి
ఆనందించే
కుశాగ్రులు అక్కడ వుంటే
విధికూడాజి
వక్రించాల్సిందే...
మన బ్రతుకే
మనకు మంచిదని...
అర్థంచేసుకొన్నా

డా. బాలాజీ దీక్షితులు పి.వి
8885391722

## ఒక సారి కాలుజారి



ఒకసారి కాలుజారి
నరకం లో పడ్డాను
గుండె నిండా నీ ఊసులుండ
అది స్వర్గమని తలిచాను
సౌఖ్యముగా గడిపాను
ఒక సారి నువ్వు కానరాక

స్వర్గమంతా వెదికాను
నీవు లేని ఆ లోకమంతా
నరకమని తలిచాను
దుఃఖపుటేరు గా నడిచాను

డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ.9440836931.

## వికార ఆకార విశిష్ట సౌందర్యం



ఆమె..
అద్వితీయ శిల్పి వికృత సృజన
అమోఘ సంగీత నిశ్శబ్ద నాదం
కీచు గొంతుకలు ఆలపించిన కొత్తరాగం
తెరవని పుస్తకంలో దాగిన చిరిగిన పేజీ
మేలిమి నలుపు పూతలో దాగిన యవ్వని.
భూమి పొరల చీలికల్లే చ
ర్మపగుళ్ళు దాచుకున్న జవ్వని..
చిగుళ్ళ మాటున పుట్టిన ఆకుపచ్చ పూత,
వాదిస్తున్న రెండు సైన్యాల్లా,
మెత్తటి సుతారంకాని కఠిన
పాషాణబండలు....ఆమె అధరాలు.
ఆమె నవ్వు.. భయోత్పాత సుడిగుండం.
ఆమె ముక్కు..శిఖరం గుహలో దాచిన
టోటెమ్ పోల్ చీకటి గవాక్షం.
ఆకళ్ళు.... చూడవు.. విచారణ చేస్తాయి.
తిడతాయి.. తాకుతాయి..
ఒక కన్ను గుండ్రటి గోళంలోకి జారిపోతే,
మరోకన్ను అగ్నిగోళంలా సూర్యుడిని
కాల్చేస్తుంది.
ఆ చెవులు– చిత్రకారుడు
వంకరటింకరగా గీసిన
సుందర అనాకార ఆకార వికారం.

ఆమె జుట్టు – చిక్కుల్లో చిక్కిన
చూడచక్కని పిచ్చుకలగూడు.
ఆమె మనసు పవిత్ర మలినాల వెల్లువ!
ఆమె నడక కదలిక కాదు..
నిలకడలేని అసమర్థత.
ఓ కాలు చిన్నది.. మరో కాలు పొడవైంది.
నడిస్తే ఆమె తిరుగుతుందా.. భూమి
తిరుగుతోందా అనిపించేలా..!?
ఆమె వాసన..
పాడైన మల్లెపూల తోటలోంచి వచ్చే సుగంధ
సౌందర్యం.
ఆమె స్పర్శ
శిరోభారాన్ని మేళవించిన గజ్జెల శబ్దం.
ఆమె ఓ నిజంలాంటి అబద్ధం.
సక్రమంగా గీసిన వంకరగీత.
అక్రమంగా రేగిన సక్రమ వ్యథ.
ఆమె – విరుద్ధాల విశిష్ట మేళవింపు
అందాల ఆకలింపు!
నిజానికి,
అందం ఆమెదే!
వికారం మాత్రం
నా కళ్ళది.

# శ్రీకృష్ణావతార ఘట్టం





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

పూర్వం పాపభారాన్ని మోయలేక భూమి, గోరూపం ధరించి, బ్రహ్మ దగ్గరికి పోయి కన్నీరు–మున్నీరుగా ఏడ్చింది. ఆమెను తీసుకుని, ఇంద్రాది దేవతలతో సహా విష్ణుమూర్తిని సందర్శించాడు బ్రహ్మదేవుడు. అప్పుడు బ్రహ్మకు భగవద్వాణి విని పించింది. తాను విన్నదాన్ని ఇతరులకు వినిపించాడు బ్రహ్మదేవుడు. భగవంతుడు యదుకులంలో అవతరించనున్నాడని, దేవతలంతా వారి–వారి అంశలతో యదువంశంలో భూమ్మీద విష్ణుమూర్తి కంటే ముందరే జన్మించమని చెప్పాడు. ఆ తరువాత విష్ణువు వసుదేవుడికి కొడుకై పుట్టి భూభారాన్ని తగ్గిస్తాడని చెప్పాడు. దేవతా స్త్రీలంతా శ్రీహరికి సపర్యలు చేయడానికి సుందర రూపంలో పుట్టాలనీ, ఆదిశేషుడు ఆయనకు అగ్రజుడిగా జన్మిస్తాడని కూడా చెప్పాడు.
ఆ సమయంలో శూరసేనుడనే యాదవరాజు మధుర రాజధానిగా రాజ్యపాలన చేస్తున్నాడు. ఆయన కొడుకు వసుదేవుడు దేవకీదేవిని పెళ్లి చేసుకుని, ఆమె అన్న, ఉగ్రసేనుడి కుమారుడు కంసుడు స్వయంగా రథం తోలుతుంటే తన ఇంటికి బయల్దేరాడు. ఇంతలో అశరీరవాణి, కంసుడిని హెచ్చరిస్తూ, ఆయన సోదరికి పుట్టబోయే ఎనిమిదవ కుమారుడు ఆయన్ను సంహరిస్తాడని చెప్పింది. వెంటనే చెల్లెలిని రథం మీద నుండి లాగి చంపడానికి సిద్ధపడ్డాడు. ఆ పని విరమించుకొమ్మని వసుదేవుడు బావ కంసుడిని ప్రార్థించాడు. ఆమెకు పుట్టబోయే కొడుకులందరిని వరుసగా తెచ్చి కంసుడికి ఇస్తానని, వాళ్లను సంహరించమని చెప్పడంతో అంగీకరించి, చెల్లెలిని విడిచిపెట్టాడు. ఏడాదికి ఒకరిని చొప్పున దేవకీదేవి కన్న కొడుకులను వసుదేవుడు అన్నమాట ప్రకారం కంసుడికి తెచ్చి ఇచ్చేవాడు. వారితో తనకు అవసరం లేదని, ఎనిమిదవ వాడిని తెచ్చి ఇమ్మని చెప్పాడు కంసుడు.
ఒకనాడు నారదుడు కంసుడికి దగ్గరికి వచ్చి, దేవతలే యాదవులుగా పుట్టారని, ఆయన కాలనేమి అనే రాక్షసుడని చెప్పాడు. విష్ణుమూర్తి దేవకీదేవి పుత్రుడిగా పుట్టి కంసుడిని సంహరిస్తాడని అన్నాడు. వెంటనే దేవకీవసుదేవులను పట్టి బంధించి, చెరసాలలో వేసి, అప్పటికి పుట్టిన ఆరుగురు కొడుకులను సంహరించాడు. తన తండ్రి ఉగ్రసేనుడిని కూడా చెరసాలలో వేశాడు. యాదవులందరినీ యుద్ధం చేసి ఓడించాడు.
దేవకీదేవి ఆరుగురు కొడుకులను కంసుడు చంపినా తరువాత ఏడవ గర్భంగా ఆదిశేషుడు అనబడే విష్ణువు అంశ అనే గర్భంలో ప్రవేశించింది. విష్ణువు యోగామాయాదేవితో, దేవకీదేవి గర్భంలో వున్న ఆయన తేజస్సును నేర్పుగా తీసి వ్రేపల్లెలోని రోహిణీదేవి గర్భంలో ప్రవేశపెట్టమని, ఆమెను నందుడి భార్య యశోదకు కూతురుగా జన్మించమని ఆదేశించాడు. ఆయన ఆజ్ఞానుసారం యోగమాయ భూలోకానికి వచ్చింది. విష్ణువు చెప్పినట్లే చేసింది. దేవకికి గర్భ స్రావం అయిందని భావించారు అంతా. కొన్నాళ్లకు రోహిణీదేవి బిడ్డను కన్నది. అతడిని బలభద్రుడని, రాముడని, సంకర్షణుడని పిలవసాగారు. ఆ తరువాత శ్రీమన్నారాయణుడి తేజస్సు దేవకీదేవి గర్భంలో ప్రవేశించింది. పద్నాలుగు లోకాలను తన కడుపులో సంరక్షిస్తున్న శ్రీహరిని, గర్భంలో మోస్తు న్న దేవకీ దేవి ముఖ తేజస్సును చూసిన కంసుడు, విష్ణువు ఆమె గర్భంలో ప్రవేశించి వుండాలన్న నిర్ణయానికి వచ్చాడు. కంసుడు ఎడతెగని విరోధం వల్ల నిరంత రం విష్ణు నామ స్మరణ చేస్తూ, బిడ్డ పుట్టగానే చంపడానికి ఎదురు చూడసాగా డు. తన శరీరాన్ని గడ్డిపోచ తాకినా అది విష్ణు మూర్తేమో అని భయపడసా గాడు. సరిగ్గా అదే సమయంలో ఇంద్రాది దేవతలు, నారదాది మునులు, బ్రహ్మ, శివుడు, దేవకీదేవి వున్నా చెరసాల వద్దకు వచ్చి, ఆమె గర్భంలో వున్న శ్రీమహావిష్ణువును స్తుతించారు. ఆయన జన్మించడం వల్ల భూదేవి భారం తగ్గిపోతుందని, ఆయన పాదస్పర్శతో భూలోకాన్ని ఆనందంగా చూడగలమని అన్నారు. భూభారాన్ని తొలగించమని ప్రార్థించారు. స్తోత్రం చేసిన తరువాత బ్రహ్మాది దేవతలు, మునులు దేవకీదేవిని ఆశీర్వదించి వెళ్లిపోయారు.
ఈ నేపథ్యంలో, గ్రహనక్షత్రాలు అత్యంత శుభ స్థానాలలో వుండగా దేవకీదేవి అర్ధరాత్రి సమయంలో కుమారుడిని కన్నది. దేవదేవుడు ఉద్భవించాడు. ఆ బాలుడిని చూసిన వసుదేవుడు ఆ తేజస్సుకు ఆశ్చర్యపడి, మహోత్సాహాన్ని పొందాడు. అతడు తన బిడ్డ అని భావించకుండా, సాక్షాత్తు పరమాత్మగా భావించి స్తుతించాడు. కంసాది దానవులను సంహరించడానికి అవతరించిన భగవానుడని స్తుతించాడు. అప్పుడే దేవకీదేవి కూడా ఆబాలుడిని తేరిపార చూసింది. బాలుడిని భగవంతుడిగా గ్రహించి స్తోత్రం చేసింది.
దేవకీదేవి తనను స్తుతిస్తుంటే, శ్రీహరి తన నిజరూపంలో ఆమెకు ఆమె పూర్వ జన్మ వృత్తాంతం చెప్పాడు. స్వాయంభవ మన్వంతరంలో ఆమె 'పృశ్ని' అనే పరమ పతివ్రత అని, వసుదేవుడు 'సుతపుడు' అన్న పేరుగల ప్రజాపతి అని అన్నాడు. వారి తపస్సుకు మెచ్చి తాను ప్రత్యక్షమై వరాలు కోరుకొమ్మన్నప్పుడు తన లాంటి కొడుకు కావాలని కోరారని, అలాగే వరమిచ్చి, మొదట్లో 'పృశ్ని గర్భుడు' అనే పేరుతొ ఆమెకు జన్మించానని చెప్పాడు. వారు రెండవ జన్మలో అదితి, కశ్యపుడుగా పుట్టారని అప్పుడు వారికి అప్పుడు వామనుడిగా తాను జన్మించానన్నాడు. మూడవ జన్మలో మళ్లీ ఇప్పుడు పుట్టానన్నాడు. ఇక ముందు వారికి జన్మ లేదని కూడా చెప్పాడు.
శ్రీహరి వసుదేవుడి కర్తవ్యాన్ని కూడా చెప్పాడు. అదే సమయంలో యశోదా దేవికి యోగమాయ కూతురుగా జన్మించింది.

## శ్రీ మహాభాగవత కథ-51

వాసుదేవుడు నిమ్మడిగా బాలు డిని రొమ్మున అదుముకుని పురిటి ఇంట్లో నుండి బయటకు వచ్చాడు. హరి మాయవల్ల తలుపుల తాళాలు విడివడ్డాయి. ఆదిశేషుడు బాలుడికి గొడుగు లాగా కప్పివున్నాడు. ముందుకు వెళ్తుండగా యమునానది అడ్డం వచ్చింది. అది దారి ఇచ్చింది వసుదేవుడికి. యమునానదిని దాటి నందుడి వ్రేపల్లెలో ప్రవేశించాడు. యశోదాదేవి పక్కన బాలకృష్ణుడిని పడుకోబెట్టి, యోగా మాయను ఎత్తుకుని తిరిగి వచ్చి దేవకీదేవి పక్కన వుంచాడు. యశోదాదేవికి ఇదేమీ తెలియదు.
చంటి బిడ్డ ఏడుపు విని ఆ విషయాన్ని కంసుడికి తెలియచేశారు కావలివారు. కంసుడు వచ్చి ఆబిడ్డను చంపబోయాడు. ఆడపిల్ల కాబట్టి చంపవద్దని వేడుకుంది దేవకీ. వినకుండా ఆ బాలికను ఎత్తి పట్టుకుని చంపబోయాడు కంసుడు. ఆ బాల కిందపడిపోకుండా, ఆకాశానికి ఎగిరింది. ఆమె దివ్యాయుదాలతో దర్శనం ఇచ్చింది. 'నిన్ను చంపే వీరుడు నాతోపాటుగా జన్మించి, ఒకచోట భద్రంగా పెరుగుతున్నాడు' అని పలికి అదృశ్యమైపోయింది. చింతాక్రాంతుడైన కంసుడు దేవకీవసుదేవులను తనను క్షమించమని వేడుకున్నాడు. వారి పాదాలు పట్టుకున్నాడు. దేవకీవసుదేవుల అనుమతి తీసుకుని కంసుడు ఇంటికి పోయాడు. కంసుడు యోగమాయ ద్వారా విన్న వృత్తాంతాన్ని కొందరు మంత్రులకు చెప్పాడు ఏకాంతంగా.
ఇదిలా వుండగా అక్కడ వ్రేపల్లెలో నందుడు తనకు మగ పిల్లవాడు పుట్టినందుకు సంబురాలు చేసుకున్నాడు. గోపకులంతా నందుడి కుమారుడిని చూడడానికి వెళ్లారు. వసంతోత్సవం జరుపుకున్నారు. గోపయువతులు ఆ శుభవార్తను ఒకరితో మరొకరు పంచుకున్నారు. వారంతా ఎంతో ఉత్సాహంతో ఆ పసివాడిని చూశారు. కానుకలిచ్చారు. పాటలు పాడారు. బాలుడు కేరింతలు కొడుతూ ఆడుకోసాగాడు.
నందుడు పన్ను కట్టడం కోసం మధురకు పోయి, వాసుదేవుడి ఇంటికి వెళ్లి తగిన మర్యాదతో ఆయన్ను దర్శించాడు. ఆయన దగ్గర వున్నది తన పుత్రుడేనని మెల్లగా చెప్పాడు. తన కొడుకు వాసుదేవుడి కొడుకే అనుకో అని ఓదారుస్తూ అన్నాడు నందుడు. ఆ తరువాత బయల్దేరి వెళ్లిపోయాడు నందుడు.
**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## పుస్తకాల తోటలో (55)

డా: అమ్మిన @ 77298 83223



బందరు బాలసాహితీవేత్త కళ్ళేపల్లి ఏడుకొండలు గారు కొత్తగా వ్రాసిన పిల్లల కథలైన శైలిలో చక్కటి సాధన తో కూడిన నైపుణ్యం చూపించారు తన తొలి బాలల కథా సంపుటి "పిల్లలకో బహుమతి"లో.. దీనిలో మొత్తం 31 కథలు వేటి కవే ఒక ప్రత్యేకత కలిగి ఆబాల గోపాలన్నీ అలరిస్తున్నాయి. "మార్చిన బహుమతి" మొదలు "పిల్ల కుందేలు ధైర్యం" దాకా సాగిన ఈ కథల పయనం పాఠకులకు హాయి నిండిన సంతృప్తినిస్తుంది.
బాధ్యత లేకుండా ఎప్పుడు ఒకరి మీద ఆధారపడి జీవించడం ఎప్పటికైనా ప్రమాదమే అనే సందేశం చెబుతూ బద్ధకం అనే చెడుగుణం ఎంతటి ప్రతిభావంతులైన అందరి ముందు చులకన చేస్తుంది అని చిరు హెచ్చరిక కలిపి చెప్పిన చక్కని కథ "భలే గుణపాఠం"
ప్రకృతిలో భాగంగా నివసించే జీవులు అన్నీ సమానమే ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ కాదు అనే సమభావన సూత్రాన్ని చెప్పిన "జ్ఞానోదయం" కథలో చేపలు కలువల గర్వాన్ని ఎలా దూరం చేశాయో తెలుసుకోవాలి అంటే ఆ కథ ఆసాంతం చదవాల్సిందే..!
మనిషికి బద్ధకం చేటు కలిగిస్తుంది అనే వస్తువుతో ఆసక్తిదాయకంగా చెప్పిన మరో మంచి కథ "తగిన శాస్తి" అదేవిధంగా యుక్తిదాయకమైన మరో చక్కని కథ "ఆహారమే ఆరోగ్యం" మంచి ఆరోగ్యం అంటే ఖరీదైనది మాత్రమే కాదు సమతులమైన సాధారణ ఆహారం అని కూడా అందరం గమనించాలి అని ఆ కథ నిజం చేసింది.
ధైర్య గూడా నిర్మించిన సాధనం మరొకటి లేదు అనే విషయం నిజం చేస్తూ ఆసక్తిదాయకంగా సాగిన కథ "పిల్ల కుందేలు ధైర్యం" పొగడ్తల స్థాయి మీరితే జరిగే అనర్థం గురించి కళ్ళకు కట్టినట్టు సాగిన కథ "నీళ్లపాలు" నిరుపేద రైతు ఆ రాజ్యపు రాజుకు గల పొగడ్తల బలహీనతను ఎలా మాన్పించాడో తెలుసుకోవాలి అంటే ఈ కథ పూర్తిగా చదవాలి.
వ్యాపారంలో పాటించాల్సిన న్యాయం, ధర్మం, అనే గుణాల గురించి పిల్లలకు బాల్య దశ నుంచి తెలియజేయాల్సిన అవసరం గురించి రచయిత గమనించి వ్రాసిన ఎంచక్కని కథ "తెలిసొచ్చింది" రమణమ్మ అనే కొబ్బరికాయల వ్యాపారి అత్యాశతో అధిక ధరలకు కొబ్బరికాయలు అమ్మి సొమ్ము చేసుకుంటున్న తరుణంలో గణేష్ అనే విద్యార్థి చేసిన తెలివైన పని ద్వారా రమణమ్మ లో మార్పు ఎలా వచ్చిందో ఈ కథ స్పష్టంగా తెలిపింది.
నేను గొప్పవాడిని అనుకోవడం ఆత్మాభిమానం అయితే.. నేను మాత్రమే గొప్పవాడిని అనుకుంటే మూర త్వం అవుతుంది అనే నానుడిని నిజం చేసిన కథ "తెలివైన కథకుడు"
ప్రాణాపాయ స్థితిలో ఉన్న శత్రువుల సైతం రక్షించాలని ఆదర్శం నీతిని చాటిన మరో మంచి కథ "ఆపదలో కుందేలు ఆదుకున్న తాబేలు", సహజ గుణాలతో ఎవ్వరిని అంచనా వేయకూడదు అనే సామాజిక అంశాన్ని కథా వస్తువుగా తీసుకుని కథలు అల్లడం సహజం కానీ ఒకే స్థాయిలో ఉండే కథలను భిన్నంగా చెప్పడంలో ఏడుకొండలు విజయం సాధించారు,
సాయం చేయడంలోని సౌఖ్యం గురించి అద్భుతంగా చెప్పిన కథ "ఆశించి చేస్తే స్వార్థం అవుతుంది" కథతో పాటు... సాధువు చూపిన మార్గం, మంత్రి చూపిన మార్గం, ఉడత మరుపు సింహం తీర్పు,.. మొదలైన కథలు పిల్లలకు మంచి నీతిని చక్కని సందేశాలను అందించే ప్రయత్నం చేశాయి.
గల్లా పెట్టి గుట్టు తెలిసింది, మందు లేని వైద్యం, నాయకుడే సేవకుడు, మొదలైన కథల పేర్లు ఆసక్తిని కలిగి పాఠకులను ఆకర్షిస్తాయి, కథలు రాయడంలో ఎంతో జాగ్రత్తలు తీసుకుని వేసిన తొలి అడుగుగా ఈ కథా సంపుటిని గ్రహించి నిజంగానే దీనిని "పిల్లలకో బహుమతి"గా భావించవచ్చు.
**పిల్లలకో బహుమతి (కథల సంపుటి), పేజీలు:96, ధర:140/–రూ, ప్రతులకు: ఏడుకొండలు కళ్ళేపల్లి , సెల్:94908 32338.**

## మహిళా మేలుకొలుపు'లైఫ్ డ్రామా'

సామాజాన్ని చైతన్యపరచడానికి సాహిత్యానికి మించిన మంచి మాధ్యమం ఉండదేమో. అది ఏప్రక్రియలో ఉన్నా దాని ప్రభావం సమాజంలో మంచిని ఉసిగొల్పేదిగా ఉంటే ఆ సాహిత్యం చిరస్థాయిగా నిలిచిపోతుంది. కాలమాన పరిస్థితులను రికార్డు చేసి చైతన్య వెలుగులను భవిష్యత్ తరాలకు అందిచాల్సిన బాధ్యత ప్రతి సాహిత్య కారునిది. ఇటువంటి బాధ్యతనే భుజాన వేసుకొని, ఇటీవల కాలంలో తెలుగులో వస్తున్న కవియిత్రులలో రాధకృష్ణ కర్రి(రాధక్క) ఒకరు. ఇటీవల ఆవిష్కరించబడిన తన తొలి కవిత్వ సంపుటి 'లైఫ్ డ్రామా'లో తన కవిత్వంతో మహిళా లోకానికి బాసటగా నిలబడిరది. సమాజంలోని అనేక అసమానతలపై తన పదున్కైన కవిత్వంతో ప్రశ్నల బాణాలను సంధించారు. యుద్ధోన్మాదం, మతోన్మాదంపై తన అక్కసును వెళ్ళగక్కారు. మానవ సంబంధాలపై తనదైన రీతిలో ముక్కుసూటి తనాన్ని కవిత్వీకరించారు. మొత్తం 35 కవితల్లోనే వస్తు వైవిద్యాన్ని కనబరుస్తూ సాహిత్య సృజనతో అల్లిన 'లైఫ్ డ్రామా'ని మనమూ తెరుద్దాం.
సంపుటిలో తొలి కవిత 'యుద్ధ విరామం'లో.. నువ్వూ నేను ఒకే క్షితిజ రేఖపై వున్నామంటావు/ అందరం సోదరులమనే మాట/ నీటిలో రాసావని తెలీలేదు/ ఆప్యాయంగా కౌగిలించావనే అనుకున్నా/ వెనుక నెత్తురోడుతూ అడుగులు వేస్తున్న/ నా నీడను చూసే వరకు../.. ఆకలి, నిద్ర కలుసుకునే లేపు/ తెగిపడ్డ దేహాలు వాటిని ఎడం చేస్తున్నాయి/ దేహాల డంపింగ్ యార్డులు/ ఎర్రటి నేలలు కొత్త రోదనాగీతం ఆలపిస్తుంటే/ రాబందులు దావత్ చేసుకుంటున్నాయి/ అంటూ దేశాల మధ్య యుద్ధాలలో సామాన్యులే సమిధలౌతున్నారని, యుద్ధానికి గల కారకులుకు యుద్ధం మరకలే అంటవని, పైపెచ్చు యుద్ధ విరామం పేరిట దావత్లు చేసుకోవడం కేవలం పాలకుల కుటిల నీతి అని వరుక పరుస్తుంది.
సంపుటి టైటిల్ శీర్షిక 'లైఫ్ డ్రామా'లో నేస్తమా!! కష్టాల నాగళ్ళు/ పదున్కైన పళ్ళతో/ గుండె లోయల్ని తవ్వేస్తున్నా/ ముఖానికి నవ్వుల రంగులు అద్దుకొని/ అద్దెకు తెచ్చుకున్న కలగలపు తనంతో/ అద్భుతమైన నటనను ప్రదర్శిస్తూ వస్తున్నా../.. జోకర్ మాస్కులో ఉన్న ముఖం/ చిరునవ్వుల నటనను కొనసాగిస్తూనే/ రోజుకో ప్రదర్శన చేస్తునే ఉంది/.. అంటూ ప్రస్తుత మానవాళి సంబంధాలలో ఎక్కువ మొత్తం నటనపైనే నడుస్తున్న నిజాన్ని బయట పెట్టారు. మనసులో ఎంతో ద్వేషం రగిలిపోతున్నా బయటకు మాత్రం మంచిగా నటిస్తున్న చేదును ఈ కవితలో ఆవిష్కరించారు.
'పతి పూటా పరగడుపే' కవితలో పేదవారి నిత్య కృత్యాలను ఆవిష్కరించారు. ఉదయం లేచింది మొదలు ప్రతి అడుగులో పొంచి ఉన్న ఉపద్రవాన్ని చూపించారు. తిరిగి ఇంటికి చేరుకునే వరకు గల ఆరాటాన్ని చూపిం చారు. 'వెచ్చగా ఉన్న అమ్మ ఒడిలో నుండి/ సూరీడు కళ్ళు తెరవక ముందే/ చిమ్మచీకట్లో పారాడే/ పాములు, తేళ్ళు, ముళ్ళలతో/ పిచ్చాపాటి మాటాడుతూ/ రాళ్ళూ రప్పల పూలను ముద్దాడుతూ/ కాలపు తాడును పాదాలకు కట్టుకొని/ బాధ్యతల మోకును భుజాన వేసుకొని/ జీవితపు గెలుపు యాత్రకు/ బొడ్డులో కత్తితో/ నిత్య పోరాటం మొదలు..అంటూ చెప్పుకొచ్చారు.
సమాజంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను 'పోయేదేమీ లేదు' కవితలో ఇదేం కొత్త కాదు/ పాత ఎప్పటికీ అవ్వదు/ సదా నూతనం/ స్వతంత్ర్య దేశంలో జరిగే/ నిత్య కృత్యమే అంటూ వివరించారు. మహిళా సంక్షేమాలు కేవలం వాగ్దానాలకే పరిమితమయ్యాయని.. ఎప్పుడైనా ఒకసారి దినోత్సవాలుంటాయి/ అప్పుడు కూడా



నేనే బ్రాండ్ అంబాసిడర్ని/ మైకుల్లో విపరీతమైన వాగ్దానాల ర%ఖ%ర్లులు/ అంటూ చెబుతూనే.. ఎన్ని కొండలు అడ్డు వచ్చినా/ ఉవ్వెత్తున లేచిన కెరటంలా/ నా ఉనికి కోసం నేను ఢీ కొడతా/ కొత్తగా పోయేదేమీ లేదు/ మహా అయితే/ మరో సారి అత్యాచారానికి ఆహుతిన వుతా..!/ అంటూ పరిష్కా రానికి మహిళలే ఢీ కొట్టా ల్సిన ఆవశ్యకతను ఈ కవితలో వివరించారు.
ఒడంబడికలో రాసుకున్న నిబంధనలు/ పలకమీది బలపపు అక్షరాలు కావు/ చెరిగిపోని మనోఫలకంపై/ రాసుకున్న బృహత్తక్షరాలు/ దిద్దుబాట్లను ముందే క్షుణ్ణంగా చదువుకో/ చేజారాక నీలో నువ్వు ఎన్నిసార్లు/ వధించుకున్నా/ జీవంలేని ఆశల కొమ్మల చివరన వ్రేలాడిన/ కన్నీటి అక్షరాలే జోలపాడేది .. అంటూ కొన్ని నిర్ణయాలకు జీవిత ఆసాంతం వేదన అనుభవించాల్ని దుస్థితి నుండి బయటపడేందుకు మహిళ లకు 'ఒడంబడిక' అనే కవితలో హెచ్చరికలు జారీ చేస్తూ.. కన్నీటిని దాచుకుంటూ.. నిత్యం తగలబడుతూ బతుకు దీపం వెలిగిస్తున్న మహిళల బాధలను వర్ణించారు. ఎం దుకూ కొరగాని/ విదూషకని మోహం అతికించుకొని/ నిస్వార్థపు ముసుగులో తెగ నటించేస్తావు/ పేరుకున్న కోరికల స్వార్థపు పడగవిప్పితే/ దానికి బలిపీఠం నువ్వే అంటూ .. జాగ్రత్త సుమా ఈ పాత్రిక ఉన్నంతసేపే ఏ స్వరమైనా.. ఏ ఆలాపన్కైనా అంటూ జాగురుక పరుస్తుంది.
మధ్య తరగతి మనుషులు ఉచితాల మోజులో సూపర్ మార్కెట్ల మాయజాలంలో పడి అందచందంగా అమర్చిన వస్తువులను అన్నీ కొనేయాలనే తాపత్రయాన్ని 'సూపర్ బేజార్లు' కవితలో వివరించారు. అక్కర్లేని చెత్తనంతా/ అందంగా తీర్చిదిద్దుకున్న రంగవల్లికలు/ కళ్ళను కనువిందు చేస్తూ/ తిథులు, వారాలతో పనిలేని/ జాతరలా సాగే నిత్య సంతలు/... ఏదో కొనేయాలని, ఏం కొనిలని/ అన్నీ కొనేయాలని../ ఇతమిద్ధంగా ఎటూ తేల్చుకోనివ్వని/ బేజారుల బజార్లు..అనంత చెల్లుబాటు దాహానికి/ నా దేహం ఓ వాహకం/ నిజాన్ని పూడ్చిపెట్టేందుకు/ నా దేహం ఓ శవపేటిక/ ...అబద్ధాన్ని అల్లుకునేందుకు/ నా దేహం కొమ్మలు విరిసిన, కాండం దొలిచిన ఏ నిర్జీవ ఆలంబనపు తరవు... అయినా నేను సిద్ధమే/ నా లాంటి కొన్ని వందల సీతాకోకచిలుకలు/ కాపాడబడతాయి అంటే../ చీకటి కోణపు గర్భాన్ని ఛిద్రం చేసే/ వేయి వేలుగుల కిరణాన్నై ప్రభవించడానికి/ మళ్ళీ మళ్ళీ భంగ పడడానికి/ మళ్ళీ మళ్ళీ చావడానికి 'నేను సిద్ధమే'.. అంటూ రచయిత్రి రాధక్క కథానాయకి పాత్ర పోషంచి అక్షర తూటాలను సంధించారు.సంపుటిలో ఏ కవిత్వాన్ని తడిమి చూసుకున్నా, నిత్య జీవితంలో తారసపడే అనేక పార్శ్వాల లోగల అసమానత లనూ, అందులోనూ బాధితుల పక్షాన కవియిత్రి వత్తాసు తీసుకున్న తీరు ఈ సంపుటిలో కనబడుతుంది. మహిళగా పసితనం నుండి ఎదుర్కొన్న అవమానాలు, చీత్కారాలు, ఒడిదుడుకులు తట్టుకుని నిల బడిన గుండెగా చెప్పుకున్నకవియిత్రి సమాజంలో ఆధిపత్య ధోరణిపై స్పష్టమైన అవగాహనతో పదున్కైన కవిత్వంతో తన నిరసనను తెలియజేశారు. పేరుకు తొలి సంపుటి అయినా ఎంతో అనుభవంతో, కవిత్వానికి కావలసిన ఎత్తుగడ పంథాలో, సరైనా అభివ్యక్తీకరణతో చివరి వరకు నడిపించడం రచయిత్రి తన తొలి సంపుటిలోనే విజయం సాధించినట్టే. సమాజంలోని దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన మరెన్నో రచనలు భవిష్యత్తో రాయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ ..రాధక్కకు అభినందనలు.
పుస్తకాలు కావాల్సినవారు 'శ్రీమతి రాధకృష్ణ కర్రి' (9951916499) సంప్రదించండి.

వినోద్ కుత్తుం,
9634314502

## సాఫ్ట్ వేర్ నానీలు , వాస్తవాలను ఆధునిక భాషలో ఆణిముత్యాలు

సమస్యలపై పోస్ట్. ట్విట్టర్లో ట్రెండ్ అయ్యింది / పోరాటం /అక్కడే ఎండ్ అయ్యింది. బిగుస్తున్న పిడికిళ్లు కనుమరుగై,సోషల్ మీడియా వేదికలపై తన ఉనికి నిలుపుకునే ప్రయత్నం చేస్తుంది. సామాన్య జన జీవనంలోని అనుభవాలను, భావాలను సంక్షిప్తముగా, లయబద్ధంగా ఆలపించే సంప్రదాయ కవిత్వ రీతి నానీల ప్రక్రియ. నానీలలో పాదాల చివర ప్రాస ఉండటం వల్ల శ్రవణ సౌందర్యం పెరుగుతుంది.
ఉపమానాలు, రూపకాలు జీవన సత్యాలను సులభంగా అర్థమయ్యేలా, హృదయానికి హత్తుకునేలా ఉం టాయి. నానీలలో ఉపయోగించే సరళ భాష, లయ, ప్రాస సామాన్య జనులకు ఆకర్షణీయంగా ఉంటాయి.
నానీలు ప్రక్రియల్లో రచనలు సాగించే వారు అనేక అంశాలు తీసుకుని చక్కటి నానీలు వెలిగిస్తూ ఉంటారు.కానీ ఇక్కడ కుడికాల వంశీధర్ ఒకే అంశం తీసుకుని ఇన్ని నానీలు రూపొందించడం చాలా సాహసంతో చేసిన ప్రయోగం. కుడికాల వంశీధర్ రచించిన సాఫ్ట్వేర్ నానీలు తెలుగు కవిత్వంలో నానీల ప్రక్రియకు సాఫ్ట్వేర్ జీవన శైలిని అనుసంధానించిన సృజనాత్మక రచన. విదేశీ సంస్కృతిపై మోజు, ధరల ప్రభావం వంటి సమకాలీన అంశాలను వ్యంగ్యంగా, చమత్కారంగా చిత్రించాడు.
ఈ సంపుటి సాఫ్ట్వేర్ను కేంద్రంగా చేసుకుని, మానవీయ భావాలను, సామాజిక వాస్తవాలను సమతుల్యంగా ఆవిష్కరిస్తుంది. వంశీధర్ యువకుడైనా అనుభవజ్ఞుడిలా రచన చేయడం విశేషం. వంశీధర్ సాఫ్ట్వేర్ రంగంతో మానవ సంబంధాలు, సామాజిక మార్పులను సమన్వయించి 200 నానీల సంపుటిని అందించాడు. ఉదాహరణకు, 'బ్యాగులోకి/ దూరుతున్న ల్యాప్టాప్ / భూగోళం / తాబేలులా ముడుచుకున్నట్టు' అనే నానీ సాం కేతి కత ఆధిపత్యాన్ని సమర్థంగా వ్యక్తం చేస్తుంది. సాఫ్ట్వేర్ జీవితంలోని అనుభవాలను, 'కొన్ని పరిచయాలు / దూరమవుతాయి / వాడని / పాస్వర్డ్ మరచిపోయినట్టు' వంటి నానీలు మానవ సంబంధాల క్షీణతను ఆవేదనతో చిత్రిస్తాయి. గుగుల్లో అన్నీ /దొరుకు తాయి./ ఆమె దుఃఖానికి/ కారణం తప్ప../ "గుగుల్" వంటి ఆధునిక పదం మరియు "దుఃఖం" వంటి సనాతన భావన యొక్క సమ్మేళనం, ఆధునికత మరియు సంప్రదాయం మధ్య వైరుధ్యాన్ని సృష్టిస్తున్న ఈ నానీలు. నాలుగు లైన్లు మాత్రమే అయినా ఆధునిక యుగంలో స్త్రీ మూర్తి మనో వేదనకు పరిష్కారం దొరక లేదనే నిగూఢమైన విషయాన్ని సులభంగా అందించారు.
అదే విధంగా సామాన్యుని జీవిని శైలికి అద్దం పట్టేలా /.కంట్రోల్ ఆల్ డిలీట్ /కంప్యూటర్ వారకే/కష్టాలను దాటే /వేతన జీవికి కాదు. సాంకేతికత యొక్క



సౌలభ్యం మరియు సామాన్య మానవుని జీవన సంఘర్షణల మధ్య వ్యత్యాసాన్ని సామాన్యుని జీవితంలోని కష్టాలు ఒక బటన్ నొక్కడం ద్వారా తొలగిపోవు, అనే విషయాన్ని ఆధునికతకు యుగంలో మనిషి కష్టాలను అనుభవిస్తూనే ఉన్నాడు అనే విషయాన్ని చక్కగా వివరించారు.
వంశీధర్ హార్డ్వేర్, సాఫ్ట్వేర్ సంబంధాన్ని 'హార్డువేరే / సాఫ్టువేరుకు కవచం / కొబ్బరి చుట్టూ / పెంకులా' అని పోల్చ డం ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని సరళంగా అందించాడు. అంతర్జాలం కంప్యూటర్లను కలిపినా, భావాలను కలపడం జటిలమని 'కంప్యూటర్‌లను / కలుపుతుంది అంతర్జాలం / భావాలు కలపడమే / జటిలం' అనే నానీలో స్పష్టమవుతుంది. అయితే, కొన్ని నానీలు సాఫ్ట్వేర్ ఇతివృత్తానికే పరిమితమై, విస్తృత అంశాలను తక్కువగా తాకడం ఒక పరిమితి. మొత్తంగా, ఈ సంకలనం సాంకేతికత, మానవత్వం మధ్య సంబంధాన్ని చక్కగా అల్లిన ఆధునిక కవిత్వ నిదర్శనం.
**పుస్తక. రచయిత. కుడికాల వంశీధర్.**
**పుస్తక సమీక్షలు : రాము కోలా, 9849001201.**

# మస్క్‌కు టెస్లా భారీ ఆఫర్ ప్రపంచంలోనే అత్యధికంగా లక్షల కోట్ల జీతం..




అసలు టెస్లా కంపెనీకి యజమానే మస్క్ అయినప్పుడు, మళ్లీ మస్క్ కి టెస్లా జీతం ఇవ్వడమేంటి అనుకుంటున్నారా..? వాస్తవానికి టెస్లా కంపెనీ అధినేత అయినా అది లిస్టెడ్ కంపెనీ కాబట్టి అందులో ఆయనకు మేజర్ షేర్ ఉంది. దాంతోపాటు కంపెనీ సీఈఓ గా మస్క్ ప్రతి నెలా జీతం తీసుకుంటారు. అయితే గతంలోనే ఈ జీతం విషయంలో పెద్ద పేచీ నెలకొంది. 44.9 బిలియన్ డాలర్ల ప్యాకేజీని మస్క్ కి కంపెనీ ఆఫర్ చేయగా దాన్ని కోర్టు కొట్టేసింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు ట్రంప్ కి కంపెనీ భారీ ఆఫర్ ప్రకటించింది. ఏకంగా 1 ట్రిలియన్ డారల్ జీతం ఇస్తామని ఆఫర్ ఇచ్చింది. మన ఇండియన్ కరెన్సీలో దాని విలువ రూ. 83 లక్షల కోట్లు. ఇప్పటి వరకూ ప్రపంచంలో ఏ కంపెనీ సిఇఒ కూడా ఈ స్థాయిలో జీతం తీసుకోలేదు. ఆ జీతం కోసం కంపెనీ కొన్ని కండిషన్లు పెట్టింది. ఆ కండిషన్లకు మస్క్ ఒకే చెబితే, రాబోయే బోర్డ్ మీటింగ్ లో జీతం ఫైనల్ అవుతుంది.

కండిషన్లు ఏంటి..?

ప్రస్తుతం టెస్లా కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 1 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. మార్కెట్ విలువకు సమానమైన జీతాన్ని ఆఫర్ చేస్తున్నారంటే, ఆ కంపెనీని ఏ స్థాయిలో నిలబెట్టాల్సిన బాధ్యతలు అప్పగిస్తారో మనం అర్థం చేసుకోవచ్చు.

1. టెస్లా మార్కెట్ విలువను 2 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలి %-% 20మిలియన్ల వాహనాల అమ్మకాలు జరగాలి.,2. మార్కెట్ విలువ 2.5 ట్రిలియన్లకు చేరాలి %-% 10మిలియన్ల ఫుల్ సెల్ఫ్ డ్రైవింగ్ సబ్ స్క్రిప్షన్స్ రావాలి.,3. మార్కెట్ విలువ 3 ట్రిలియన్ డాలర్లకు చేరాలి %-% 1 మిలియన్ రోబోట్స్ డెలివరీ చేయాలి,4. మార్కెట్ విలువ 3.5 ట్రిలియన్ డాలర్లకు చేరాలి %-% 1 మిలియన్ రోబో ట్యాక్సీలు రోడ్లపైకి రావాలి. ఇలా మార్కెట్ విలువ పెంచుకుంటూ పోవడంతోపాటు, ఆపరేషనల్ టార్గెట్లు కూడా రీచ్ అయితేనే మస్క్ కి ఆ జీతం కొనసాగుతుంది. దీంతోపాటు కనీసం ఏడున్నర సంవత్సరాలు ఆయన టెస్లా సీఈఓగా కొనసాగాలనే ఒప్పందం చేయాలి. అంతే కాదు తన తర్వాత సీఈఓ ఎవరనేదానిపై ఇప్పట్నుంచే ప్రణాళిక తయారు చేయాలి.మస్క్ మానస పుత్రిక..టెస్లా కంపెనీని ఎలన్ మస్క్ పూర్తిగా తన తెలివితేటలతో పైకి

## ఖేతికా హైదరాబాద్‌లో కొత్త ప్లాంట్‌తో విస్తరణకు సిద్ధం



**ఖేతికా భారతదేశంలోనే అతిపెద్ద క్లీన్-లేబుల్ బ్యాటర్ మరియు చట్నీ సొకర్యాన్నిప్రాంతీయ మార్కెట్లలో 50% స్వాధీనం**

ఖేతికా కంపెనీ హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద క్లీన్ లేబుల్, స్టోన్ గ్రౌండ్ బ్యాటర్ మరియు చట్నీ తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. ఈ ప్లాంట్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ మార్కెట్లను లక్ష్యంగా పెట్టుకుని, ఒక్క సంవత్సరంలో 50% మార్కెట్ షేర్ పొందాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. జీరో ప్రిజర్వేటివ్స్‌తో కూడిన 'ఫ్రెష్' రేంజ్ ఉత్పత్తుల తయారీకి ఇది ముఖ్యమైన దశగా మారింది. కంపెనీ సాంప్రదాయ రుచిని భద్రపరిచే స్టోన్ గ్రైండింగ్ టెక్నాలజీని ఆధునిక ఐఓటీ, ఏఐ ఆధారిత పద్ధతులతో సమన్వయం చేస్తోంది.ఈ ప్లాంట్‌లో 100% స్థానిక ఉద్యోగులే పనిచేస్తున్నారు. స్థానిక అభిరుచులకు అనుగుణంగా 14 %ఖఖం% తయారు చేయబడతాయి, వాటిలో మిలెట్ బ్యాటర్లు, సీజనల్ చట్నీలు కూడా ఉన్నాయి. ఖేతికా తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా త్వరగా పంపిణీ చేయగల సామర్థ్యం ఉన్న హబ్-అండ్-స్పోక్ మోడల్‌ను అనుసరిస్తోంది. క్లీన్ లేబుల్ వాయిదా లేకుండా, రైతుల నుంచి నేరుగా ముడిసరకులను సమకూర్చడం ద్వారా ట్రేసబిలిటీ, నాణ్యతను నిర్ధారిస్తుంది. ఇటీవల %ఏ%18 మిలియన్ సిరీస్ %బీ% నిధులు సమీకరించిన ఖేతికా, తక్కువ కాల వ్యవధిలో భారతీయ ఇంటింటికి తాజా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేరవేయాలనే దిశగా ముందడుగు వేసింది.

**డబ్ల్యుటిఐటిసి నియామకం: రామ్‌రెడ్డి ఇలినాయిస్ అధ్యక్షుడిగా నియమితుడు**



వరల్డ్ తెలుగూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యుటిఐటిసి) ఇలినాయిస్ రాష్ట్ర అధ్యక్షుడిగా రామ్‌కోటేశ్వర రెడ్డి వీరరెడ్డి ని నియమించింది. ఈ పదవిని ఆయన వచ్చే రెండేళ్ల పాటు వహించనున్నారు. డబ్ల్యుటిఐటిసి చైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా నాయకత్వంలో తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా అమెరికాలో డబ్ల్యుటిఐటిసి ప్రభావాన్ని మరింత బలపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. చికాగోలో నివసిస్తున్న రామ్‌రెడ్డి, సివిటెక్ ఇన్నోవేషన్స్ అనే ఐటీ కంపెనీకి వ్యవస్థాపకుడు మరియు సిఇఒగా ఉన్నారు. ఆయనకు ఈఆర్‌పీ, సీఆర్ఎం, క్లౌడ్, ఏఐ రంగాల్లో 20 ఏళ్లు పైగా అనుభవం ఉంది. డబ్ల్యుటిఐటిసి నాయకత్వం ఆయన నియామకాన్ని సంతోషంతో స్వాగతించింది. అమెరికాలోని తెలుగు టెక్నోక్రాట్లను కలుపుతూ, ఐటీ రంగంలో సహకారం, ఆవిష్కరణ, వ్యాపారవృద్ధిని ప్రోత్సహించాలనే దిశగా రామ్‌రెడ్డి ముందంజ వేయనున్నారు. రామ్‌రెడ్డి మాట్లాడుతూ, "తెలుగు ఐటీ వర్గాల ఐక్యత, అభివృద్ధి కోసం పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాను," అని తెలిపారు. ఈ నియామకం ద్వారా గ్లోబల్ తెలుగు ఐటీ నెట్‌వర్క్‌ను బలపరిచే దిశగా డబ్ల్యుటిఐటిసి మరో కీలక అడుగు వేసింది.

## సెప్టెంబర్ 19 నుండి ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ సేల్




ఇండియాలో వేగవంతమైన కొనుగోళ్ల వేడుకగా, ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025 సెప్టెంబర్ 19 నుంచి 28 వరకు జరగనుంది. ఈ 10 రోజుల సేల్ ఇన్‌స్టామార్ట్ మరియు స్విగ్గీ యాప్‌లో లైవ్ అవుతుంది. ఈ సేల్‌లో 50,000కి పైగా ఉత్పత్తులపై 50% నుండి 90% వరకు భారీ డిస్కౌంట్లు లభించనున్నాయి. కేవలం 10 నిమిషాల్లో డెలివరీతో వినియోగదారులకు మితిమీరిన సౌకర్యం అందించనున్నారు. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు వినియోగదారులకు ₹1000 వరకు అదనపు 10% తక్షణ డిస్కౌంట్ కూడా లభిస్తుంది.ఈ సేల్‌లో వన్‌ప్లస్, ఒప్పో, జెబిఎల్, ఫిలిప్స్, డిజికర్, ప్యాంపర్స్, డవ్, బార్బీ, లెగో వంటి ప్రముఖ బ్రాండ్లు భాగంగా ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్, కిచెన్, పర్సనల్ కేర్, గృహోపయోగ వస్తువులు, మరియు టాయ్‌లపై అద్భుతమైన ఆఫర్లు ఉంటాయి. ఇన్‌స్టామార్ట్ ఈ వేడుక ద్వారా వేగవంతమైన కామర్స్‌కు కొత్త ప్రమాణాలు స్థాపిస్తోంది, వేడుకల్లో కొనుగోలు చేయడం ఇకనుంచి మరింత వేగంగా, ఆదాయదాయకంగా మారనుంది.

## టాటా మోటార్స్ వినియోగదారులకు పూర్తి జీఎస్టీ అందించింది



భారతదేశంలోని అగ్రగామి కమర్షియల్ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్, తమ మొత్తం వాణిజ్య వాహన శ్రేణిపై ఇటీవల ప్రకటించిన జీఎస్టీ తగ్గింపును పూర్తిగా వినియోగదారులకు బదలాయించనున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 22, 2025 నుండి ఈ కొత్త ధరలు అమలులోకి వస్తాయి. జీఎస్టీ 28% నుండి 18%కి తగ్గించబడటంతో, హెచ్‌సివిలపై రూ.2.8 లక్షల నుండి రూ.4.65 లక్షల వరకు ధర తగ్గింపు లభించనుంది. ఇదే విధంగా, ఇతర వాహన శ్రేణులపై రూ.30,000 నుండి రూ.4.35 లక్షల వరకు తగ్గింపులు ఉంటాయి.టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరిష్ వాఘ్ మాట్లాడుతూ, ఈ తగ్గింపు ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని మళ్లీ ఉత్తేజపరిచే ముఖ్యమైన అడుగు అని అభివర్ణించారు. వాహన ధరలు తగ్గడంతో ట్రాన్స్‌పోర్టర్లు, ఫ్లీట్ ఆపరేటర్లు మరియు చిన్న వ్యాపారాల కోసం నిర్వహణ ఖర్చు తక్కువవుతుంది, వాహనాల నవీకరణ వేగవంతమవుతుంది. పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని, వినియోగదారులు ముందుగానే తమ ప్రిఫర్డ్ వాహనాలను బుకింగ్ చేసుకోవాలని కంపెనీ సూచిస్తోంది.

## హ్యుందాయ్ పూర్తి జీఎస్టీ ప్రయోజనాన్ని పొందింది

**₹2.4 లక్షల వరకు ధర తగ్గింపు**

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తమ ప్రయాణికుల వాహనాలపై జీఎస్టీ తగ్గింపును పూర్తిగా వినియోగదారులకు బదలాయిస్తోందని ప్రకటించింది. ఇది సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి రానుంది. ఈ ప్రకటనతో, వినియోగదారులు తమ ఇష్టమైన హ్యుందాయ్ కార్లను మరింత సరసమైన ధరలకు కొనుగోలు చేయగలరు. ఈ తగ్గింపు పండుగ సీజన్‌లో కారు యాజమాన్యంలో ఆనందాన్ని పెంచనుంది.ట్యుసాన్ మోడల్‌పై గరిష్టంగా ₹2.4 లక్షల వరకు ధర తగ్గనుంది. అదే సమయంలో వెన్యూ ఎన్ లైన్, ఐ20 ఎన్ లైన్, ఎక్స్‌టర్, ఐ20 వంటి మోడళ్లపై ₹60,000 నుండి ₹1.2 లక్షల వరకు తగ్గింపులు లభించనున్నాయి. ఈ చర్యను గురించి హ్యుందాయ్ ఎండీ ఉన్‌సూ కిమ్ మాట్లాడుతూ, "ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం ద్వారా వ్యక్తిగత మొబిలిటీ మరింత అందుబాటులోకి వస్తుంది," అని తెలిపారు. హ్యుందాయ్ దేశ అభివృద్ధి దిశగా తమ పాత్రను కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

**"రైజ్ అండ్ ఫాల్" అమెజాన్ ఎంఎక్స్ లో ప్రతిరోజూ ఉచితంగా ప్రసారం**




"రైజ్ అండ్ ఫాల్", అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ పై సెప్టెంబర్ 6 నుంచి ప్రారంభమైన రియాలిటీ షో, ప్రతిరోజూ ఉచితంగా ప్రసారం అవుతుంది. రోజూ మధ్యాహ్నం 12 గంటలకు ఎంఎక్స్ ప్లేయర్ (అమెజాన్ యాప్, ప్రైమ్ వీడియో, ఫైర్ టీవీ, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్లో అందుబాటులో)లో, రాత్రి 10:30కి సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ లో ఈ షో చూడొచ్చు. ఈ సీజన్‌లో ప్రేక్షకులకు డ్రెస్‌డ్-టు-ఇంప్రెస్ సెలబ్రిటీలతో పాటు, హ్యూమర్, డ్రామా, గేమ్‌ప్లే మరియు అనూహ్య ట్విస్టుల మేళవింపు అందించనుంది.ప్రముఖులు అర్జున్ బిజ్లానీ, ధనశ్రీ వర్మా, కికు శార్దా, ఆదిత్య నారాయణ్, పవన్ సింగ్, కుబ్రా సైత్, నయనదీప్ రక్షిత్, అర్బాజ్ పటేల్, ఆరుష్ భోలా, ఆహానా కుమ్రా, సంగీతా ఫోగట్, అనయా బంగార్, బాలి, ఆకృతీ నేగీ మరియు నూరిన్ షా వంటి వారు ఈ సీజన్‌లో పోటీ పడుతున్నారు. లక్స్ కోజీ, ఒరియెంట్ ఎలక్ట్రిక్, హాయెర్, మరియు పింటోలా వంటి బ్రాండ్లు స్పాన్సర్లుగా భాగస్వామ్యం చేసుకుంటుండటంతో, ఇది పండుగ సీజన్‌లో అత్యధిక ఆదరణ పొందే రియాలిటీ షోగా మారనుంది.

## మహీంద్రా ఎస్‌యూవీ ధరలు తగ్గించింది

మహీంద్రా %ఒ% మహీంద్రా తమ ఐస్ ఎస్‌యూవీ పోర్ట్‌ఫోలియోపై పూర్తి జీఎస్టీ తగ్గింపును వినియోగదారులకు బదలాయిస్తుందని సెప్టెంబర్ 7, 2025న ప్రకటించింది. సెప్టెంబర్ 6 నుంచి అమలులోకి వచ్చిన ఈ ధర తగ్గింపులు, జీఎస్టీ కౌన్సిల్ ప్రకటించిన జీఎస్టీ 2.0 మార్పులపై ఆధారపడి ఉన్నాయి. తాజా తగ్గింపుతో, బొలెరో/నియో వంటి మోడళ్లపై రూ.1.27 లక్షల వరకు, ఎక్స్ యు వి3ఎక్స్ఓ డీజిల్ మోడల్‌పై రూ.1.56 లక్షల వరకు ధర తగ్గనుంది.థార్, స్కార్పియో,ఎక్స్ యు వి700 వంటి ప్రముఖ ఎస్‌యూవీ మోడళ్లపై కూడా రూ.1 లక్షకు పైగా ధర తగ్గింపులు లభిస్తున్నాయి.

# క్యాన్సర్‌కు వ్యాక్సిన్ వచ్చేస్తోంది..!




క్యాన్సర్ పై పోరాటంలో రష్యా కొత్త విజయాన్ని సాధించింది. ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ ఎం బిఏ) క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. రష్యన్ ఎంటరోమిక్స్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఇప్పుడు ఉపయోగం కోసం సిద్ధంగా ఉందని ఎఫ్ ఎం బిఏ చీఫ్ వెరోనికా స్క్వోర్ట్సోవా అన్నారు. ఈ ఎం ఆర్ఎన్ఏ- ఆధారిత వ్యాక్సిన్ దాని భద్రత, సామర్థ్యాన్ని నిరూపించే అన్ని ప్రీక్లినికల్ పరీక్షలలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ ప్రారంభ లక్ష్యం కొలొరెక్టల్ క్యాన్సర్ (పెద్దప్రేగు క్యాన్సర్) అని పేర్కొన్నారు.

రష్యా క్యాన్సర్ వ్యాక్సిన్ అద్భుతంగా పనిచేసిందని ఎఫ్ ఎం బిఏ అధిపతి వెరోనికా స్క్వోర్ట్సోవా తూర్పు ఆర్థిక ఫోరం లో ప్రకటించినట్లు రష్యన్ వార్తా సంస్థ టాస్ నివేదించింది. ఈ సందర్భంగా స్క్వోర్ట్సోవా మాట్లాడుతూ.. 'ఈ పరిశోధన చాలా సంవత్సరాలు కొనసాగింది. చివరి మూడు సంవత్సరాలు ప్రీక్లినికల్ అధ్యయనాలు చేశాం. టీకా ఇప్పుడు ఉపయోగం కోసం సిద్ధంగా ఉంది. మేము అధికారిక ఆమోదం కోసం ఎదురు చూస్తున్నాం. ప్రీక్లినికల్ ట్రయల్స్ టీకా యొక్క భద్రత, దాని ప్రభావాన్ని నిర్ధారిస్తాయి. ఈ ట్రయల్స్ లో కణితి పరిమాణంలో తగ్గుదల, కణితి పెరుగుదల క్షీణతను పరిశోధకులు గమనించారు. అంతేకాకుండా, టీకా కారణంగా రోగి మనుగడ రేటు పెరుగుదలను కూడా అధ్యయనాలు సూచించాయి.' అని అన్నారు.

వాస్తవానికి ఇప్పుడు ఉపయోగానికి సిద్ధంగా ఉన్న టీకా ప్రారంభ లక్ష్యం కొలొరెక్టల్ క్యాన్సర్ ను క్యూర్ చేయడం. దీనితో పాటు, గ్లియోబ్లాస్టోమా (మెదడు క్యాన్సర్), ప్రస్తుతం అధునాతన దశలో ఉన్న ఓక్యులర్ మెలనోమా (ఒక రకమైన కంటి క్యాన్సర్)తో సహా నిర్దిష్ట రకాల మెలనోమాకు వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడంలో ఆశాజనకమైన పురోగతి సాధిస్తున్నారు.

# బీఎస్ ఎన్ఎల్ బడ్జెట్ ఫ్రెండ్లీ రీఛార్జ్ ప్లాన్ అదరహో

ఇతర టెలికాం కంపెనీలతో పోల్చితే బీఎస్ఎన్ఎల్ వెనకబడిపోయిందనే ఒకప్పటి మాట. కొత్తగా గట్టిగా చెప్పాలంటే బీఎస్ఎన్ఎల్ ఇతర టెలికాం కంపెనీలకు పోటీ ఇచ్చే స్థాయికి దినదినం ఎదుగుతుంది. కంపెనీ తన కవరేజీని మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తోంది. ప్రస్తుతం టెలికాం మార్కెట్లలో వివిధ కంపెనీల మధ్య కస్టమర్లను ఆకర్షించడంపై గట్టి పోటీ నెలకొంది. వినియోగదారుల విభిన్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని కంపెనీలు వారి కోసం కొత్త ఆకర్షణీయమైన రీఛార్జ్ ప్లాన్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. తాజా బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం కూడా అలాంటి ఓ ప్లాన్ తీసుకొచ్చింది.

తక్కువ ధరకు ఎక్కువ ప్రయోజనాలు..

బీఎస్ఎన్ఎల్ తన ప్రత్యర్థి టెలికాం కంపెనీలతో పోల్చితే తక్కువ ధరకు రీఛార్జ్ ప్లాన్ తీసుకొస్తూ ఎక్కువ ప్రయోజనాలను తమ కస్టమర్లకు అందిస్తుంది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ తీసుకొచ్చిన ఫ్రీడమ్ ప్లాన్ దేశ వ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందింది. అలాంటి ప్లాన్‌నే కొత్తగా మరొకటి తీసుకొచ్చి తమ వినియోగదారులకు కంపెనీ స్వీట్ సర్ప్రైజ్ ఇచ్చింది. ఈ ప్లాన్ ప్రత్యేకంగా అపరిమిత కాలింగ్, ఇంటర్నెట్ డేటాను దీర్ఘకాల చెల్లుబాటుతో కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించారు. ఈ బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ప్లాన్ ధర రూ. 319.

రూ.319 రీఛార్జ్ ప్లాన్‌తో మొత్తం 65 రోజుల చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసిన తర్వాత అపరిమిత కాలింగ్ ప్రయోజనాన్ని పొందడంతో పాటు, మొత్తం 10 జిబి ఇంటర్నెట్ డేటాను పొందుతారు. మెసేజింగ్ కోసం 300 ఎస్ఎంఎస్ లు కూడా లభించనున్నాయి. దీర్ఘకాలిక చెల్లుబాటుతో కూడిన ఉత్తమ, చౌకైన రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఇది మీకు మంచి ఎంపిక కావచ్చు. ఒక లుక్ వేయండి.

## ఒప్పో దీపావళి 2025 ఆఫర్లు వచ్చేశాయి.. స్మార్ట్‌ఫోన్లపై భారీ తగ్గింపులు



స్మార్ట్‌ఫోన్లపై భారీ తగ్గింపులు ఈ దీపావళి పండుగకు స్మార్ట్‌ఫోన్ కొనాలని అనుకుంటున్నారా? మరి మీరు వెతుకుతున్న సరైన సమయం వచ్చేసింది. ఎందుకంటే ఒప్పో దీపావళి 2025 ప్రత్యేక ఆఫర్లు ప్రారంభమయ్యాయి. ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది నిజంగా ఒక గోల్డెన్ ఛాన్స్. తగ్గింపు ధరలు, క్యాష్ బ్యాక్‌లు, ఎక్స్ చేంజ్ ఆఫర్లు, ఈఎంఈ సదుపాయం ఇక పండుగలో గిఫ్ట్‌గా కొత్త మొబైల్ తెచ్చుకోవడం మరింత సులభం అవుతుంది.

డిస్కౌంట్స్ %-% బ్యాంక్ ఆఫర్లు %-% క్యాష్‌బ్యాక్‌లు

ఈసారి ఒప్పో తన పాపులర్ మోడల్స్‌పై భారీ తగ్గింపులు ఇస్తోంది. రెనో సిరీస్, ఎఫ్ సిరీస్, ఏ సిరీస్ ఫోన్లపై ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. ఉదాహరణకు, 30 వేల రూపాయల రేంజ్‌లో ఉన్న రెనో మోడల్స్ ఇప్పుడు 25-26 వేల మధ్య అందుబాటులో ఉన్నాయి. అలాగే ఏ సిరీస్ బడ్జెట్ ఫోన్లపై 3-4 వేల వరకు తగ్గింపు ఉంది. పలు బ్యాంకులతో ఒప్పో టైప్ అయింది. క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్ ఈఎంఐ ఆప్షన్లతో కొనుగోలు చేస్తే 10శాతం వరకు క్యాష్ బ్యాక్ వస్తోంది. కొన్ని ప్రత్యేక బ్యాంక్ కార్డులపై ఇన్ స్టంట్ డిస్కౌంట్ కూడా ఇస్తున్నారు. అంటే పండుగ సమయంలో ఫోన్ కొంటే నిజంగానే మన జేబుకు తగ్గింపు ఖాయం.

ఎక్స్ చేంజ్ ఆఫర్ -ఈఎంఐ సౌకర్యం

మీ పాత మొబైల్‌ని ఇచ్చి కొత్త ఒప్పో ఫోన్ తీసుకోవచ్చు. ఎక్స్ చేంజ్ విలువకు అదనంగా 2 వేల రూపాయల వరకు బోనస్ కూడా ఇస్తున్నారు. పాత ఫోన్ వాడకంగా పడి ఉంటే దాన్ని ఇచ్చేసి కొత్త ఒప్పో ఫోన్ తీసుకోవడం బెటర్ కదా! ఈ దీపావళి ఆఫర్లలో నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ కూడా ఉంది. అంటే ఎటువంటి అదనపు వడ్డీ లేకుండా సులభంగా ఈఎంఐల్లో ఫోన్ కొనుగోలు చేయవచ్చు. నెలవారీ ఇన్‌స్టాల్‌మెంట్‌గా కేవలం 1,500 %-% 2,000 రూపాయలు మాత్రమే కట్టాల్సి ఉంటుంది.

ఫెస్టివల్ కాంబో ఆఫర్లు -ప్రత్యేక గిఫ్ట్ బాక్స్

మొబైల్‌తో పాటు ఒప్పో ఇయర్ బడ్‌లు, స్మార్ట్ వాచ్‌లను కూడా తగ్గింపు ధరలతో ఇస్తున్నారు. కాంబో డీల్స్ తీసుకుంటే విడిగా కొనుగోలు చేసినప్పుడు కంటే 3-4 వేల వరకు సేవ్ అవుతుంది. ఈసారి ఒప్పో దీపావళి స్పెషల్ ఎడిషన్ గిఫ్ట్ బాక్స్ కూడా విడుదల చేసింది. ఫోన్‌తో పాటు ప్రీమియం కేస్, ఫాస్ట్ ఛార్జర్, మరియు ఒక చిన్న దీపావళి గిఫ్ట్ కూడా అందిస్తోంది. పండుగలో గిఫ్ట్‌గా ఇవ్వడానికి ఇది సరైన ఆప్షన్. ఈ ఆఫర్లు దీపావళి సీజన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. అంటే కొన్ని వారాల పాటు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. కాబట్టి ఎక్కువ ఆలస్యం చేయకుండా వెంటనే ఆఫర్లు చెక్ చేసి ఫోన్ బుక్ చేసుకోవడం మంచిది. ఒప్పో దీపావళి 2025 ఆఫర్లు నిజంగా వినియోగదారుల కోసం ఒక పండుగ బహుమానం లాంటివి.

# దసరా, దీపావళికి స్పెషల్ ట్రైన్స్

**122 ప్రత్యేక రైళ్లు అందుబాటులోకి-సెప్టెంబర్ 10వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు నడవనున్నట్లు ప్రకటించిన రైల్వే**

**శాఖ-దక్షిణాది నుంచి ఉత్తరాది, పశ్చిమ బెంగాల్, ఒడిశా, బీహార్ వంటి రాష్ట్రాలకు వెళ్లే వారికి ప్రయోజనం**



న్యూఢిల్లీ : దసరా, దీపావళి పండుగల సీజన్ రాగానే ఊర్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో సాధారణ రైళ్లలో తీవ్ర రద్దీ ఏర్పడుతుంది. ఈ రద్దీని తగ్గించేందుకు దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం భారీ సంఖ్యలో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. మొత్తం 122 ప్రత్యేక రైలు సర్వీసులు సెప్టెంబర్ 10వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని రైల్వే శాఖ వెల్లడించింది. ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా దక్షిణాది నుంచి ఉత్తరాది, పశ్చిమ బెంగాల్, ఒడిశా, బీహార్ వంటి రాష్ట్రాలకు వెళ్లే వారికి ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా, ఎప్పటికప్పుడు టికెట్ల కొరత కారణంగా ప్రయాణం గట్టిగా మారుతున్న తరుణంలో ఈ నిర్ణయం ప్రయాణికులకు ఊరట కలిగించనుంది.

**ముఖ్య నగరాల మధ్య రైళ్ల సమాచారం:**

రైల్వే శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, వివిధ ప్రాంతాల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ముఖ్యంగా..

. మధురై - బరౌని మధ్య 12 ప్రత్యేక రైళ్లు

. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - బరౌని మధ్య 12 రైళ్లు

. షాలిమార్ - చెన్నై సెంట్రల్ మధ్య 10 రైళ్లు

. ఎస్ఎంవీటీ బెంగళూరు - బీదర్ మధ్య 9 సర్వీసులు

. తిరునెల్వేలి - శివమొగ్గ టౌన్ మధ్య 8 రైళ్లు

. తిరువనంతపురం నార్త్ - సంత్రాగచి మధ్య 7 ప్రత్యేక రైళ్లు

. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - సంత్రాగచి మధ్య 3 రైళ్లు

కాగా, ఈ రైళ్ల ద్వారా ప్రయాణించేవారికి టికెట్ల లభ్యత పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా పండుగల సమయంలో ప్రయాణానికి టికెట్ దొరకడం చాలానే కష్టంగా మారుతుంది. ఈ ప్రత్యేక సర్వీసులు ఆ లోటును పూసనే తీరుగా తీర్చనున్నాయి.

**ప్రయాణికులకు సూచనలు:**

ప్రత్యేక రైళ్ల సమయాలు, ఆగే స్టేషన్లు, టికెట్ ధరలు, టికెట్ లభ్యత వంటి పూర్తి వివరాలను రైల్వే శాఖ అధికారిక వెబ్‌సైట్ లో చూడవచ్చని అధికారులు సూచించారు. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ వ్యవస్థను వినియోగించుకోవాలని, ముందుగానే టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా అనవసర గందరగోళాన్ని నివారించవచ్చని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

**రద్దీ నివారణలో ముఖ్యమైన చర్య**

ప్రతి ఏడాది పండుగల సమయంలో లక్షల సంఖ్యలో ప్రయాణికులు దక్షిణ భారత రాష్ట్రాల నుండి ఉత్తర, తూర్పు రాష్ట్రాలకు తరలిపోతుంటారు. ఈ భారీ ట్రాఫిక్‌ను సమ-ర్థవంతంగా నిర్వర్తించేందుకు దక్షిణ మధ్య రైల్వే ఈసారి ముందుగానే చర్యలు చేపట్టింది. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా, డిమాండ్ ఉన్న మార్గాల్లో మరిన్ని సర్వీసులు కల్పించడం ఈ నిర్ణయంలోని ప్రధాన లక్ష్యం. ఈసారి దసరా, దీపావళి పండుగలు మరింత సుఖదాయకంగా గడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఎంతో మంది తమ సొంత ఊళ్లకు సకాలంలో, సురక్షితంగా చేరే అవకాశాన్ని పొందనున్నారు. ప్రయాణం సునిశితంగా సాగాలంటే ముందస్తు ప్రణాళికతో టికెట్లు బుక్ చేసుకోవడం మేలని అధికారులు సూచిస్తున్నారు.

# స్టోర్‌కి రాకండి, మేమే వస్తాం..

**వినియోగదారులకు ఎయిర్‌టెల్ సరి కొత్త ఆఫర్**




మన జీవితంలో ఫోన్, ఇంటర్నెట్, డేటా అన్నీ విడదీయలేని బంధాలుగా మారాయి. మరో విషయం ఏమిటంటే, ముందు సిమ్ కార్డు తీసుకోవాలంటే షాప్‌కి వెళ్లి, లైన్‌లో నిలబడి ఫారం నింపి, ఫోటో ఇవ్వడం, వెరిఫికేషన్ పూర్తి చేయించడం వంటి ఇబ్బందులు ఉండేది. దీని వల్ల ఒక రోజంతా మన సమయం అంతా దానికోసమే అయిపోయేది. కానీ ఇప్పుడు ఆ టెన్షన్ పూర్తిగా మార్చేసింది ఎయిర్‌టెల్. కస్టమర్ల కోసం సిమ్ కార్డులను ఇంటి వద్దకే డోర్ డెలవరీ చేసేందుకు కొత్త ఆలోచన చేసింది. అంటే మీరు సిమ్ కార్డు కోసం షో రూమ్‌కి వెళ్లాల్సిన పని లేకుండా మీ వద్దకే సిమ్ వస్తుందన్న మాట!

స్టోర్ కి మీరెందుకు మీ ఇంటికి మేమే వస్తాం!

ఎయిర్ టెల్ తీసుకొచ్చిన ఈ సరి కొత్త ఆలోచన అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మా స్టోర్ కి మీరెందుకు రావడం ) అనే ప్రశ్నకు, మేమే మీ దగ్గరకు వస్తాం కదా! అంటూ సమాధానం ఇచ్చింది. దీని వల్ల ఇప్పుడు సిమ్ డెలివరీ ఒక రూపాయి ఖర్చు కూడా లేకుండా, నేరుగా మీ ఇంటికే అందుతుంది. అంటే మీరు బయటకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా, లైన్‌లో నిలబడాల్సిన ఇబ్బంది లేకుండా, కేవలం ఒక కాల్ లేదా ఆన్లైన్ బుకింగ్ ద్వారా సిమ్ మీ ఇంటికే చేరిపోతుంది.

కొత్త ఆఫర్‌లో ప్రత్యేకత ఏమిటి?

ఇప్పుడు ఈ కొత్త ఆఫర్‌లో ఉన్న ప్రత్యేకతేమిటంటే, దీని వలన మీరు ఒకటే కాదు, రెండు పోస్ట్‌పెయిడ్ సిమ్‌లను పొందవచ్చు. ఒక్కో సిమ్ ధర రూ.350 మాత్రమే. అంతేకాదు, ఈ రెండు సిమ్‌లతో కలిపి మీరు ప్రతి నెలా 105 జీబీ డేటా పొందుతారు. అంటే మొబైల్ వాడకం, ఇంటర్నెట్ బ్రౌజింగ్, వీడియోలు స్ట్రీమింగ్, సోషల్ మీడియా వాడకం అన్నీ సులభంగానే చేయవచ్చు. ఇంతే కాదు, ఎయిర్‌టెల్ 5జీ ప్లస్ ద్వారా మీ ఇంటర్నెట్ వేగం మరింతగా పెరుగుతుంది. ఇంతకుముందు 4జీలో ఒక సినిమా డౌన్‌లోడ్ అవ్వడానికి కొంత సమయం పట్టేది, కానీ ఇప్పుడు 5జీ ప్లస్‌లో ఆ వేగం పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల వర్క్ ఫ్రం హోమ్ చేసే ఉద్యోగులు, ఆన్‌లైన్ క్లాసులు వినే విద్యార్థులు, గేమింగ్ ఇష్టపడేవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన హై-టెక్ ఇంజినీర్స్

వివిధ పారిశ్రామిక అవసరాల కోసం హైడ్రాలిక్ ఫిట్టింగ్స్ డిజైనింగ్, తయారీ, సరఫరా కార్యకలాపాలు నిర్వహించే హై-టెక్ ఇంజినీర్స్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి (ఐపీవో) సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ము-సాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ని సమర్పించింది. ఐపీవో కింద రూ. 70 కోట్లు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద 1,19,33,120 షేర్లను విక్రయించనున్నారు. ఇష్యూ ద్వారా సమీకరించి నిధుల్లో (%ఐ%) రూ. 31.98 కోట్లను కవాథే యూనిట్, షిర్వాల్ యూనిట్‌లలో మెషినరీ కొనుగోలుకు, పిథంపూర్ యూనిట్-1కి సంబంధించిన కొనుగోలుకు (%ఐఐ%) సుమారు రూ. 18 కోట్ల వరకు నిర్దిష్ట రుణాలను తీర్చివేసేందుకు (%ఐఐఐ%) మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన హేమంత్ తుకారాం మోండ్కర్ 75,00,000 షేర్లను, సురేఖ హేమంత్ మోండ్కర్ 44,33,120 షేర్లను విక్రయించనున్నారు.వ్యవసాయం, నిర్మాణం, మెటీరియల్ హ్యాండ్లింగ్, ఏరోస్పేస్ తదితర రంగాల్లో అధునాతన సాంకేతిక మెషిన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో హైడ్రాలిక్ ఫిటింగ్స్ మార్కెట్ గణనీయంగా వృద్ధి చెందుతుందనే అంచనాలు ఉన్నాయి. 2019-2024 క్యాలెండర్ సంవత్సరాల మధ్య ఈ మార్కెట్ ఏటా 7.7 శాతం మేర వృద్ధి చెందింది. 2024-2030 క్యాలెండర్ సంవత్సరాల మధ్య 10.4 శాతం మేర వృద్ధి చెందుతుందనే అంచనాలు ఉన్నాయి.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన న్యాక్ ప్యాకేజింగ్ లిమిటెడ్

న్యాక్ ప్యాకేజింగ్ లిమిటెడ్ సంస్థ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి (ఐపీవో) సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం రూ. 475 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద 70,00,000 షేర్లను విక్రయించనున్నారు. ఐపీవో ద్వారా సమీకరించిన నిధుల్లో రూ. 435 కోట్ల అంచనా వ్యయంతో గుజరాత్ మెహసానాలోని కడీ దగ్గర బోరిసానాలో కొత్త తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు, మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించుకోనుంది. ప్రింటెడ్, ల్యామినేటెడ్ వొవెన్ పాలీప్రొపిలీన్ (పిఎల్‌డబ్ల్యుపిపి) బ్యాగ్‌లు, పిఎల్‌డబ్ల్యుపిపి పించ్ బాటమ్ బ్యాగ్‌లను కంపెనీ అందిస్తోంది. ఫ్లెక్సిబుల్ బల్క్ పిఎల్‌డబ్ల్యుపిపి బ్యాగ్‌లకు సంబంధించి 2025 ఆర్థిక సంవత్సరంలో భారతీయ మార్కెట్లో కంపెనీకి దాదాపు 10.1 శాతం మార్కెట్ వాటా నమోదైంది. (మూలం: టెక్నోప్యాక్ రిపోర్ట్). ఆహారోత్పత్తులు, పెట్ ఫుడ్ సహా వివిధ రంగాల్లో అత్యంత పటిష్టమైన ప్యాకేజింగ్ సొల్యూషన్స్‌గా పిఎల్‌డబ్ల్యుపిపి బ్యాగ్‌లు ఉపయోగపడుతున్నాయి. బ్రాండ్ విజిబిలిటీని పెంచేందుకు, నకిలీల రిస్కులను తగ్గించేందుకు, నిర్వహణ పనితీరును మెరుగుపర్చుకునేందుకు ఇవి తోడ్పడతాయి.

# ఐటీ సంస్థలను కాపాడుకుంటాం..

**అమెరికాతో కలిసి పనిచేస్తున్నాం : కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్**



దాదాపు 300 బిలియన్ డాలర్ల విలువైన భారత ఐటీ పరిశ్రమ వృద్ధిని కాపాడేందుకు అమెరికా తో కలిసి పనిచేస్తున్నామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ఆయన ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికాలో ట్రంప్ సర్కారు భారత ఐటీ ఔట్‌సోర్సింగ్ సంస్థలను లక్ష్యంగా చేసుకోవచ్చనే భయాలు వ్యాపిస్తున్న వేళ ఈ ప్రకటన రావడం గమనార్హం. ఈ విషయంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, ఇతర సర్వీస్ ఆపరేషన్లను భారత్‌లో నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో టచ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు అమెరికా, ఐరోపా, జపాన్, ఆసియా దేశాల ప్రభుత్వాలతోనూ మాట్లాడుతున్నట్లు చెప్పారు. అదే సమయంలో కేవలం ఐటీ రంగంపైనే ఆధారపడకుండా.. ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలను ప్రోత్సహించేందుకు వేగంగా చర్యలు చేపడుతోందన్నారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ల మార్కెట్‌లో భారత్ వాటా పెరిగిందన్నారు.భారత ఐటీ సేవల రంగంలో దాదాపు 5.67 మిలియన్ల మంది ఉద్యోగాలు చేస్తున్నారు. అంతేకాదు.. ఈ రంగం దేశానికి చెప్పుకోదగ్గ స్థాయిలో ఎగుమతి ఆదాయాన్ని తెచ్చిపెడుతోంది. భారత్ సంస్థలకు ఐటీ ఔట్ సోర్సింగ్ చేయడంపై ట్రంప్ సర్కారు ఆంక్షలు విధించే అవకాశం ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది.ఈ ఏడాది భారత్‌లో టెక్నాలజీ అత్యధిక వృద్ధి రేటు నమోదు చేయనుంది. అధిక భాగం ఇంజినీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల పెరుగుదల దీనికి కారణం కానున్నట్లు నాస్కామ్ నివేదిక వెల్లడించింది.

**కాల్ సెంటర్లకు ట్రంప్ ముప్పు..!**

అమెరికా లోని ట్రంప్ కార్యవర్గం భారత్‌కు చెందిన ఐటీ ఎగుమతి, కాల్‌సెంటర్లపై టారిఫ్‌లు విధించవచ్చని ప్రచారం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అస్థిరత కారణంగా ఐటీ రంగం ఇప్పటికే ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది. ఇటీవల కాలంలో తరచూ భారత్‌పై విషం కక్కుతున్న ట్రంప్ సలహాదారు పీటర్ నవారో ఓ పోస్టును షేర్ చేశారు. దీనిలో విదేశాలకు ఔట్ సోర్సింగ్ చేయడంపై భారీగా టారిఫ్‌లు విధించాలని కోరారు. ఐటీ రంగానికి అమెరికా అత్యంత కీలకమైంది. అత్యధిక ఆదాయాలు ఆ రంగం నుంచే లభిస్తాయి. ట్రంప్ కార్యవర్గం ఎలాంటి సేవలపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందన్నదానిపై స్పష్టత లేదు. రాజకీయ వ్యాఖ్యాత లారా లూమర్ కూడా ఇటీవల కాలంలో తరచూ ఐటీ కాల్ సెంటర్ల లక్ష్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అమెరికా టారిఫ్‌లు విధిస్తే.. అక్కడ ఐటీ ఆపరేషన్స్ తీవ్రంగా దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే.. ట్రంప్ కార్యవర్గం ఈ దిశగా ఇప్పటి వరకు తమ నిర్ణయాన్ని ప్రకటించలేదు.

**భారత్ ఐటీ రంగం ఆందోళన ఏమిటీ..?**

ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను విధిస్తే భారత్ సంస్థలకు ఇబ్బందులు తప్పవు. ఇప్పటికే ఆ దేశంలో భారీ పన్నులు చెల్లిస్తున్నాయి. దీనికి అదనంగా టారిఫ్‌లు విధిస్తే.. రెండుసార్లు పన్నుపోటు బారిన పడినట్లవుతుంది. దీనికి తోడు వీసా రూల్స్, స్థానికులను నియమించుకోవడంతో ఇప్పటికే అక్కడ కార్యకలాపాలు ఖరీదైన వ్యవహారంగా మారాయి.

భారత్ ఔట్‌సోర్సింగ్ రంగం విలువ 283 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుంది. దీనిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో వంటి సంస్థలు ఉన్నాయి. వీటి ఆదాయాల్లో 60 శాతం వరకు అమెరికా నుంచే లభిస్తోంది.

**అంత ఈజీ కాకపోవచ్చు..**

సరుకుల దిగుమతి మీద విధించినంత తేలిగ్గా ఐటీ దిగుమతులు, ఔట్ సోర్సింగ్‌పై టారిఫ్‌లు విధించలేరని నిపుణులు చెబుతున్నారు. ఈ రంగంలో దిగ్గజ సీఈవోలు మొత్తం ట్రంప్ కార్యవర్గంతో చాలా సన్నిహితంగా ఉంటారు. వారిలో చాలా మంది భారత్‌కు అనుకూలురు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారి వ్యాపారాలు లాభదాయకంగా ఉండాలంటే.. భారత్ నుంచి నిపుణులను నియమించుకోవాల్సి ఉంటుంది. అవి హెచ్1బీ వీసాలతో అమెరికాకు రప్పించి లేదా.. రిమోట్ విధానంలో అయిన పనిచేయించుకోవాల్సి ఉంటుంది. పైగా ట్రంప్ ఇటువంటి నిర్ణయం తీసుకొంటే దానిని పాలసీగా కాకుండా.. భారత్‌కు పంపించే రాజకీయ సందేశంగా భావించాల్సి ఉంటుందని నిపుణులు అంటున్నారు.

## ఫ్రీ క్లౌడ్ స్టోరేజీతో డిజీ లాకర్



డిజీలాకర్‌లో అఫీషియల్ డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో సేఫ్‌గా స్టోర్ చేసుకోవచ్చు. అంతే ఈజీగా యాక్సెస్ చేసి షేర్ చేయొచ్చు. ఫిజికల్ కాపీలలానే డిజీలాకర్ డాక్యుమెంట్లు వ్యాలిడ్ అవుతాయి. అయితే ఇప్పుడు ఈ సర్వీస్ ఫ్రీ క్లౌడ్ స్టోరేజీతో వస్తుంది. యూజర్లు తమ ఫోన్‌లేదా ల్యాప్‌టాప్ నుంచి ఫైల్స్, ఫొటోలు, వీడియోలు వంటి వాటిని అప్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో క్లౌడ్‌లో సేఫ్‌గా స్టోర్ చేయొచ్చు.

అవసరమైన చోట యాక్సెస్ చేయొచ్చు. ఫోన్ లేదా పీసీ నుంచి డేటా అప్‌లోడ్ చేశాక, కొత్త ఫోల్డర్‌లను కూడా క్రియేట్ చేయొచ్చు. డిజీలాకర్ డ్రైవ్ క్లౌడ్ స్టోరేజీ క్లెయిమ్ చేసుకోవాలంటే.. ముందుగా డిజిలాకర్ వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లో లాగిన్ అవ్వాలి. కొత్తవాళ్లైతే అకౌంట్ క్రియేట్ చేసుకోవాల్సి ఉంటుంది. లాగిన్ అయిన తర్వాత డ్రైవ్ ఆప్షన్ సెలక్ట్ చేయగానే యాక్టివేట్ అవుతుంది. దాంతో1జీబీ ఫ్రీ క్లౌడ్ స్టోరేజీ పొందొచ్చు. ఫైల్స్ స్టోర్ చేసేందుకు కుడివైపు పైన ఉన్న ప్లస్ ఐకాన్ మీద ట్యాప్ చేయాలి. కొత్త ఫోల్డర్ కోసం అయితే అప్‌లోడ్ ఫైల్స్ లేదా న్యూ క్రియేట్ ఫోల్డర్ సెలక్ట్ చేయాలి. అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్లు లేదా ఫైల్స్‌పై ఈ%-%సైన్ చేయొచ్చు. ఎప్పుడైనా డౌన్‌లోడ్ చేసి షేర్ చేసుకోవచ్చు.

**ఆటో అప్‌డేట్ ఆఫ్ చేస్తే..**

మొబైల్ డేటా త్వరగా అయిపోవడానికి కారణమేంటో తెలుసా? యాప్స్ వాడిన తర్వాత క్లియర్ చేయకపోవడం, అలాగే ఆటో అప్‌డేట్‌లో ఉంచడం వల్ల డేటా త్వరగా అయిపోతుంది. గూగుల్ ప్లే స్టోర్‌లో యాప్‌లకు అప్‌డేట్ ఆప్షన్ వచ్చిన వెంటనే యాప్‌లు వాటంతటవే అప్‌డేట్ అవుతుంటాయి. దీంతో డేటా ఖర్చు అవుతూ ఉంటుంది. అందుకని మొబైల్‌లో యాప్స్ ఆటో అప్‌డేట్‌లో ఉంటే ఆఫ్ చేయాలి. తద్వారా డేటా సేవ్ అవుతుంది. మీ స్మార్ట్ ఫోన్‌లో డేటా సేవర్ మోడ్ ఆఫ్‌లో ఉంటే ఆన్ చేసి ఉంచాలి. ఇది ఫోన్‌లో రన్నింగ్‌లో ఉన్న యాప్స్‌కు డేటాను లిమిటెడ్‌గా వెళ్లేలా చేస్తుంది. ఈ సెట్టింగ్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దీన్ని ఆన్ చేయడానికి ఫోన్ సెట్టింగ్‌లకు వెళ్లి నెట్ వర్క్ అండ్ ఇంటర్నెట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆపై డేటా సేవర్ ఆన్ చేయాలి. మామూలుగా అయితే యూట్యూబ్ లేదా నెట్‌ఫ్లిక్స్‌లో చూసేటప్పుడు హైక్వాలిటీ పెట్టుకుంటుంటారు. దానివల్ల డేటా ఎక్కువ ఖర్చు అవుతుంది.

# 13న మణిపూర్‌కు ప్రధాని మోడీ.!

**● జాతి ఘర్షణల తర్వాత, తొలిసారి మణిపూర్ పర్యటించనున్న ప్రధాని ● ఇంఫాల్ వ్యాప్తంగా సుందరీకరణ పనులు, విస్తృత భద్రతా ఏర్పాట్లు.. ● చారిత్రాత్మక కాంగ్లా కోట లోపల జరిగే సభను ఉద్దేశించి ప్రసంగం ● చూరచంద్‌పూర్‌లోని పీస్ గ్రౌండ్‌లో జరిగే సమావేశంలోనూ పాల్గొననున్న ప్రధాని**

న్యూఢిల్లీ : 2023లో మణిపూర్లో కుకీలు, మైయితీలకు మధ్య జాతి ఘర్షణలు ప్రారంభయ్యాయి. అప్పటి నుంచి ఆ రాష్ట్రం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. ఇప్పుడిప్పుడే శాంతి నెలకొంటోంది. ఘర్షణలు ప్రారంభమైన రెండేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్రమోడీ మణిపూర్ పర్యటనకు వెళ్లుతున్నట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ సెప్టెంబర్ 13న ఇంఫాల్కు చేరుకుని, చారిత్రాత్మక కాంగ్లా కోట లోపల జరిగే సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత చురచంద్పూర్కు వెళ్లనున్నారు.ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో, ఇంఫాల్ అంతర్జాతీయ విమానాశ్రయం లోపల సుందరీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. డివైడర్లకు పెయింట్ వేస్తున్నారు. రోడ్డు పక్కల ఉన్న పొదల్ని కత్తిరిస్తున్నారు. భద్రత పెంచడం వల్ల ప్రయాణికులు ముందుగానే ఎయిర్ పోర్టుకు చేరుకోవాలని అధికారులు ప్రయాణ సలహా కూడా జారీ చేశారు. ఇంఫాల్ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో కాంగ్లా కోటకు చేరుకుని, 15000 మంది ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించనునన్నారు. ఇప్పటికే వేదిక వద్ద ఉన్న హెలిప్యాడ్ను పునరుద్ధరించే పనిలో అధికారులు వేగంగా పనిచేస్తున్నారు. భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. 24 గంటలు నిఘా పెడుతున్నారు. అనధికారికంగా ఫోటోలు తీయడం నిషేధించబడింది. ఈ కార్యక్రమం తర్వాత, చూరచంద్పూర్లోని పీస్ గ్రౌండ్లో జరిగే సమావేశంలో ప్రధాని ప్రసంగించనున్నారు. మైదానంలో 9000 మంది హాజరయ్యే అవకాశం ఉంది. ప్రధాని మణిపూర్ పర్యటన నుంచి అక్కడి ప్రజలు చాలా ప్రకటనలు ఆశిస్తున్నారు. చురాచంద్పూర్లోని ప్రజలు ప్రధానికి వ్యక్తిగతంలో మెమోరాండం ఇవ్వాలని యోచిస్తున్నారు.



# బీజేపీ ఎంపీలకు వర్క్‌షాప్

**ఉప రాష్ట్రపతి ఎన్నికల కోసం రెండు రోజుల పాటు నిర్వహణ**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 07: ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనుంది. ఆ క్రమంలో భారతీయ జనతా పార్టీ.. తన ఎంపీలతో రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహిస్తోంది. ఈ వర్క్ షాప్ ఆదివారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ వర్క్ షాప్లో ప్రధాని నరేంద్ర మోదీ.. ఇతర సభ్యులతో కలిసి చివరి వరుసలో కూర్చున్నారు. అందుకు సంబంధించిన ఫొటో వైరల్ అవుతోంది. ఈ వర్క్ షాప్ ప్రారంభం కాగానే.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకు వచ్చిన ప్రధాని మోదీని సభ్యులు ప్రశంసలతో ముంచెత్తారు. ఇక తొలి రోజు ఈ వర్క్ షాప్లో 2027 నాటికి అభివృద్ధి దిశగా భారత్.., సోషల్ మీడియాను ఎంపీలు సమర్థవంతంగా వినియోగించడం.. ఈ రెండు ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. అలాగే వ్యవసాయం, రక్షణ, ఇంధనం, విద్య, రైల్వేలు తదితర కమిటీలతో ఈ ఎంపీలు సమావేశం కానున్నారు. ఇక రెండో రోజు సోమవారం.. అంటే సెప్టెంబర్ 8వ తేదీన జరిగే వర్క్ షాప్లో ఉప రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి ఎంపీలకు శిక్షణ అంశంపై ప్రధానంగా చర్చించనున్నారు. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన?డ్ రాజీనామా చేశారు. దీంతో ఈ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక తేదీని ఖరారు చేసింది. దాంతో ఎన్డీయే నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరు ఖరారు చేసింది. ఇక ప్రతిపక్షం ఇండియా కూటమిలోని పార్టీలు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ ఇద్దరు అభ్యర్థులు దక్షిణ భారతదేశానికి చెందిన వారే కావడం గమనార్హం. సీపీ రాధాకృష్ణన్ తమిళనాడు, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి తెలంగాణకు చెందిన వారు. అయితే ఈ ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ విజయం సాధిస్తారంటూ ఇప్పటికే ఒక చర్చ అయితే బలంగా సాగుతోంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఎంపీల సంఖ్య అధికంగా ఉండడమే అందుకు కారణం. ఇక సెప్టెంబర్ 8వ తేదీన జరిగే ఈ ఎన్నికల్లో ఎలక్టోరల్ కాలేజీలోని మొత్తం 786 సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

# ఓటు చోరులకు రక్షణ కల్పిస్తున్న ఈసీ

**● ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు ● 2023లో కర్ణాటక అలంద్ నియోజకవర్గంలో వేలాది ఓట్ల తొలగింపే శాంపిల్ ● ఇందుకు కొన్ని గోప్యమైన శక్తులు ప్రయత్నించాయన్నది వాస్తవం ● ఈ దుశ్చర్యను అప్పుడే కాంగ్రెస్ వెలుగులోకి తీసుకువచ్చింది ● తాజా ఎన్నికలలోనూ అదే పంథాను అనుసరిస్తున్న కమలం పార్టీ**



న్యూఢిల్లీ : కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల కమిషన్ వ్యవహారాలపై తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఈసీ ఓటు చోరీల్ని ప్రోత్సహిస్తూ, ప్రజాస్వామ్యానికి చేటు చేస్తున్నదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్లను జాబితాలోంచి తొలగించేందుకు జరిగిన కుట్రలను ఎన్నికల కమిషన్ గోప్యంగా ఉంచిందని ఆయన మండిపడ్డారు. మే 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు అలంద్ నియోజకవర్గంలో వేలాది ఓట్లను అక్రమంగా తొలగించేందుకు కొన్ని గోప్యమైన శక్తులు ప్రయత్నించాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈ దుశ్చర్యను అప్పటికే వెలుగులోకి తీసుకువచ్చిందని ఆయన గుర్తు చేశారు. అయినప్పటికీ, ఈ కుట్రకు సంబంధించి కీలక సమాచారాన్ని ఇప్పటివరకు ఎన్నికల కమిషన్ బయటపెట్టలేదని ఆరోపించారు. ఓటర్లకు సంబంధించిన కీలక సమాచారం దాచిపెట్టి, ఓట్ల తొలగింపుల వెనుక ఉన్న వర్గాలను ఎన్నికల కమిషన్ పరోక్షంగా కాపాడిందని ఖర్గే విమర్శించారు. స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నా దానిపై చర్యలు తీసుకోవడం లేదంటే, ఓటు హక్కును అణచివేయడానికే ఇది పరోక్ష సహకారమనే భావించాలి అన్నారు. ఓటర్లను మోసం చేయడానికి చేసిన ప్రయత్నాలను ఆపాల్సిన బాధ్యత ఈసీదే కానీ, దాని స్థానంలో రక్షకుడిగా మారిందని ఆయన ఆరోపించారు. కర్ణాటకలో జరిగినదే ఇప్పుడు బిహార్లోనూ పునరావృతమవుతుందని ఖర్గే తీవ్రంగా హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ ద్వారా విజయాన్ని సాధించేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బిహార్లో ఓటర్లను మోసం చేసి అధికారంలోకి రావాలన్నే ప్రయత్నం జరుగుతోంది. కానీ కాంగ్రెస్ పార్టీ దీన్ని సహించదు అన్నారు. బీజేపీ పార్టీకి అనుకూలంగా పని చేస్తున్న ఎన్నికల కమిషన్పై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లుగా ఈసీ ఎన్నికల ప్రక్రియను దుర్వినియోగం చేసుకుంటూ, ఓటర్లను లక్ష్యంగా చేసుకున్న కుట్రలకు సహకరించింది. చట్టాలను సైతం మార్చేందుకు వెనకాడలేదు అన్నారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల్లో అక్రమ మార్గాలు ఎంచుకుందని ఆయన ఆరోపించారు. బిహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర' త్వరలో దేశవ్యాప్తంగా ఓ ప్రజాస్వామ్య ఉద్యమంగా మారుతుందని ఖర్గే తెలిపారు. ఓటు హక్కు అనేది (పవిత్రమైన) హక్కు అని గుర్తు చేస్తూ, దాన్ని ఎవరూ అపహరించలేరని హెచ్చరించారు. బీజేపీ ఈసీ చేతుల్లో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ తలకిందులవుతోంది. కానీ కాంగ్రెస్ ప్రజల తరపున పోరాటం చేస్తుంది అన్నారు. ప్రజల నమ్మకాన్ని కోల్పోతున్న ఎన్డీయే ప్రభుత్వం త్వరలో కూలిపోతుందన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అనే మాయాజాలం ప్రజలకు ఇక నచ్చడం లేదని పేర్కొన్నారు. బిహార్లో ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న యాత్ర, దేశవ్యాప్తంగా ప్రజలలో ఆలోచనాపరమైన చైతన్యం తీసుకురాబోతోందని ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు.

# పీఎంఎఫ్‌బివైలో కీలక మార్పులు

**● కోతల తర్వాత కూడా బీమాను కొనసాగింపు**
**● పథకంలో చేరిన పాడి, ఆక్వా రంగాల పంటలు**



న్యూఢిల్లీః కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లో కీలక మార్పులు చేసి, పథకాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించింది. ఈ పథకం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల కారణంగా పంట నష్టపోయే రైతులకు భరోసా అందించబడుతుంది. తాజా మార్పుల ప్రకారం, కోతల తర్వాత కూడా బీమాను కొనసాగిస్తారు, అలాగే పాడి, ఆక్వా రంగాల పంటలను కూడా పథకంలో చేర్చనున్నారు. ప్రస్తుతం ఏటా సుమారు 4 కోట్ల మంది రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన లో నమోదు అవుతున్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకంగా గుర్తింపు పొందింది. ప్రీమియం పరంగా చూసుకుంటే, ప్రపంచంలో మూడో అతిపెద్ద పథకమే ఇది.

**అధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న ప్రభుత్వం :** ప్రారంభంలో తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనెగింజలు, వార్షిక వాణిజ్య పంటలకే ఈ పథకం వర్తించేది, తరువాత ఉద్యాన పంటలు (పండ్లు, కూరగాయలు) కూడా చేర్చారు.

పథకం కేవలం పంట నష్టం మాత్రమే కాకుండా, వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, మంచు, వడగళ్లు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల కలిగే నష్టాలకూ రక్షణ అందిస్తుంది. దిగుబడులను ఖచ్చితంగా అంచనా వేయడానికి, క్లెయిమ్లను త్వరగా చెల్లించడానికి ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. ఇందులో పంటల విస్తీర్ణం నమోదు, నష్టం అంచనా, క్లెయిమ్ పరిష్కారంలో కృత్రిమ మేధను (ఏఐ ఉపయోగించడం, పంటల రియల్ టైం ఫొటోలు, సమాచార సేకరణ వంటి టెక్నాలజీని అనుసంధానించడం జరుగుతుంది.

**ప్రతి రైతుకు గుర్తింపు కార్డు :** ప్రతి బీమా రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వడం, భూమికి జియోట్యాగింగ్ చేయడం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో రైతుల సమాచారాన్ని అందుబాటులో ఉంచడం జరుగుతోంది.

దిగుబడి అంచనాలకు 70 శాతం పంట కోత ప్రయోగాలను, మిగిలిన 30 శాతం కోసం సాంకేతికతను ఉపయోగిస్తారు. ప్రచలిత సమస్యలలో, పంట కోసిన తర్వాత నిల్వ సమయంలో అకాల వర్షాలు, వరదల వల్ల పంటలు నష్టపోతున్నాయి. దీనిని పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం కొత్త మార్పుల ద్వారా రైతులు తమ పంటను అమ్మేవరకు పథకాన్ని వర్తింపజేసేలా చేశారు.

# వెనుజువెలా ఆక్రమణకు అమెరికా సిద్ధం

**● కరేబియన్‌లో ఉద్రిక్త వాతావరణం:భారీగా సైన్యం మొహరింపుతో ఎప్పుడైనా ప్రత్యక్ష దాడికి ఛాన్స్**
**● ఏడు యుద్ధాలు ఆపానని గొప్పగా చెప్పుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**
**● ఇప్పుడు మరో దేశంపై సైనిక చర్యకు సన్నద్ధమవుతుండటంపై చర్చనీయాంశం**



వాషింగ్టన్ : కరేబియన్ సముద్రం ఒడిదుడుకుల వేదికగా మారుతోంది. ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న పరిస్థితుల్లో, అమెరికా భారీ స్థాయిలో తన సైనిక బలగాలను అక్కడ మోహరించడం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రపంచంలోనే అత్యధికంగా చమురు నిల్వలు కలిగిన దేశంగా పేరున్న వెనుజువెలాపై పరోక్షంగా కన్నేసినట్లు అమెరికా చర్యలు సంకేతాలిస్తున్నాయి. తాజాగా అమెరికా, అత్యాధునిక యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్లు తదితర సామర్యంతో కరేబియన్ను చుట్టుముట్టింది. ఈ విధంగా మోహరింపుతో ఎప్పుడైనా వెనుజువెలాపై ప్రత్యక్ష దాడి జరుగవచ్చనే ఆందోళనలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. గతంలో తన హయాంలో ఏడు యుద్ధాలు ఆపానని గొప్పగా చెప్పుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పుడు మరో దేశంపై సైనిక చర్యకు సన్నద్ధమవుతుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**డ్రగ్ మాఫియానే లక్ష్యమా? లేక చమురు?**

ట్రంప్ ప్రభుత్వం మాత్రం ఈ చర్యలకు తగిన అధికారిక కారణాన్ని వెల్లడించింది. వెనుజువెలా నుంచి అమెరికాలోకి మాదకద్రవ్యాల ప్రవేశం పెరుగుతుండటం, వాటిని అరికట్టేందుకే ఈ సైనిక మోహరింపు చేపట్టినట్లు తెలిపింది. అంతేకాదు, వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు ఈ డ్రగ్స్ మాఫియా ముఠాలతో ప్రత్యక్ష సంబంధాలున్నాయంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. మదురో సమాచారం తెలిపినవారికి 50 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 430 కోట్లు) నజరానా ప్రకటించటం, ట్రంప్ సోషల్ మీడియాలో "మదురో ప్రభుత్వానికి రోజులు చెల్లిపోయాయి" అనే హెచ్చరికలు ఇవ్వడం, ఈ సంక్షోభాన్ని మరింత ఉద్రిక్తతకు నెడుతున్నాయి. ఇక మదురో ఎన్నికను గుర్తించబోమని వైట్ హౌస్ ప్రకటించటం కూడా ఈ వ్యవహారంలో రాజకీయ ఉద్దేశాలున్నాయన్న అనుమానాలకు బలం చేకూర్చుతోంది.

**అమెరికా వ్యూహంపై విమర్శలు :** అమెరికా చేస్తున్న ఈ సైనిక చర్యను అంతర్జాతీయ విశ్లేషకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇది కేవలం మాదకద్రవ్యాల వ్యాపారంపై పోరాటం కాదని, వెనుజువెలాలోని అపారమైన చమురు వనరులపై ఆధిపత్యం కోసం పన్నిన వ్యూహమని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వెనుజువెలా తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోంది. తీవ్ర రాజకీయ అస్థిరత కూడా నెలకొంది. ఈ పరిస్థితిని దుర్వినియోగం చేసుకుంటూ, ఆ దేశంపై పరోక్ష ఆధిపత్యాన్ని సాధించాలన్నదే అమెరికా అసలైన ఉద్దేశమని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రపంచ దేశాల ఆందోళన :** ట్రంప్ ప్రోత్సహిస్తున్న గన్బోట్ డిప్లమసీ (ఆయుధ బలంతో బెదిరించడం) ఈసారి క్షేత్రస్థాయిలో సైన్యాన్ని మోహరించడంలో కనిపించడంతో, ప్రపంచ దేశాలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యుద్ధ వాతావరణం ఏర్పడకుండా అమెరికా సంయమనంతో వ్యవహరించాలి అని పలు దేశాలు సూచిస్తున్నాయి. ఈ ఉద్రిక్తతలు కొనసాగితే, కరేబియన్ ప్రాంతం తీవ్రమైన భౌగోళిక మరియు రాజకీయ పరిణామాలను ఎదుర్కొనే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ శాంతికి ప్రమాదం వాటిల్లేలా చేస్తున్న ఈ చర్యలను ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు కూడా పర్యవేక్షిస్తున్నాయి

# మా ఆయుధాలతోనే రష్యాపై దాడి

## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ



కీవ్: రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉపయోగిస్తున్న ఆయుధాల్లో 60 శాతం తమ దేశంలోనే ఉత్పత్తి చేస్తున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పేర్కొన్నారు. ఇతర దేశాల నుంచి ఆయుధాలను దిగుమతి చేసుకుంటున్నప్పటికీ.. స్వదేశీ ఉత్పత్తులపైనా దృష్టి పెట్టామన్నారు. ఓ వైపు సంఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ కీవ్ బలమైన, అత్యాధునిక ఆయుధాలను తయారు చేసే స్థాయికి ఎదగడం గర్వకారణమన్నారు. అయితే తాము సాధించాల్సిన లక్ష్యాలు ఇంకా ఉన్నాయన్నారు. ప్రస్తుతం గగనతల రక్షణ వ్యవస్థల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర దీర్ఘశ్రేణి ఆయుధాలు, క్షిపణుల కోసం మిత్ర దేశాలతో త్వరలో చర్చలు జరపనున్నట్లు పేర్కొన్నారు. రష్యా దాడులను తీవ్రతరం చేస్తున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు ఉక్రెయిన్ తన దేశీయ రక్షణ పరిశ్రమలను గణనీయంగా విస్తరించినట్లు కీవ్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగానే ఇటీవల గగనతల రక్షణ వ్యవస్థలతో పాటు రెండు కొత్త బాలిస్టిక్ క్షిపణులను అభివృద్ధి చేసినట్లు తెలిపాయి. విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు.. 2025 బడ్జెట్లో భారీ కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది.

**ఉగ్రరాజధానిలో ఎప్పటికీ కాలు పెట్టను :** చైనా పర్యటన అనంతరం రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ.. యుద్ధం ముగింపుపై చర్చలు జరపడానికి మాస్కోకు రావాలని జెలెన్స్కీని ఆహ్వానించారు. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు స్పందిస్తూ.. తమ పౌరుల ప్రాణాలను పొట్టనబెట్టుకున్న ఆ ఉగ్రరాజధానిలో తాను ఎన్నటికీ కాలు మోపనని స్పష్టం చేశారు. చర్చలను మరింత ఆలస్యం చేయడానికే పుతిన్ ఇలాంటి రాజకీయ యుక్తులు పన్నుతున్నారని.. అమెరికాతోనూ ఆటలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధం ముగింపు కోసం ఓ నిర్ణయం తీసుకోవాలనే ఆలోచన పుతిన్కు ఉంటే.. ఆయనే కీవ్కు రావాలని ఆహ్వానించారు.

**ఉక్రెయిన్పై మళ్లీ విరుచుకుపడిన రష్యా :** ఓ వైపు శాంతి ఒప్పందం దిశగా చర్చలు జరుపుతున్నప్పటికీ.. రష్యా ఉక్రెయిన్పై దాడులు కొనసాగిస్తూనే ఉంది.

ఆదివారం కీవ్లోని పలు ప్రాంతాలపై చేసిన దాడుల్లో ఓ శిశువు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దేశ రాజధానిలోని ఉక్రెయిన్ ప్రధాన పరిపాలనా భవనంపైనా రష్యా డ్రోన్లు ప్రయోగించడంతో కొంత భాగం ధ్వంసమైనట్లు సైనిక పరిపాలన అధిపతి తైమూర్ ట్కాచెంకో తెలిపారు.

# విశాఖలో మహిళల ప్రపంచ కప్

**● తొలి మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా మంత్రి లోకేశ్**
**● మీడియాకు వెల్లడించిన ఏసీఏ ప్రధాన కార్యదర్శి సానా సతీశ్**



విశాఖపట్నం: మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 మ్యాచ్లకు విశాఖ ఆతిథ్యమివ్వనుంది. ఈ నేపథ్యంలో ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో మహిళల ప్రపంచకప్ ట్రోఫీని ఏసీఏ ప్రధాన కార్యదర్శి సానా సతీశ్, ఏసీఏ సభ్యులు ఆవిష్కరించారు. ఈ టోర్నీలో ఐదు మ్యాచ్లు విశాఖలో జరగనున్నట్లు సానా సతీశ్ తెలిపారు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మహిళా క్రికెటర్లు విశాఖకు వస్తున్నట్లు చెప్పారు. తొలి మ్యాచ్కు మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రంలో మహిళా క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆలోచనతో మంత్రి లోకేశ్ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. క్రికెట్తోపాటు ఇతర క్రీడల్లోనూ మహిళలను ప్రోత్సహిస్తామన్నారు.

# ట్రంప్ సుంకాలపై స్పందించే ధైర్యముందా?

**● అమెరికా కాటన్ దిగుమతులపై ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఎందుకు? ● ప్రతికూల పరిణామాలు స్థానిక రైతులు ఎదుర్కొనే అవకాశం ● అమెరికా రైతులను సంపన్నులు చేసేలా ప్రధాని చర్యలు ● ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు భారత్ గట్టి జవాబివ్వాలి ● ప్రధాని మోడీకి మాజీ సిఎం కేజ్రీవాల్ సవాల్**



న్యూఢిల్లీ: భారత్ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు భారత్ గట్టి జవాబివ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ట్రంప్ 50 శాతం సుంకాలకు ప్రతిగా అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకాలు విధించడం ద్వారా ప్రధాని తన ధైర్యం చాటుకోవాలని అన్నారు.'ప్రధాని మంత్రి కాస్త ధైర్యం చూపించాలని మేము కోరుతున్నాం. యావద్దేశం మీకు బాసటగా నిలుస్తుంది. ఇండియా ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. మీరు అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. దేశం ఇందుకు సిద్ధంగా ఉంది. మీరు సుంకం విధిస్తే చాలు. అప్పుడు ట్రంప్ దిగివస్తారో లేదో చూడండి' అని కేజ్రీవాల్ ఆదివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

**కాటన్పై నిర్ణయం తప్పు :** అమెరికా కాటన్ దిగుమతులపై 2025 డిసెంబర్ 31 వరకూ 11 శాతం ఎక్సైజ్ డ్యూటీని మినహాయిస్తూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టారు. ఈ చర్యతో స్థానిక రైతులు ప్రతికూల పరిణామాలు ఎదుర్కొంటారని, అమెరికా రైతులను సంపన్నులు అవుతారని అన్నారు. అమెరికా కాటన్ ఇక్కడకు వస్తే ఇక్కడి రైతులకు మార్కెట్లో రూ.900 కంటే తక్కువ వస్తుందని, అమెరికాలో రైతుల సంపన్నులు అవుతారని, గుజరాత్ రైతులు పేదలుగా మారుతారని అన్నారు. అక్టోబర్-నవంబర్ పంట సీజన్లో సరైన రేటుకు రైతులు మార్కెట్లో తమ ఉత్పత్తులను అమ్ముకోలేరని అన్నారు. రుణభారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. కాటన్పై 100 శాతం టారిఫ్ విధించాలని, అప్పుడు ట్రంప్ దిగివస్తారని అన్నారు. ట్రంప్ను పిరికివాడని కూడా కేజ్రీవాల్ అభివర్ణించారు. అమెరికా కాటన్ దిగుమతులపై తిరిగి 11 శాతం డ్యూటీ విధించాలని డిమాండ్ చేసారు. దీనికి తోడు మన రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, రైతులకు ఆర్థిక సాయం అందించాలని అన్నారు. అమెరికా సుంకాల ప్రభావం వ్యవసాయ రంగంపైనే కాకుండా ఇండియాలోని డైమండ్ వర్కర్లపైన కూడా ఉంటుందన్నారు.

# జైల్లో లైబ్రరీ క్లర్క్‌గా ప్రజ్వల్ రేవణ్ణ



బెంగళూరు: ఇంట్లో పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు యావజ్జీవ శిక్ష పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరప్పన అగ్రహార జైలులో ఉన్న ఆయనకు.. లైబ్రరీ క్లర్క్ గా పనిని కేటాయించినట్లు జైలు అధికారులు పేర్కొన్నారు. తోటి ఖైదీలకు పుస్తకాలు జారీ చేయడం, వాటికి సంబంధించిన వివరాల రికార్డులను నిర్వహించడం వంటి బాధ్యతలు అప్పగించారు. ప్రతి పని దినానికి రూ.522 జీతంగా ప్రజ్వల్కు అందిస్తామని అధికారులు.

# జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా రాజీనామా



**హిరోషిమా : జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా**

చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జులైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో ఇషిబా నుంచి ఈ ప్రకటన వెలువడింది. గతేడాది ఫుమియో కిషిద రాజీనామా తర్వాత అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన షిగెరు ఇషిబా.. అక్టోబర్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ జులైలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్ ఎగువ సభలో అధికార సంకీర్ణ ప్రభుత్వం మెజార్టీని సాధించలేకపోయింది.

అంతకుముందు దిగువ సభలోనూ మెజార్టీ కోల్పోయింది. దీంతో స్వపక్ష సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది.

దీనికి ఆమోదం పొందితే ప్రధానిపై వర్చువల్ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వహించిన ఇషిబా .. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకునేందుకుగాను ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.



"నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇవ్వగలను."
సుభాష్ చంద్రబోస్



"విప్లవం మానవజాతి అసంప్రదాయ హక్కు."
భగత్ సింగ్



"నేను నా జాన్సీని అప్పగించను."
రాణి లక్ష్మీబాయి

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి తీవ్రంగా ఖండిస్తున్నాం

● వైద్య విద్యను సామాన్యులకు దూరం చేసే ప్రయత్నం ● అధికార పార్టీ అవినీతి, దోపిడీ కోసమే వైద్య కాలేజీల ప్రయివేటీకరణ
●రాష్ట్రంలో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ● 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి శ్రేణుల పోరాటం - ఆర్డీఓలకు వినతి పత్రాలు
●శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : అవినీతి, దోపిడీ కోసం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తోందని... శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇలా ప్రయివేటు పరం చేయడం లేదని తేల్చి చెప్పారు. పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేస్తూ వారి ఉసురుపోసుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు రైతులకు బస్తా యూరియా ఇవ్వడం కూడా చేతకాని ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే... కేసులు పెడతామంటూ బెదిరిస్తున్న చంద్రబాబు వైఖరిని బొత్స తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈనెల 9న తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన చేపడతామన్నారు. ప్రభుత్వ రంగంలో వైద్య విద్యాలయాన్ని ఏ రాష్ట్రంలో ఇలా ప్రయివేటు పరం చేసిన దాఖలాలు లేవు. ఇప్పటికే ప్రారంభమైన వాటిని ప్రయివేటు పరం చేయాలనుకోవడం దుర్మార్గం. మరోవైపు రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు బెదిరిస్తున్నారు. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడేది లేదు చంద్రబాబూ? వాస్తవాలు మీకు కనిపించడం లేదా? మీరు మీ పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోండి. బాధ్యతగల ముఖ్యమంత్రిగా యూరియా కొరత ఎందుకు వచ్చిందో తెలుసుకోండి. బ్లాక్ మార్కెట్ కు యూరియా పోతుందా? గతేడాది కంటే వినియోగం పెరిగిందా ? ఇవేవీ సమీక్షించుకోకుండా యూరియా కొరత ఉందని ప్రశ్నిస్తే చర్యలు తీసుకుంటారా? ఆంధ్రప్రదేశ్ లో ముమ్మాటికీ యూరియా కొరత ఉంది. దీనికి కారణం ప్రభుత్వ విధానాలు, అవినీతి మాత్రమే. ఫలితంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. కావాలంటే రండి క్షేత్రస్థాయిలో పరిశీలిద్దాం. ఏసీ రూముల్లో కూర్చుని ప్రకటనలు ఇవ్వడం సరికాదు. సమస్యను పరిష్కారించాల్సింది పోయి ఎదురుదాడి ఎన్నాళ్లు చేయగలరు. మా ప్రభుత్వ హయాంలో ఒక్కసారి కూడా యూరియా కొరత రాలేదు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ అసమర్థత మాత్రమే.ప్రజాసమస్యలపై మాట్లాడితే మంత్రులు అత్యంత దిగజారి మాట్లాడుతున్నారు. యూరియా కోసం రైతులు క్యూలో నిల్చుంటే... భోజనాలకు వెళ్ళే బఫేలో నిల్చోమా అని వ్యవసాయశాఖ మంత్రి మాట్లాడుతున్నారు. మీ మాటలకు ప్రజలే సమాధానం చెప్తారు. కానీ అంతకంటే ముందు మీరు రైతుల సమస్యలకు పరిష్కారం చూపించండి. అది మీ బాధ్యత. రైతులకు భరోసా ఇవ్వాల్సింది పోయి తిరిగి ఎదురు దాడి చేయడం ఏ రకంగా సమంజసం. ప్రశ్నిస్తే జైల్లో పెడతామంటారా ? ఇలాంటి మాటలతో ఎంత కాలం కాలం గడుపుతారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉంటామనే విషయాన్ని గుర్తుంచుకోండి. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా ? మరి ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎందుకు ఈ సమస్య వస్తోంది? మరి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న భారతీయ జనతా పార్టీ భాగస్వామ్యంతో ఉన్న కూటమి ప్రభుత్వమే కద, మరి ఇక్కడ ప్రజలు ఏం పాపం చేశారు ? మీ అంతర్గత రాజకీయాలకు, మీకు ఓటేసిన పాపానికి మా రైతులను ఇబ్బంది పెడ్తారు.

**రుషికొండ భవనాలు వాడకపోతేని చేతకాని ప్రభుత్వం :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రుషికొండ టూరిజం బిల్డింగ్స్ పరిశీలిస్తూ.. సీలింగ్ ఊడిపోయిందంటూ మీడియాకు చూపించారు. అది ఊడిపోయిందా? , ఊడగొట్టారో ? నిజంగా ఊడిపోయి ఉంటే నాసిరకం నిర్మాణం చేసినట్లే లెక్క. అదే నిజమైతే సదరు కాంట్రాక్టరుకు మీ ప్రభుత్వ హయాంలోనే బిల్లులు చెల్లించారు, వారిపై చర్యలు తీసుకోండి. ఈ భవనాన్ని ఏం చేయాలో తేల్చుకోలేకపోతున్నారు. పెద్ద ఎత్తున కరెంటు బిల్లులు చెల్లిస్తున్నామని పత్రికల్లో రాయిస్తున్నారు. మీ హయాంలో ఇప్పటికే విశాఖలో లూలూ వంటి గ్రూపులకు భూపందేరం చేస్తున్నారు. రుషికొండ పర్యాటకశాఖ పవనాలను ప్రభుత్వ భవనాల కింద వాడుకోవాలన్నదే మా విధానం. అలా కాకుండా రెవెన్యూ పోతుంది, నిర్వహణా వ్యయం అవుతుందన్నప్పుడు ఎలా ఉపయోగించుకోవాలో మీకు చేతకాకపోతే... వాటిని బహిరంగ వేలం వేయడం ద్వారా... అవసరమైన వాళ్ళ ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఏడాదికి రూ.25 కోట్లు నుంచి రూ.50 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వాటిని వినియోగించుకుంటారు. అది మీకు చేతగాదు మీ పార్టీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడతారు.

**రుషికొండ భవనాలపై అశోక్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం :** రుషికొండ భవనాలను మెంటల్ ఆసుపత్రి చేయాలని అశోక్ గజపతిరాజు గారు మాట్లాడారు. గౌరవప్రదమైన గవర్నర్ పదవిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడ్డం ద్వారా తన మానసిక స్థితిని బయటపెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వ మానసిక స్థితి సరిగా లేని ఎలాంటి వ్యక్తులకు గవర్నర్ పదవి కట్టబెట్టిందో అర్థం అవుతుంది. అసలు అశోక్ గజపతిరాజుగారే ముందు మెంటల్ ఆసుపత్రిలో పెట్టాలి. గౌరవప్రదమైన గవర్నర్ పదవిలో ఉండి కూడా.. హుందాతనం లేకుండా, రాజకీయ దుర్బుద్ధితో, రాజకీయ కోణంలో మాట్లాడిన అలాంటి వ్యక్తిని మెంటల్ ఆసుపత్రిలో పెట్టాలి. రాచరికపు పోకడలు, అహంకారం అదే ఆయన ఆలోచనా ధోరణి.

**స్టీల్ ప్లాంట్ పై మా పోరాటం ఆగదు - మీ బెదిరింపులకు లొంగేది లేదు :** విశాఖ స్టీల్ ప్లాంట్ పై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎవరు పోరాటం చేయమన్నారని అడుగుతారా ? విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదానికి మీరు తూట్లు పొడుస్తున్న నేపధ్యంలో.. స్టీల్ ప్లాంట్ ని కాపాడుకోవడానికి మరో మార్గం లేక పోరాటం చేస్తున్నాం. కేంద్రంలో మీరు భాగస్వామిగా ఉన్న బీజేపీతో పార్లమెంట్ లో విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ లేదు అని ప్రకటన ఇప్పించండి చంద్రబాబూ, మీకు జేజేలు కొట్టి పోరాటం ఆపేస్తాం. స్టీల్ ప్లాంట్ కాపాడుకోవడం మినహా మాకు మరే ఇంట్రెస్ట్ లేదు. మీ బెదిరింపులకు లొంగేది లేదు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు, శాసనమండలి సభ్యులు కుంభ రవిబాబు , మాజీ శాసన సభ్యులు అజంగి జోగారావు పాల్గొన్నారు.

## తిరుమలలో చంద్రగ్రహణం సందర్భంగా శ్రీవారి ఆలయ ద్వారాలు మూసివేత

● సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం 3 గంటల తర్వాత భక్తులకు దర్శనం

●తిరుమల, మేజర్ న్యూస్ సెప్టెంబర్ 07



చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వారాలను టీటీడీ మూసి వేసింది.సాంప్రదాయ బద్ధంగా మూసివేసినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. రాత్రి 9.50 గంటల నుండి సోమవారం తెల్లవారుజామున 1.31 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు మీడియాతో మాట్లాడుతూ, చంద్రగ్రహణం కారణంగా ఆలయ ద్వారాలు సంప్రదాయబద్ధంగా మూసివేసి, సోమవారం ఉదయం శుద్ధి, పుణ్యాహవచనం తదితర కార్యక్రమాలు పూర్తి చేసిన ఉదయం 3 గంటలకు మళ్లీ శ్రీవారి ఆలయ ద్వారాలు తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు.అదనపు ఈఓ సి హెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులందరికీ నిర్దేశిత సమయానికి అనుగుణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం ఏర్పాట్లు దర్శనం కల్పించడం జరిగింది అని తెలిపారు.చంద్రగ్రహణం కారణంగా అన్నప్రసాద కాంప్లెక్స్, వకుళమాత, పిఏసి-%2, వైకుంఠం వంటశాలలు మూసి వేసినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాద విభాగం భక్తుల కొరకు 50 వేల పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేసిందన్నారు. అన్నప్రసాద వితరణ సోమవారం ఉదయం 8 గంటల నుండి పునఃప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ అర్చకులు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అన్నప్రసాదండిప్యూటీ ఈఓ రాజేంద్ర, విజి. సురేంద్ర, ఇతరులు పాల్గొన్నారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్ :**టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు తిరుపతికి చెందిన తిరుపతి తిరుమల హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి నాగార్జున నాయుడు ఆదివారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి ఈ మేరకు దాత చెక్కును అందజేశారు.

# వైసీపీ మారీచులను తరిమి కొట్టాలి

● జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చక దగా చేశాడు ● సూపర్ సిక్స్‌తో చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు
● ప్రజలు ఇది మంచి ప్రభుత్వమని మెచ్చుకుంటున్నారు ● ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రభుత్వంపై బురద జల్లుతున్న వైసీపీ మారీచులను తరిమి కొట్టాలని ఏపీ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో నూకసాని బాలాజీ మాట్లాడారు.రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన ఈ 15 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చారు. ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశారు. జగన్ రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల పైచిలుకు అప్పుల్లో ముంచి వెళ్లాడు. చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఆ అప్పులను తీరుస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ముందుకు సాగుతోంది. అయితే వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేపట్టారు. ప్రజలను మభ్యపెడుతూ గత ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టినా బుద్ధిలేకుండా మాట్లాడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము, ధైర్యంలేక విష ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అద్భుతంగా అమలు చేస్తోంది. రాష్ట్ర ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారు. 1984లో ఎన్టీఆర్ పెన్షన్ లను ప్రారంభించారు. 2014-19లో రూ.200లు ఉన్న పెన్షన్ ను చంద్రబాబు 2,000లకు పెంచారు. జగన్ రెడ్డి పెన్షన్లు రూ.3వేలు పెంచుతామని చెప్పి ఏడాదికి 250 చొప్పున పెంచుతూ ఐదేళ్లపాటు మోసగించాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు 3 వేల నుంచి 4 వేలకు పెన్షన్లు పెంచారు. 67 లక్షల మందికి పైగా పెన్షన్లు ఇస్తూ రికార్డు సృష్టించారు. దివ్యాంగులకు 3 వేల నుంచి 6 వేలకు పెన్షన్లు పెంచారు. కిడ్నీ వ్యాధిగ్రస్థులకు, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు కూడా పెన్షన్లను పెంచారు. దేశ చరిత్రలోనే అత్యధిక పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల మన్ననలు పొందుతోంది. అలాగే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారు. కేవలం15 నెలల కాలంలోనే 10.5లక్షల కోట్ల పెట్టుబడులతో 9 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మంత్రి లోకేష్ 16,347 డిఎస్సీ పోస్టులతో నిరుద్యోగులకు ఇచ్చిన మాట నెరవేర్చారు.పోలీసు శాఖలో 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశారు.

వైసీపీ పాలనలో పీరియాడిక్ లేబర్ సర్వే నివేదిక ప్రకారం 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. వైసీపీ హయాంలో ఉద్యోగాలు లేక 4 వేల వంద మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంది. అందుకే నిరుద్యోగులు షబాష్ అంటున్నారు. ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. జగన్ అన్నదాతలకు ఇస్తానన్న పెట్టుబడి సాయం ఇవ్వకుండా మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20 వేలు ఇస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 14వేలు కాగా.. కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 6వేలు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 46,85,836 మంది రైతులను అర్హులుగా గుర్తించి కూటమి ప్రభుత్వం రూ.2,342.92 కోట్లు, కేంద్రం పీఎం కిసాన్ కింద రూ.831.51 కోట్లు.. కలిపి మొత్తం తొలి విడతగా రూ.3,174.43 జమ చేసింది. తొలి విడతగా కేంద్రం వాటా 2వేలు, రాష్ట్ర వాటా 5 వేలు కలుపుకొని 7 వేలు ఆగస్టు 2 రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి వెళ్లినా చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిన పెడుతూ.. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ అండగా ఉన్నారు. వైసీపీ రైతులకు ఇస్తానన్న డబ్బులు ఇవ్వకుండా వారిని నట్టేట ముంచింది. వైసీపీ ప్రభుత్వం ఎంతమంది పిల్లలుంటు అంతమందికి అమ్మఒడి కింద డబ్బులు ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చి మోసగించింది. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కింద ఎతమంది పిల్లలుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ. 15 వేలు చొప్పున వర్తింపజేస్తూ నగదు జమ చేసింది. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.8,745 కోట్లు కూటమి ప్రభుత్వం జమ చేసింది. గతం కన్నా 25 లక్షల మంది అదనంగా లబ్ది పొందుతున్నారు. ఈ మొత్తం గత ప్రభుత్వం కంటే రూ.3,205 కోట్లు అదనంగా ఖర్చు చేశారు. నిరుపేద తల్లిదండ్రులు తమ జీవితాల్లో వెలుగులు నింపారని ఆనందపడుతున్నారు. అలాగే దీపం పథకాన్ని గత ఏడాది నవంబర్ 1న దీపావళి సందర్భంగా అమలు చేస్తూ, ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అమలు చేస్తున్నారు. మొదటి విడతగా గత మార్చి 31 నాటికి 93 లక్షల 3 వేల మందికి సిలెండర్లు అందజేశారు. రెండవ విడతగా ఏప్రిల్ నుంచి జులై 31 మధ్య 93.46 లక్షల సిలెండర్లు కూటమి ప్రభుత్వం అందజేసింది. ఇందుకుగాను రూ. 747 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇంకా గ్యాస్ కంపెనీల వద్ద రూ.35 కోట్లు ఉన్నాయి. ఆగస్టు 1 నుంచి 3వ విడత సిలెండర్ల పంపిణీ కూడా ప్రారంభమైంది.



చంద్రబాబు మహిళలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్టు 15న ప్రారంభించి మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేశారు. మొదటి రోజే 8 లక్షల మంది మహిళలు ప్రయాణం చేశారు. ఇప్పటివరకు కోటి మందికి పైగా మహిళలు దీన్ని వినియోగించుకున్నారు. ఇందుకోసం ఇప్పటివరకు ప్రభుత్వం రూ. 95 కోట్లు ఖర్చు చేసింది. ఈ పథకంతో ప్రభుత్వానికి ఏటా రూ. 2 వేల కోట్ల భారం పడుతున్నా.. చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాన్ని అమలు చేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రతి మహిళకు నెలకు రూ. 2 వేల నుంచి రూ.3 వేల వరకు ఆదా అవుతోంది. దీంతో వారు ఆనందపడుతున్నారు. రానున్న రోజుల్లో కూడా ఉచిత బస్సు ప్రయాణం చేసే మహిళలకు స్మార్ట్ కార్డు జారీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. స్త్రీ శక్తి పథకం కింద 8,458 బస్సులను కేటాయించారు. జగన్ హయాంలో ఆర్టీసీ ఛార్జీలను పెంచి దోపిడీ చేశారు. ఆడబిడ్డకు అండగా నిలిచేందుకు తెచ్చిన పెళ్లి కానుక కూడా జగన్ రెడ్డి రద్దు చేశాడు. అలాగే 10 వేల కోట్ల పొదుపు నగదు, రూ.2,100 కోట్ల అభయ హస్తం నిధులను జగన్ రెడ్డి దోచేశారు. డ్వాక్రా వ్యవస్థను నిర్వీర్యం చేశారు. అంతేకాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు అమలు చేస్తున్న పథకాలను కూడా నిలిపివేశారు. అన్ని వర్గాలకు ద్రోహం చేశాడు. బటన్ నొక్కుతూ ప్రజలను మోసం చేశాడు. ఈ మోసాన్ని ప్రజలు గ్రహించి 2014 ఎన్నికల్లో 11 సీట్లతో ఇంటికి పంపారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలతోపాటు పీ4 కింద గ్రామాల్లో నిరుపేద కుటుంబాల్ని గుర్తించి వారిని ఆదుకునేందుకు మార్గదర్శులను ఎంపికచేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. అనంతపురంలో ఈ నెల 10 వ తేదిన "సూపర్ సిక్స్-సూపర్ సక్సెస్" పేరుతో భారీ బహిరంగ సభ జరగనుంది. ప్రజలు వాస్తవాలు గ్రహించి వైసీపీ విష ప్రచారాల్ని నమ్మొద్దని, కూటమి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. వైసీపీ మారీచులను తరిమి కొట్టాలని నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు.

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ అంబిక

● సభ విజయవంతం చేసేందుకు అన్ని వర్గాలు కలిసి రావాలని పిలుపు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ :ఈరోజు అనంతపురం జిఎంఆర్ గ్రౌండ్ నందు జరగబోయే "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" విజయోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. సత్యసాయి నుంచి వచ్చే బస్సుల నిలుపు స్థలాలు, రోడ్లు, క్యూ లైన్లు, స్టేజ్, క్లీనింగ్ తదితర అన్ని ఏర్పాట్లు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్రంగా జరుగుతున్నాయా అన్నది పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీఐఐసి చైర్మన్ రామరాజు, గోపాలపురం ఎమ్మెల్యే వెంకటరాజు, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, అనంతపురం సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు ఘనవిజయం చేయాలని ఆకాంక్షించారు.

# దసరా కానుకగా డీఏ మంజూరు చేయండి

● ఉద్యోగుల సమస్యల పరిష్కారం వైపు ప్రభుత్వం అడుగులు వేయాలి ● పీఆర్సీ కమిషనర్ నియామకం పెండింగ్ బిల్లులపై చర్యలు తీసుకోండి ● ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు నిర్మాణాత్మక సహకారం అందిస్తున్నారని.. గత ప్రభుత్వం ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిందని, అయితే కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు దసరా కానుకగా డీఏ మంజూరు చేయాలని ఏపీ ఎన్జీజీవో అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు.తిరుపతి పర్యటన నేపథ్యంలో ఆదివారం తిరుపతి ఎన్జీవో హోమ్లో విద్యాసాగర్ మీడియా సమావేశం నిర్వహించారు .మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ఆర్నెల్లకోసారి ఇవ్వాల్సిన డీఏ మంజూరు కావడం లేదని.. ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులు తమకు రావాల్సిన బకాయిల విషయంలోగానీ అపరిష్కృతంగా ఉన్న సమస్యలనుగానీ పరిష్కరించాలని వత్తిడి చేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదేమో అన్న ఆందోళనలో ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. 25 నెలలు గడుస్తున్నా వేతన సవరణ కమిషన్ వేయకపోవడంపై ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం జరిగేలా తక్షణమే కొత్త కమిషనర్ నియామకం చేపట్టాలన్నారు. గత మూడునాలుగేళ్లుగా సంపాదించిన సెలవు మొత్తాలు, డీఏ బకాయిలు, పీఆర్సీ బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటికి త్వరితగతిన ఆర్థిక ఆమోదం తెలపాలని కోరారు. రూ. 30 వేల కోట్ల బకాయిల విషయంలోనూ చర్యలు తీసుకోవాలన్నారు. అందరి వైపూ వెళ్తున్న ప్రభుత్వ జగన్నాథ రథచక్రాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లవైపు వెళ్లడం లేదనే భావన నెలకొందన్నారు. అందువల్ల ప్రభుత్వ జగన్నాథ రథచక్రాలు ఉద్యోగుల పీఆర్సీ వైపు, డి ఏ వైపు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వైపు, హామీల అమలువైపు వెళ్లాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఫోరంను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలతో పాటు ఆర్థికేతర సమస్యలూ పెండింగ్లో ఉన్నాయని.. ఒక్క బకాయిలు, కేసులు, ఒకటో తేదీన జీతాలు విషయంలో తప్పితే మరే సమస్యపైనా దృష్టిపెట్టడం లేదనే బాధ ఉద్యోగుల్లో ఉందన్నారు. రూ. 30 వేల కోట్ల బకాయిలకు సంబంధించి ఒక రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి అందరికంటే మాకు బాగా తెలుసు.. వీటిని గమనిస్తూనే ముందుకెళ్లున్నాం.. ఎంతో అనుభవం ఉన్న గౌరవ ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలపై దృష్టిపెట్టాలని కోరుతున్నం.పి.ఆర్.సి కమిషనర్ పునర్నియామకంలో ఆలస్యం, పి.ఆర్.సి నివేదిక తుదీకరణలో జాప్యం దృష్ట్యా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తాత్కాలిక ఉపశమన భత్యం మంజూరు చేయవలసిందిగా కోరుకుంటున్నామన్నారు. వీటితోపాటుగా రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ మొత్తాలు మొదలైనవి తక్షణమే విడుదల చేసి, వారికీ రిటైర్మెంట్ అనంతరం అవసరాలు తీర్చుకునేలా ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ విషయంలో2023లో ప్రభుత్వం జూన్ 2014 పునియమించబడిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని నిర్ణయం తీసుకుని దాదాపు 3000 మందిని రెగ్యులరైజ్ చేసింది. మిగిలిన వారిని రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరడం జరిగిందని తెలిపారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు ఏపీ ఎన్జీవో రాష్ట్ర సంఘం డిమాండ్ మేరకు ప్రభుత్వం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిరహించడం జరిగిందన్నారు పెన్షనర్లకు సంబంధించి 70 నుండి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పెన్షనర్లు/ఫ్యామిలీ పెన్షనర్లకు బేసిక్ పెన్షన్పై 10%, 75 నుండి 80 సంవత్సరాల మధ్య వయస్సు వారికి 15% అదనపు పెన్షన్ గతంలో ఇవ్వబడేదన్నారు. 11వ పి.ఆర్.సి అమలు తర్వాత రద్దు అయిన ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచారు.అదే విధంగా పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ మరియు గురుకుల సొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకూ ఈ సౌకర్యాన్ని కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. వీటితో పాటుగా ఇతర ప్రధాన సమస్యలైన 1-9-2004 లోపు పోస్టింగ్ పొందిన ఉద్యోగులకు ఓపిఎస్ అమలు, హెచ్ ఓ డీలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇంటి స్థలాలు, ఏపీ జి ఎల్ ఐ పాలసీలకు బోనస్ ప్రకటన, ఈహెచ్ఎస్ స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహణ, రీయంబర్స్మెంట్ రెండు లక్షల నుంచి 5 లక్షల పెంపు, బిల్లుల మంజూరులో ఆలస్యాన్ని సవరించటం, ఒప్పంద ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు, రెండు సంవత్సరాల ఉద్యోగ కాలం పూర్తి చేసిన గ్రామ వార్డు సచివాలయు ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. చిత్తూరు జిల్లా అడహాక్ కమిటీ ఏర్పాటు: తిరుపతి జిల్లాలోని ఏపీ ఎన్జి జి వో సమావేశంలో.

**తిరుపతి జిల్లా అడహాక్ కమిటీ ఏకగ్రీవం గా ఎన్నికైంది:**

ఛైర్మెన్ గా యస్ సురేష్ బాబు, కోకన్వీనర్ గా సి రఘు
కోశాధికారి గా వి.లలిత కుమార్లికమిటీ సభ్యులుగా
చెంచు రత్నం పణింద్ర జనార్దనయ్య ఉపాధ్యక్షులు గా శవణ్ కుమార్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. జగదీశ్వరరావు,,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్,కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు యం పెంచల్ రావు, జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ. తిరుపతి తాలూకా అధ్యక్షులు యస్ సురేష్ బాబు, కార్యదర్శి బాలాజీ మరియు జిల్లా నాయకులు అన్ని తాలూకా కార్వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖలో పిడుగు పడి పేలిన పెట్రో ట్యాంక్

● ఈఐపిఎల్ ఎనర్జీ కంపెనీ పెట్రోలియం ట్యాంక్ ఫామ్‌లో భారీ అగ్నిప్రమాదం
●ఒక్కసారిగా చెలరేగిన మంటలు - భయాందోళనలలో స్థానికులు



విశాఖపట్నం సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖపట్నం నగరం మరోసారి ఆందోళనకు గురైంది. శనివారం సాయంత్రం విశాఖలోని హెచ్ పిసిఎల్ పరిధిలో ఉన్న ఈఐపిఎల్ ఎనర్జీ కంపెనీ పెట్రోలియం ట్యాంక్ ఫామ్లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదానికి కారణం ఆకాశంలో ఉరుములతో కురిసిన వర్షంలో పిడుగు నేరుగా పెట్రోలియం ట్యాంక్పై పడటమే అని ప్రాథమిక సమాచారం. ఆ క్షణం నుంచి మంటలు ఒక్కసారిగా చెలరేగి ఆ ప్రాంతాన్ని ఆవరించాయి. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు.ప్రమాదానికి గురైన కంపెనీ పిఒఎల్ , పెట్రోకెమికల్స్ కోసం పెద్ద మొత్తంలో నిల్వ ఉంచేది. ట్యాంక్లో నిల్వ ఉన్న ముడి పెట్రోలియం పదార్థాలు మంటలను మరింత విస్తరించాయి. దాంతో మంటల తీవ్రత ఒక్కసారిగా పెరిగి ఎగిసిపడింది. దూరం నుంచే ఎర్రటి మంటలు, దట్టమైన పొగ కమ్ముకున్న దృశ్యం కనిపించింది. చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఆ భయానక దృశ్యం చూసి గాబరా పడి సురక్షిత ప్రదేశాలకు తరలిపోయారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రత్యేక ఫైర్ టెండర్లు, ఫోమ్ యంత్రాలను వినియోగించి మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే పెట్రోలియం ఉత్పత్తులు సులభంగా మంటలను ఆర్పనివి కావడంతో అగ్నిమాపక చర్యలు కష్టతరంగా మారాయి. గంటల తరబడి శ్రమించినప్పటికీ మంటలు అదుపులోకి రావడంలో సవాళ్లు ఎదురవుతున్నాయి.అదే సమయంలో హెచ్ పిసిఎల్ , ఈఐపిఎల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు ప్రాంగణం చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. అనవసరంగా అక్కడికి ఎవరు చేరకుండా అడ్డుకున్నారు. స్థానిక ప్రజల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనలో ఇప్పటివరకు ప్రాణనష్టం జరగలేదని సమాచారం. కానీ ట్యాంక్లో ఉన్న ముడి పెట్రోలియం పదార్థాల విలువ కోట్ల రూపాయలు కావడంతో భారీ ఆర్థిక నష్టం సంభవించే అవకాశముంది. మంటల తీవ్రతను బట్టి దానిపై స్పష్టత రావాల్సి ఉంది.విశాఖలో హెచ్ పిసిఎల్ వంటి పెట్రోకెమికల్, ఆయిల్ రిఫైనరీలు, గ్యాస్ నిల్వ కేంద్రాలు ఎక్కువగా ఉండటం తెలిసిందే. ఇలాంటి సమయంలో ఒక్క పిడుగు పడటం ఎంతటి ప్రమాదాన్ని సృష్టించగలదో ఈ ఘటన మరోసారి నిరూపించింది. నిపుణులు చెబుతున్నదాని ప్రకారం, పెట్రోలియం ట్యాంకులు లైట్నింగ్ ప్రొటెక్షన్ సిస్టమ్ కలిగి ఉండటం తప్పనిసరి. కానీ ఆ సమయంలో అది సరిగా పనిచేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.

# పత్తి కొనుగోళ్ల లో తేమ శాతాన్ని నిర్ణయించిన సిసిఐ..!

●తేమ 12 మించితే పత్తి కొనుగోళ్లలో ఇబ్బందులే ●సిసిఐ నిర్ణయించిన ప్రేమ శాతం కన్నా తక్కువ ఉంటే ప్రోత్సాహకం
●మరో అందిన తర్వాత కొత్త పత్తి మార్కెట్లోకి వచ్చి అవకాశం ●రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని భావిస్తున్న సిసిఐ

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ పత్తి కొనుగోళ్లకు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వచ్చే ఏడాదికి కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. దీన్ని ప్రకారం పత్తి కొనుగోళ్లు చేయాల్సి ఉంటుందని సి సి ఐ సూచించింది. నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన పత్తికి మాత్రమే మద్దతు ధర చెల్లిస్తారు. పత్తిలో తేమ శాతం 12కి మించితే కొనుగోలు చేయలేమని సీసీఐ తేల్చి చెప్పింది. తక్కువగా ఉంటే తగిన విధంగా పత్తి రైతులను ప్రోత్సహిస్తామని సంబంధిత అధికారులు వెల్లడించారు. అంతేకాదు తమ శాతం 8 కన్నా తక్కువ ఉంటే ప్రోత్సాహకాలను కూడా ప్రకటిస్తామని సీసీఐ అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. మరో రెండు నెలల్లో కొత్త పత్తి మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈసారి పత్తి కొనుగోళ్లలో ఎక్కడ వివాదాలు లేకుండా సిసిఐ తొలి నుంచి పక్కా ప్రణాళికను రూపొందించుకోవాలని కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయితే 12 శాతం కన్నా ఎక్కువ తేమ ఉంటే కొనుగోలు చేయలేమని చెప్పిన నిబంధన కొంతవరకు రైతులకు ఇబ్బందే అని చెబుతున్నారు. గత ఏడాది రైతులు తీసి చెప్పిన విధంగా పత్తిలో తేమ శాతాన్ని కంట్రోల్ చేయడంలో సఫలీకృతులయ్యారు. దీన్నిబట్టి 12 శాతానికన్నా



ప్రేమ తక్కువగా ఉంటే ఆ రైతుకు మంచి గిట్టుబాటు ధర దక్కే అవకాశం ఉంది. అంతేకాదు పత్తిలో తేమ తో పాటు మరికొన్ని నిబంధనలను కూడా సిసిఐ కఠిన తరం చేసినట్లు చెబుతున్నారు.



## నోబెల్ శాంతి బహుమతి కోసం

# ట్రంప్ తహతహ

**ట్రంప్ శాంతి ఆలోచన స్మశానవాటిక శాంతి అంటూ విశ్వ వ్యాప్త విమర్శలు**

**యుద్ధ పిపాసి కోరిక సహేతుకంగా లేదంటున్న పలు దేశాలు**

**నోబెల్ శాంతి బహుమతి ప్రపంచవ్యాప్తంగా శాంతికి చేసిన అత్యుత్తమ కృషిని గుర్తిస్తుంది. వివాదాస్పదమైన లేదా రాజకీయీకరించబడిన అవార్డులు కొత్తవి కానప్పటికీ, అవార్డు గ్రహీతలు సాధారణంగా వివిధ రకాల శాంతి కార్యక్రమాలకు గణనీయమైన కృషి చేసిన వ్యక్తులు లేదా సమూహాలు. వాటిలో సాయుధ సంఘర్షణను తగ్గించడం, అంతర్జాతీయ సహకారాన్ని పెంచడం మరియు శాంతికి దోహదపడే మానవ హక్కుల ప్రయత్నాలు ఉన్నాయి. అణు వ్యాప్తి నిరోధక సంస్థలు మరియు అద్భుతమైన మహిళా శాంతికర్తలు స్ఫూర్తిదాయక ఉదాహరణలలో ఉన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం తను 7 యుద్ధాలను నిలువరించిన వీరుడనని, అందుకే తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున యుద్ధమే ఆరంభించేసారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి డోనాల్డ్ ట్రంప్ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేయడం అపూర్వమైన మరియు లోతైన చీకటి వ్యంగ్యం, దీనిని విస్మరించలేము. అబ్రహం ఒప్పందాలను మధ్యవర్తిత్వం చేయడంలో ట్రంప్ పాత్రను దౌత్యపరమైన పురోగతిగా ప్రశంసించారు. ఇది ఇజ్రాయెల్ మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్ మరియు మొరాకోతో సహా అనేక అరబ్ దేశాల మధ్య సంబంధాలను సాధారణీ కరించడానికి దారితీసింది. కానీ ఈ విజయం గణనీయమైన ధరను భరించింది. ఈ ఒప్పందాలు ప్రాంతీయ అస్థిరతకు కేంద్రంగా చాలా కాలంగా గుర్తించబడిన పాలస్తీనా సమస్యను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టాయి మరియు రెండు-రాష్ట్రాల పరిష్కారంపై దశాబ్దాల అంతర్జాతీయ ఏకాభిప్రాయాన్ని విస్మరించాయి.

ట్రంప్ పరిపాలన అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించేదిగా విస్తృతంగా పరిగణించబడే ఇజ్రాయెల్ విధానాలకు బహిరంగంగా మద్దతు ఇచ్చింది, అక్రమ స్థావరాల విస్తరణ మరియు పాలస్తీనా భూభాగాన్ని ప్రతిపాదితంగా స్వాధీనం చేసుకోవడంతో సహా. కొండపైన ఉన్న అనేక మంది సాయుధ ఐడిఎఫ్ సైనికులు పాలస్తీనా ప్రజలను తక్కువగా చూస్తున్నారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్లో యూదు స్థావరాలను కాపాడుతున్న ఇజ్రాయెల్ సైనికులు. డోమ్ జరాన్/షట్టర్స్టాక్గాజాలో పెరుగుతున్న మానవతా విపత్తు నేపథ్యంలో ఆయన మౌనం కూడా అంతే స్పష్టంగా ఉంది. బహుశా అత్యంత కలవరపెట్టేది పాలస్తీనియన్లను పొరుగున ఉన్న అరబ్ దేశాలకు బలవంతంగా తరలించాలనే ప్రతిపాదనలను నిశ్శబ్దంగా లేదా స్పష్టంగా ఆమోదించడం, ఇది జాతి ప్రక్షాళనను రేకెత్తిస్తుంది మరియు న్యాయం, గౌరవం మరియు అంతర్జాతీయ చట్ట సూత్రాలను ప్రాథమికంగా దెబ్బతీస్తుంది.

అదనంగా, ఇరానియన్ పౌర, సైనిక మరియు అణు మౌలిక సదుపాయాలపై దాడులకు ఆయన అధికారం ఇవ్వడంతో సహా, ఈ ప్రాంతం అంతటా ఇజ్రాయెల్ సైనిక ప్రచారాలకు ట్రంప్ బేషరతుగా మద్దతు ఇస్తున్నారు. ఈ దాడులకు స్పష్టమైన చట్టపరమైన ఆధారం లేదు, ప్రాంతీయ అస్థిరతకు మరింత దోహదపడింది మరియు టెహ్రాన్ ప్రకారం, వెయ్యి మందికి పైగా పౌరులు మరణించారు. అంతర్జాతీయ నిబంధనల పట్ల ఆయన విస్తృత నిర్లక్ష్యం దశాబ్దాలుగా కొనసాగుతున్న రెండవ ప్రపంచ యుద్ధానంతర దౌత్య క్రమాన్ని దెబ్బతీసింది మరియు నిరంతర మరియు విస్తరించిన సంఘర్షణ ప్రమాదాన్ని పెంచింది. ఈ నేపథ్యంలో, నోబెల్ శాంతి బహుమతి కోసం ట్రంప్ను తీవ్రంగా పరిగణించడం దాని ప్రకటించిన లక్ష్యంతో ప్రాథమికంగా విరుద్ధంగా ఉంది: సంఘర్షణను తగ్గించే ప్రయత్నాలను గౌరవించడం, మానవ హక్కులను నిలబెట్టడం మరియు శాశ్వత శాంతిని ప్రోత్సహించడం. ట్రంప్ పదవీకాలం నుండి ఉద్భవించిన స్వల్పకాలిక దౌత్య లాభాలు ఏవైనా అతని చర్యల చట్టపరమైన, నైతిక మరియు మానవతా పరిణామాల ద్వారా మసకబారుతాయి.



గత కొన్ని నెలలుగా ట్రంప్ తన మధ్యవర్తిత్వంతో భారత్-పాకిస్థాన్, ఇజ్రాయెల్-పాలస్తీనా వంటి అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించానని పలు మార్లు చెప్పుకున్నారు. మొత్తంగా ఏడు యుద్ధాలను ఆపానని.. అందుకోసం తనక నోబెల్ శాంతి బహుమతి అందించాలని కోరారు. కానీ ఆ దేశాలు మాత్రం ట్రంప్ వాదనలను తోసిపుచ్చాయి. అయినప్పటికీ ఆయన మద్దతు దారులు మాత్రం నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ అర్హుడని వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో సల్మాన్ వ్యాఖ్య ప్రాధాన్యతను సంతరించుకుంది.



### నోబెల్ అడగటం తప్పేముంది?

శ్వేతసౌధంలో అర్మేనియా అజర్బైజాన్ మధ్య శాంతి చట్రాన్ని ఆవిష్కరించిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఘర్షణల్లో, ముఖ్యంగా ఉక్రెయిన్ మరియు రష్యా మధ్య తన మధ్యవర్తిత్వ ప్రయత్నాలు మానవతా ఆందోళనలతో నడిచాయని పేర్కొన్నారు. "నేను దాని కోసం రాజకీయాలు చేయడం లేదు" అని ట్రంప్ విలేకరులతో అన్నారు. "కానీ నేను ఎప్పటికీ స్వచ్ఛందంగా ముందుకు రాను. నేను దాని కోసం చేయడం లేదు. నేను నిజంగా, నంబర్ వన్, నేను ప్రాణాలను కాపాడాలనుకుంటున్నాను కాబట్టి నేను దీన్ని చేస్తున్నాను" అని ట్రంప్ అన్నారు, అందుకే ఆయన "ఉక్రెయిన్ మరియు రష్యాతో చాలా పాల్గొన్నాడు" అని అన్నారు. అర్మేనియా మరియు అజర్బైజాన్ నాయకులు ఇతర ప్రపంచ నాయకుల నుండి విన్న ప్రశంసలను ప్రతిధ్వనించారు, మధ్యవర్తిత్వ చర్చలలో ట్రంప్ పాత్ర నోబెల్ కమిటీ నుండి గుర్తింపు పొందాలని సూచించారు. ట్రంప్ ఈ గౌరవాన్ని స్వాగతిస్తానని ముందే సూచించాడు. తన రెండవ పదవీకాలంలో, ట్రంప్ శాంతికర్తగా గుర్తుండిపోవాలని కోరుకోవడం గురించి మరియు బహుమతిని ఇంటికి తీసుకురావాలనే తన కోరిక గురించి మరింత బహిరంగంగా మాట్లాడారు. "నేను ఉక్రెయిన్ మరియు రష్యాతో చాలా సంబంధం కలిగి ఉన్నాను ఎందుకంటే అధ్యక్షుడు పుతిన్ శాంతిని చూడాలనుకుంటున్నారని మరియు జెలెన్స్కీ శాంతిని చూడాలనుకుంటున్నారని నేను నమ్ముతున్నాను" అని ట్రంప్ అన్నారు. ఏదైనా ఒప్పందం "భూభాగాల మార్పిడికి దారితీస్తుందని" అతను అంగీకరించాడు, కానీ ఉక్రెయిన్ నాయకుడికి కేంద్ర పాత్ర ఉంటుందని నొక్కి చెప్పాడు.

### శాంతి నోబెల్ అందుకున్న ఒబామా

గతంలో జార్జ్ డబ్ల్యూ. బుష్ అధ్యక్ష పదవి తర్వాత దౌత్యం మరియు సహ కారం వైపు ఆయన కదలికలను ప్రోత్సహించడానికి బరాక్ ఒబామా 2008 బహుమతి దోహదపడింది. ఇథియోపియా ప్రధాన మంత్రి అబీ అహ్మద్కు 2018 అవార్డు ఎరిట్రియాతో 20 ఏళ్ల యుద్ధాన్ని పరిష్కరించడానికి చేసిన ప్రయత్నాలకు లభించింది. 2020లో ప్రజాస్వామ్య ఎన్నికలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి శాంతి బహుమతి అహ్మద్ను ప్రోత్సహించింది. ఇబ్బందికరం గా, ఒక సంవత్సరం లోపు అహ్మద్ అంతర్యుద్ధాన్ని ప్రారంభించాడు, అది 600,000 మందికి పైగా మరణించింది మరియు 3 మిలియన్ల మందిని నిరాశ్రయులను చేసింది. నిజమైన శాంతిని నెలకొల్పేవారికి బహుమతులు వారి పని మరియు ప్రభావాన్ని పెంచుతాయి. 1984 విజేత డెస్మండ్ టుటు ఇలా అన్నాడు: "ఒక రోజు ఎవరూ వినలేదు. మరుసటి రోజు, నేను ఒక దైవదూతను." నోబెల్ శాంతికి శక్తివంతమైన శక్తి కావచ్చు.

### గతంలో విమర్శలు చేసిన నోటితోనే

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టి ఎనిమిది నెలలైనా గడవకముందే 2009లో బరాక్ ఒబామా నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకోవడంపై ట్రంప్ తరచూ విమర్శలు గుప్పిస్తుంటారు. ఈ అవార్డును రద్దు చేయాలని 2013లో నార్వేజియన్ నోబెల్ కమిటీని ట్రంప్ కోరారు అయితే తనకు శాంతి బహుమతి కోరుకుంటున్న ఆయన అనేక దేశాల మధ్య చర్చలకు సాయం చేశానని, అయితే తానేం చేసినప్పటికీ తనకు నోబెల్ శాంతి బహుమతి రాదని ట్రూత్ సోషల్లో పోస్టు చేయటం విశేషం. రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపడుతూనే రష్యా-యుక్రెయిన్, ఇజ్రాయెల్-గాజా యుద్ధాలను త్వరగా ముగించాలని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే రెండు సంఘర్షణల్లోనూ శాంతి ఒప్పందం కుదర్చడం ఇప్పటివరకు ఆయనకు సాధ్యం కాలేదు.

### 'ఎంత చేసినా నోబెల్ ఇవ్వరు'

అమెరికాతో వాణిజ్యాన్ని కొనసాగించాలంటే భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ అవసరమని తాను చెప్పానని గత నెలలో ట్రంప్ అన్నారు. "మీతో(భారత్, పాకిస్తాన్) చాలా వ్యాపారం చేయబోతున్నాం. దీన్ని ఆపేద్దాం" అని తాను చెప్పినట్టు ట్రంప్ మీడియాతో అన్నారు. ట్రంప్ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేయాలన్న ఆలోచనను పాకిస్తాన్ పార్లమెంటులోని సెనేట్ డిఫెన్స్ కమిటీ మాజీ చైర్మన్ ముషాహిద్ హుస్సేన్ ప్రశంసించారు. "పాకిస్తాన్కు ట్రంప్ మంచివారు. యూరోపియన్ నాయకులందరూ ఆయనను బాగా ఇష్టపడుతున్నారు" అని ముషాహిద్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. ఇది "దురదృష్టకరం" అని అమెరికాలో పాకిస్తాన్ మాజీ రాయబారి మలీహా లోధి విమర్శించారు. "గాజాలో ఇజ్రాయెల్ జాతి విధ్వంస యుద్ధానికి మద్దతు ఇచ్చిన వ్యక్తి, ఇరాన్పై ఇజ్రాయెల్ దాడిని 'అద్భుతం' అని పిలిచిన వ్యక్తి" అని ఆమె ఎక్స్లో పోస్టు చేశారు "ఇది మన జాతి గౌరవాన్ని దెబ్బతీస్తుంది" అని ఆమె వ్యాఖ్యానించారు.

**బి.వి.రమణ**
**94407 40015**



## ట్రంప్‌కు పాక్ మద్దతు




భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ కుదిరేందుకు దోహదపడిన చర్చల్లో 'పోషించిన పాత్ర'కు గాను అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేయాలని పాకిస్తాన్ ప్రకటించింది. "ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంక్షోభ సమయంలో దౌత్య పరమైన జోక్యం, కీలకమైన నాయకత్వానికి గుర్తింపుగా" ట్రంప్ ఈ అవార్డుకు అర్హులని పాకిస్తాన్ ప్రభుత్వం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. అయితే, భారత్, పాకిస్తాన్ విషయంలో ట్రంప్ మధ్యవర్తిగా వ్యవహరించారన్న వ్యాఖ్యలను భారత్ ఖండించింది. మూడో పక్షం నుంచి తాము ఎలాంటి దౌత్యపరమైన జోక్యాన్ని కోరుకోవడం లేదని తెలిపింది.




## ప్రపంచంలో గొడవలు పెట్టేవాళ్లకి శాంతి బహుమతివ్వాలా?

సాధారణంగా బాలీవుడ్ ప్రముఖులు రాజకీయాలకు దూరంగా ఉంటారు. కానీ బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మాత్రం ఒక రియాలిటీ షో వేదికగా ప్రపంచ రాజకీయాలపై ఊహించని వ్యాఖ్యలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తనదైన స్టైల్లో బిగ్‌బాస్‌షోను హోస్ట్ చేస్తూ.. ఇంటి సభ్యులకు హితబోధ చేస్తున్న సమయంలో సల్మాన్ కీలకమైన వ్యాఖ్య చేశారు. ప్రపంచంలో గొడవలు పెట్టేవాళ్లే శాంతి బహుమ తు లు కోరుకుంటున్నారని ఆయన పరోక్షంగావ్యాఖ్యానించారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది. "ఈ ప్రపం చంలో ఏం జరుగుతోంది? ఎవరు ఎక్కువ గొడవలు పెడుతున్నారో వాళ్లే శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్నారని వ్యాఖ్యానిం చారు. ఈ వ్యాఖ్యను విన్నవారందరికీ అది డొనాల్డ్ ట్రంప్ను ఉద్దేశించి చేసినదిగా అర్థమైంది.



# అత్యంత సంపన్న బోర్డుగా బిసిసిఐ

## ఖాతాలో రూ.20,000 కోట్లు ఉన్నట్టు కథనాలు




ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డు బీసీసీఐ. మరి అది ఎంత రిచ్చో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. బీసీసీఐ ఖాతాలో రూ. 20 వేల కోట్లకుపైగా నిధులు ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత ఐదేళ్లలో బోర్డు సంపద దాదాపు మూడు రెట్లు పెరిగినట్లు సమాచారం. అత్యంత విజయవంతమైన ఐపీఎల్తో బోర్డుకు భారీగా ఆదాయం వస్తోంది. అలాగే ఐసీసీ నుంచి అందే వాటాతోపాటు అంతర్జాతీయ, దేశవాళీ మ్యాచుల మీడియా హక్కుల నుంచి ఆదాయం అందుతోంది. బీసీసీఐ 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 1,623 కోట్ల మిగులు నమోదు చేసింది. ఇది అంతకుముందు ఏడాది రూ.1,167 కోట్లుగా ఉండేది. సెప్టెంబర్ 28న బీసీసీఐ ఏజీఎం జరగనుంది. ఈ క్రమంలో 2024 అకౌంట్స్కు సంబంధించిన స్టేట్మెంట్ వివరాలు బయటకొచ్చాయి. క్రీడా వర్గాల సమాచారం మేరకు.. బీసీసీఐ వద్ద 2019 నాటికి రూ.6 వేల కోట్లు మాత్రమే ఉండేవి. అయితే, గత ఐదేళ్లలో అదనంగా రూ.14,627 కోట్ల సంపదను సృష్టించింది. దీంతో మొత్తం రూ.20,686 కోట్లకు చేరింది. మరే ఇతర క్రికెట్ బోర్డు వద్ద కూడా ఇంత మొత్తం ఉండే అవకాశం లేదు."బీసీసీఐ సభ్యులకు కార్యదర్శి సమర్పించిన వివరాల ప్రకారం.. 2019లో రాష్ట్ర సంఘాలకు చెల్లించాల్సిన వాటితో కలిపి బ్యాంక్ బ్యాలెన్స్ అండ్ క్యాష్ రూ.6,059 కోట్లు ఉండేది. ఇప్పుడు ఆయా సంఘాలకు చెల్లించినది పోగా మిగులు రూ.20,686 కోట్లకు చేరింది. బీసీసీఐ వద్ద 2019 నాటికి రూ.6 వేల కోట్లు గత ఐదేళ్లలో రూ.14,627 కోట్ల సంపద అదనంగా వచ్చి చేరింది. ఒక్క గతేడాదే రూ.4,193 కోట్ల ఆదాయం వచ్చింది.2023-24 ఆర్థిక సంవత్సరంలో బీసీసీఐ రూ.కోట్లకుపైగా నిధులు ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత ఐదేళ్లలో బోర్డు సంపద దాదాపు మూడు రెట్లు పెరిగినట్లు సమాచారం. 1,200 కోట్లను మైదానాల్లో మౌలిక సదుపాయాల కోసం కేటాయించింది. ప్లాటినమ్ జూబ్లీ ఫండ్గా రూ. 350 కోట్లు, క్రికెట్ అభివృద్ధి కోసం రూ.500 కోట్లు కేటాయించింది. రాష్ట్ర క్రికెట్ సంఘాలు రూ.1,990 కోట్లు అందుకొన్నాయి" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఈ వివరాలకు అధికారికంగా 28న జరిగే ఏజీఎంలో ఆమోదం తెలపడమే తరువాయి.

## లండన్‌లో విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్ పూర్తి.. సునీల్ ఛెత్రీకి స్కోరు షేర్!



భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం లండన్లో ఉన్నారు. అక్కడ ఫిట్నెస్ టెస్టుకు హాజరయ్యారు, కానీ సోషల్ మీడియాలో దీని గురించి విమర్శలు వెల్లువెత్తాయి.అందరిని సమానంగా చూడాలని, ఇలాంటి మినహాయింపులు ఇవ్వడం సరైందా అని కామెంట్లు వచ్చాయి.రోహిత్ శర్మ, గిల్, యశస్వి వంటి ఇతర క్రికెటర్లు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్లో ఫిట్నెస్ టెస్టులు పూర్తి చేశారు.కోహ్లీ ఫిట్నెస్ స్కోరు గురించి తాజా సమాచారం. అతని స్నేహితుడు, ఫుట్బాల్ స్టార్ సునీల్ ఛెత్రీ వెల్లడించారు.కోహ్లీ కొన్ని రోజుల క్రితం ఫిట్నెస్ టెస్టు స్కోర్లు తనకు మెసేజ్ చేశారని, ఆ విషయం చర్చలోకి వచ్చింది.సునీల్ ఛెత్రీ మాట్లాడుతూ: వీరిని గమనించడం ఎంతో ప్రేరణ. వీరి ఫిట్నెస్, కృషి మనకు స్ఫూర్తినిస్తాయి.విరాట్ కోహ్లీ, క్రిస్టియానో రొనాల్డో వంటి ఆటగాళ్లు ఎప్పటికీ ఇప్పటి సాధనలో సంతోషపడరు, ఇంకా ఎక్కువ సాధించాల్సింది అనుకుంటారు.ఇవాళ ఏం జరిగిందనేది వారికీ ప్రాధాన్యం కాదుబీ రేపటి కోసం ఎలా సిద్ధం కావాలో మాత్రమే వారిని దృష్టి పెట్టిస్తుంది. ఇది సాధారణానికి కేవలం సులభం కాదు.
అయితే, కోహ్లీ ఫిట్నెస్ టెస్టు స్కోరు ఎంత అనేది మాత్రం సునీల్ ఛెత్రీ వెల్లడించలేదు.

# యోగరాజ్ సింగ్ షాకింగ్ వ్యాఖ్యలు

## మ్యాచ్ ఫిక్సింగ్ మళ్లీ హాట్‌టాపిక్

టీమిండియా మాజీ క్రికెటర్, గ్రేట్ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచాడు. తాజాగా ఇన్సైడ్ స్పోర్ట్స్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 1997 మ్యాచ్ ఫిక్సింగ్ వివాదం గురుంచి యోగరాజ్ మాట్లాడాడు.భారత దిగ్గజ ఆటగాళ్లు కపిల్ దేవ్, మహ్మద్ అజారుద్దీన్లు మ్యాచ్ ఫిక్సింగ్కు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయని, ఉద్దేశ్వపూర్వకంగానే కేసును నీరు గార్చారని ఆయన అన్నాడు. కాగా 1997లో కలిప్ దేవ్పై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచ్చాయి. అయితే అందుకు ఎటువంటి ఆధారాలు లేవని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది."సుప్రీం కోర్టులో కొట్టివేయబడిన మ్యాచ్-ఫిక్సింగ్ కేసు ఫైల్ ఎక్కడ ఉందో జర్నలిస్టులందరినీ అడగండి. ఆ కేసులో మొదటి పేరు కపిల్ దేవ్ది ఉంటుంది. ఆ తర్వాత అజారుద్దీన్లతో పాటు చాలా మంది ఆటగాళ్ల పేర్లు ఉంటాయి. ఆ కేసును ఎందుకు కొట్టేశారు? తర్వాత ఎందుకు రీ ఓపెన్ చేయలేదు? ఎందుకు రీ ఓపెన్ చేయలేదో నాకు తెలుసు. ఎందుకంటే ఇందులో చాలా మంది దిగ్గజ క్రికెటర్ల ప్రమేయం ఉందని యోగరాజ్ పేర్కొన్నారు.

**అసలేంటి మ్యాచ్ ఫిక్సింగ్ వివాదం?**

1997లో టీమిండియా మాజీ ఆటగాడు మనోజ్ ప్రభాకర్ ఓ మ్యాగ్జైన్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సహచర ఆటగాళ్లపై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు చేశాడు. శ్రీలంక వేదికగా జరిగిన సింగర్ కప్-1994లో పాకిస్తాన్తో మ్యాచ్లో మ్యాచ్ ఫిక్స్ చేసేందుకు సహచర భారత ఆటగాడు తనకు రూ. 25 లక్షలు ఆఫర్ చేశాడని ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. దీంతో బీసీసీఐ భారత విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి వైవీ చంద్రచూడ్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అజహర్తో పాటు సచిన్, కపిల్దేవ్, సునీల్ గావస్కర్, నయన్ మోంగియా , అజిత్ వాడేకర్ తదితరులు జస్టిస్ చంద్రచూడ్ కమిటీ ముందు విచారణకు హాజరయ్యారు. అయితే ప్రభాకర్ తన ఆరోపణలకు సరైన ఆధారాలు ఇవ్వలేదని కమిటీ తేల్చింది. అందువల్ల అన్ని ఆరోపణలను కొట్టివేసింది. ఈ కమిటీ నివేదిక తర్వాత కూడా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కొనసాగాయి. 2000లో మళ్లీ మనోజ్ ప్రభాకర్ మీడియాకు ముందుకు వచ్చాడు. తనను మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు అప్పటి కెప్టెన్



కపిల్ దేవ్ ఆఫర్ చేశాడని మరో బాంబు పేల్చాడు. దీంతో సీబీఐ రంగంలో దిగింది. సీబీఐ విచారణలో కూడా కపిల్ దేవ్ నిర్దోషిగానే తేలింది. కానీ మహ్మద్ అజహరుద్దీన్ను మాత్రం సీబీఐ దోషిగా తేల్చింది. మహ్మద్ అజహరుద్దీన్ అప్పటి దక్షిణాఫ్రికా కెప్టెన్ హాన్సీ క్రోనేతో కలిసి మ్యాచ్ ఫిక్సింగ్కు పాల్పడ్డాడని సీబీఐ తన నివేదికలో పేర్కొంది. సీబీఐ రిపోర్ట్ ఆధారంగా అజహరుద్దీన్పై బీసీసీఐ జీవితకాల నిషేధం విధించింది. అయితే 2012లో కోర్టు ఆ నిషేధాన్ని రద్దు చేసింది.

# ధోనీ-ఇర్ఫాన్ స్నేహంపై కట్టుకథలు

## నిజం లేదన్న యుద్ధజీత్ దత్తా



భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై పరోక్షంగా 'హుక్కా' వ్యాఖ్యలు చేసిన ఇర్ఫాన్ పఠాన్ ప్రస్తుతం తీవ్ర విమర్శలకు గురవుతున్నారు. ధోనీ, విరాట్ కోహ్లీపై తరచూ వ్యాఖ్యలు చేసే యువరాజ్ సింగ్ తండ్రి యోగ్రాజ్ సింగ్కు ఇప్పుడు ఇర్ఫాన్ కూడా తోడయ్యాడంటూ నెట్టింట చర్చలు మొదలయ్యాయి.అయితే ఇర్ఫాన్-ధోనీ సంబంధాలపై మరో కోణం వెలుగులోకి వచ్చింది. ధోనీకి ఒకప్పుడు మేనేజర్గా పనిచేసిన యుద్ధజీత్ దత్తా సోషల్ మీడియాలో స్పందించారు.ఇర్ఫాన్ పఠాన్, ఎంఎస్ ధోనీ స్నేహాన్ని నేను ప్రత్యక్షంగా చూశా. అది నాకు దక్కిన అదృష్టం. కొన్నేళ్ల క్రితం ధోనీతో పాటు ఇతర క్రికెటర్ల యాడ్స్కు నేను పనిచేశాను.పెప్సీ షూటింగ్ సమయంలో ఇర్ఫాన్, ధోనీతో కలిసి నేను ఒకే వ్యాన్లో తిరిగాను. ఆ రోజులు మరువలేనివి. షూట్ పూర్తయ్యాక వారిద్దరూ నాకు సంతకాలు చేసిన బ్యాట్లను గిఫ్ట్గా ఇచ్చారు.ఆ బ్యాట్లపై ఆటోగ్రాఫ్ మాత్రమే కాకుండా, తమ స్నేహం గురించి కూడా కొన్ని లైన్లు రాశారు. 'మన మధ్య అనుబంధానికి ఇది గుర్తుగా ఉంచుకో' అని అన్నారు.ఇప్పటికీ ఆ బ్యాట్లు నా వద్ద ఉన్నాయని దత్తా గుర్తుచేసుకున్నారు.అలాగే, ప్రస్తుతం ఇర్ఫాన్పై వస్తున్న విమర్శల నేపథ్యంలో ఆయన స్పష్టం చేశారు. నిజం కంటే కట్టుకథలే త్వరగా వైరల్ అవుతాయి.
అందుకే ఇవాళ జరుగుతున్న ప్రచారం చూస్తే, నాకు ఆ మధుర స్మృతులు గుర్తొచ్చాయని అన్నారు.

# పీకేఎల్-12లో బుల్స్ తొలి గెలుపు, పైరేట్స్ హ్యాట్రిక్ ఓటమి




విశాఖ స్పోర్ట్స్: ప్రొ కబడ్డీ లీగ్ లో మాజీ చాంపియన్ బెంగళూరు బుల్స్ ఎట్టకేలకు బోణీ కొట్టింది. శనివారం జరిగిన పోరులో బెంగళూరు 38-30తో పట్నా పైరేట్స్ను విజయం సాధించింది. పీకేఎల్లో అత్యధికంగా మూడుసార్లు విజేతగా నిలిచిన పట్నా పరాజయాల పరంపరలో 'హ్యాట్రిక్' నమోదు చేసింది. పైరేట్స్ ఆడిన మూడు ఓడగా... మెరుగ్గా ఆడారు. అనంతరం జరిగిన రెండో మ్యాచ్లో గుజరాత్ జెయంట్స్ 37-28తో తమిళ్ తలైవాస్పై గెలుపొందింది. గుజరాత్ జట్టులో ఆల్రౌండర్లు నితిన్ పన్వార్ నాలుగో మ్యాచ్లో బుల్స్ తొలి విజయాన్ని సాధించింది. బెంగళూరు జట్టులో ఆల్రౌండర్ అలీరెజా మిర్జాయిన్ (10), రెయిడర్ ఆశిష్ మాలిక్ (8) అదరగొట్టారు. డిఫెండర్లు దీపక్ శంకర్ (4), యోగేశ్ (3), సత్యప్ప, సంజయ్ చెరో 2 పాయింట్లు చేశారు. పట్నా పైరేట్స్ జట్టులో రెయిడర్ అయాన్ (10) ఒంటరి పోరాటం చేశాడు. నేడు ఆదివారం జరిగే మ్యాచ్లో బెంగాల్ వారియర్స్తో తెలుగు టైటాన్స్, దబంగ్ ఢిల్లీతో జైపూం 15 సార్లు కూతకెళ్లిన అయాన్ పది పాయింట్లు తెచ్చిపెట్టాడు. మిగతావారిలో సుధాకర్ (6), అంకిత్ కుమార్ (4) మెరుగ్గా ఆడారు. అనంతరం జరిగిన రెండో మ్యాచ్లో గుజరాత్ జెయంట్స్ 37-28తో తమిళ్ తలైవాస్పై గెలుపొందింది. గుజరాత్ జట్టులో ఆల్రౌండర్లు నితిన్ పన్వార్ (8), మొహమ్మద్ రెజా (6) రాణించారు. రెయిడర్లు రాకేశ్ 6, హిమాన్షు సింగ్ 4 పాయింట్లు సాధించారు. తలైవాస్ జట్టులో కెప్టెన్ పవన్ సెహ్రావత్ (6), నితీశ్ కుమార్ (5), అర్జున్ దేశ్వాల్ (5) ఆకట్టుకున్నారు. నేడు ఆదివారం జరిగే మ్యాచ్లో బెంగాల్ వారియర్స్తో తెలుగు టైటాన్స్, దబంగ్ ఢిల్లీతో జైపూర్ పింక్ పాంథర్స్ తలపడనున్నాయి.

# పాక్ క్రికెట్ మైదానంలో ఉగ్రదాడి కలకలం



పాకిస్తాన్లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్లో ఉగ్రదాడి తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాదులు బజౌర్ జిల్లా ఖార్ తహసీల్లోని కౌసర్ క్రికెట్ గ్రౌండ్ను ఉగ్రవాదులు టార్గెట్ చేశారు. శనివారం కౌసర్ క్రికెట్ మైదానంలో మ్యాచ్ జరుగుతున్న సమయంలో భారీ పేలుడు సంభవించింది.ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారని స్థానిక పోలీసులు వెల్లడించారు. ఐఈడీని ఉపయోగించి పేలుడు జరిపారని బజౌర్ జిల్లా పోలీసు అధికారి వక్వాస్ రఫీక్వ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గాయపడిన వారిని జిల్లా ప్రధాన అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు సదరు అధికారి తెలిపారు. ఇప్పటివరకు ఏ ఉగ్రవాది సంస్థ కూడా బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటన చేయలేదు. అయితే ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా భద్రతా దళాలు ప్రారంభించిన 'ఆపరేషన్ సర్బకాఫ్'కు ప్రతిస్పందనగా ఈ దాడి జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**స్వల్ప తొక్కిసలాట :** ఈ పేలుడు తర్వాత క్రికెట్ ఆడుతున్న ఆటగాళ్లు, మైదానంలో ఉన్న వీక్షకులు భయంతో పరుగులు తీశారు. ఈ సందర్భంగా స్వల్ప తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పేలుడు ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఖైబర్ పఖ్తుంఖ్వాలో ఇటీవల కాలంలో ఈ తరహా సంఘటన జరగడం ఇది రెండో సారి. కొన్ని వారాల కిందట పోలీస్ స్టేషన్పై క్వాడ్కాప్టర్ ద్వారా దాడి జరిగింది. ఈ దాడిలో ఒక పోలీసు కానిస్టేబుల్ , పౌరుడు గాయపడ్డారు.

**సౌతాఫ్రికా పర్యటనపై నీలినీడలు?**

కాగా వచ్చే నెలలో సౌతాఫ్రికా క్రికెట్ జట్టు మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం పాకిస్తాన్లో పర్యటించనుంది. ప్రోటీస్ టూర్కు ముందు తమ దేశంలో ఇటువంటి ఉగ్రదాడులు జరుగుతుండడంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఆందోళన చెందతుంది. అయితే ఇప్పటికే సౌతాఫ్రికాకు చెందిన భద్రతా అధికారులు కొంత మంది పాక్లో పర్యటిస్తున్నట్లు తెలుస్తోంది.
రాబోయే రోజుల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అవకాశముంది. ఇటీవల కాలంలో పాక్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025తో పాటు పలు ద్వైపాక్షిక సిరీస్లు కూడా జరిగాయి.

# టెండర్ పర్యవేక్షణకు జస్టిస్ నాగేశ్వరరావు కమిటీ

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త వాణిజ్య భాగస్వామిని ఎంపిక చేయడానికి మొత్తం టెండర్ ప్రక్రియను పర్యవేక్షించడానికి ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. రాజ్యాంగానికి సంబంధించిన కేసు పెండింగ్లో ఉన్న యొక్క సెప్టెంబర్ 2 ఉత్తర్వు, జాతీయ సమాఖ్య యొక్క ప్రస్తుత వాణిజ్య భాగస్వాములు కూడా అయిన ఈవెంట్ నిర్వాహకులు ద్వారా జూలై 11 నుండి నిలిపివేయబడిన ఇండియన్ సూపర్ లీగ్ నిర్వహణకు కూడా మార్గం సుగమం చేసింది.ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించడానికి, ఎగ్జిక్యూటివ్ కమిటీ ముగ్గురు సభ్యుల బిడ్ మూల్యాంకన కమిటీ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కి భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి గౌరవనీయులైన జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు" అని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.కమిటీలోని ఇతర ఇద్దరు అధికారులు ఆసియా ఫుట్బాల్ కాన్ఫెడరేషన్ ఆడిట్ మరియు కంప్లైయన్స్ కమిటీ సభ్యుడు కేశవరన్ మురుగసు మరియు అధ్యక్షుడు కళ్యాణ్ చౌబే. యొక్క వాణిజ్య భాగస్వామిని ఖరారు చేసే ప్రక్రియలో తనకు సహాయం చేయడానికి జస్టిస్ రావు ఒకరు లేదా ఇద్దరు నిపుణులను నియమించవచ్చని %బాజ% పేర్కొంది.శనివారం జరిగిన వర్చువల్ సమావేశం తర్వాత ఎగ్జిక్యూటివ్ కమిటీ ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకుంది.సూపర్ కప్ టోర్నమెంట్ను - బహుళ స్థాయిలలోని క్లబ్లకు తెరిచి ఉన్న దేశీయ టోర్నమెంట్ - అక్టోబర్ 25 నుండి నవంబర్ 22 వరకు దశలవారీగా నిర్వహించాలని కూడా నిర్ణయించింది."(కార్యనిర్వాహక కమిటీ) యొక్క వాణిజ్య ఆస్తులను పరిమిత కాలానికి డబ్బు ఆర్జించే హక్కులను నిర్వహించడానికి మరియు ఇవ్వడానికి ఒక ఏజెన్సీని ఎంచుకోవడానికి ఫెడరేషన్ యొక్క కోట్ కోసం అభ్యర్థన ప్రక్రియను ఆమోదించింది" అని తెలిపింది.వాణిజ్య హక్కుల వ్యవధి, అది ఇది అంతర్గత చర్చనీయాంశంగా ఉంటుందని మరియు చాలా సంవత్సరాలు కొనసాగే అవకాశం ఉందని మరియు చాలా తక్కువ సమయం ఉండదని తెలిసింది. ఇది ప్రపంచ ఉత్తమ పద్ధతుల ప్రకారం ఉంటుందని భావిస్తున్నారు.అదనంగా, ఈ సంవత్సరం ఏప్రిల్ 7న జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఏర్పాటు చేయబడిన మాస్టర్ రైట్స్ అగ్రిమెంట్ పై తన టాస్క్ ఫోర్స్ కమిటీ "ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ సిఫార్సులను మూల్యాంకనం చేయడానికి టెండర్ కమిటీగా కొనసాగుతుందని" తెలిపింది.జాతీయ సమాఖ్యతో పునరుద్ధరణపై అనిశ్చితి కారణంగా నిర్వాహకులు ఫుట్బాల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ లిమిటెడ్ జూలై 11న 2025-26 సీజన్ను "నిలిపివేసిన" తర్వాత దేశ దేశీయ ఆటలో సంక్షోభం తలెత్తింది, దీని వలన కనీసం మూడు క్లబ్లు మొదటి జట్టు కార్యకలాపాలను పాజ్ చేయడానికి లేదా ఆటగాళ్ళు మరియు సిబ్బంది జీతాలను నిలిపివేయడానికి ప్రేరేపించాయి.2010లో సంతకం చేయబడిన 15 సంవత్సరాల డిసెంబర్లో ముగుస్తుంది.గత నెలలో ముందు జరిగిన విచారణ సందర్భంగా, నిర్వహించడానికి వాణిజ్య భాగస్వామిని ఎంపిక చేయడానికి బహిరంగ, పోటీ మరియు పారదర్శక టెండర్ (లేదా



సమానమైన ప్రక్రియ) నిర్వహించడానికి మరియు ఏకాభిప్రాయ తీర్మానాన్ని సమర్పించాయి. ప్రపంచ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా.ఈ ప్రక్రియ అక్టోబర్ 15, 2025 నాటికి ముగుస్తుందని మరియు అంగీకరించాయి, తద్వారా క్లబ్లు, ప్రసారకులు, స్పాన్సర్లు మరియు ఇతర వాటాదారులకు భరోసా లభిస్తుంది. సమ్మతికి లోబడి, సీజన్ డిసెంబర్లో ప్రారంభం కావచ్చని వారు కోర్టుకు తెలిపారు.ప్రపంచ ఫుట్బాల్ పాలక సంస్థ మరియు ఆసియా ఫుట్బాల్ కాన్ఫెడరేషన్ భారతదేశంపై అంతర్జాతీయ నిషేధాన్ని బెదిరించిన రెండు రోజుల తర్వాత రెండు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది, అక్టోబర్ 30 నాటికి కొత్త రాజ్యాంగాన్ని ఆమోదించి ఆమోదించాలి లేదా రిస్క్ సస్పెన్షన్కు గురయ్యేలా కి కఠినమైన అల్టిమేటం జారీ చేసింది.సమర్పించిన తీర్మానంలో, ఇలా అంగీకరించింది: "డిసెంబర్ 08, 2010 నాటి ప్రకారం దాని ఒప్పంద మొదటి చర్చల హక్కు మరియు మ్యాచ్ హక్కును వదులుకోండి." ఇది "ఓపెన్, పోటీ మరియు పారదర్శక టెండర్ (లేదా సమానమైన ప్రక్రియ) నిర్వహణ కోసం కి అభ్యంతరం లేని ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తుంది." కూడా కి సంబంధించి హక్కులను వినియోగించుకోవడానికి అభ్యంతరం చెప్పదని ధృవీకరించింది. ఉనికిలో ఉన్న కాలంలో ఏదైనా కొత్త హక్కుదారులు (ఏదైనా ఉంటే).ప్రస్తుత కింద, ఏటా రూ. 50 కోట్లు చెల్లిస్తుంది మరియు ఆగస్టు 18, 2025న జూలై-సెప్టెంబర్ త్రైమాసిక హక్కుల రుసుము రూ. 12.5 కోట్లను సక్రమంగా చెల్లించినట్లు ధృవీకరించింది. అవసరమైతే, రూ. 12.5 కోట్ల హక్కుల రుసుము యొక్క తుది విడతను (అక్టోబర్-డిసెంబర్ 2025) ముందస్తుగా ఇవ్వడానికి కూడా అంగీకరించింది.

# ఆశలన్నీ ఆ రెండు సినిమాలపైనే!

2025 ఏడాదిలో టాలీవుడ్ లో చెప్పుకోదగ్గ రేంజ్ సినిమాలు రాలేదు. బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్లు అందుకున్న సినిమాలు కూడా లేవు. సంక్రాంతికి వస్తున్నాం, మ్యాడ్ స్క్వేర్ వంటి ఒకట్రెండు సినిమాలు తప్పా తెలుగులో పెద్ద హిట్లు రాలేదు. అనేక అంచనాలతో వచ్చిన గేమ్ ఛేంజర్, కింగ్డమ్, కన్నప్ప, హరిహర వీరమల్లు వంటి భారీ సినిమాలు ఓ మోస్తారు టాక్ అందుకున్నా ఆశించిన రేంజ్ లో ఆడలేదు. దీంతో టాలీవుడ్ లో అనేక మంది నిర్మాతలు పలు కారణాల వల్ల చాలా ఒత్తిడిలో ఉన్నారు. బడ్జెట్లు పెరిగిపోవడం, డిజిటల్ ప్లాట్ఫామ్ ల పోటీ ఎక్కువవడం, కొత్త కొత్త నిబంధనలు నిర్మాతలను ఇబ్బందులు పెడుతున్నాయి. ఈ క్రమంలో సినిమాకు పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి రావడం గగనంగా మారింది. అందుకే అనేక మంది డిస్ట్రిబ్యూటర్లు ఎక్కువ ధరకు సినిమా కొనేంత రిస్క్ తీసుకోవడం లేదు. దీంతో చాలా మంది నిర్మాతలు సొంతంగానే తమతమ



సినిమాలు విడుదల చేసుకుంటున్నారు. ఈ ఏడాదిలో ఇప్పటికే 8 నెలలు పూర్తయ్యాయి. మిగిలింది నాలుగు నెలలే. అయితే ఈ నాలుగు నెలల్లోనే తెలుగు బాక్సాఫీస్ ముందుకు రెండు భారీ బడ్జెట్ సినిమాలు రానున్నాయి. ఆ రెండు సినిమాలు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు ఆశలు రేకెత్తిస్తున్నాయి. మరి తెలుగు సినిమాలో విడుదలకు రెడీగా ఉన్న ఆ రెండు క్రేజీ ప్రాజెక్టులు ఏవో కాదు. ఒకటి ఓజీ. మరొకటి అఖండ  పవన్ కళ్యాణ్ ఓజీ ఇప్పటికే భారీ బజ్ ను సంపాదించింది. దానికి తగ్గట్లే సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్, అడ్వాన్స్ సేల్స్ ఓ రేంజ్ లో ఉన్నాయి. ఈ చిత్రం తెలుగు సినిమాలో అన్ని రికార్డులను బద్దలు కొడుతుందని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. అలాగే ఈ చిత్రం ప్రాంతీయ సినిమాల్లో బిజినెస్ కూడా భారీగానే చేసింది. దసరా సెలవులను దృష్టిలో పెట్టుకొని మేకర్స్ ఈ సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేస్తున్నారు. ఈ సెలవుల్లో మరే సినిమా రిలీజ్ లేకపోవడం ఓజీకి కలిసొస్తుంది.

# 'ది ప్యారడైజ్' నుంచి నాని బీస్ట్ మోడ్



నేచురల్ స్టార్ నాని అద్భుతమైన సినీప్రయాణం 17 ఏళ్ళు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంగా తన మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' నుంచి పవర్ ఫుల్ స్టిల్ ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ స్టిల్ లో నాని కంప్లీట్ బీస్ట్ మోడ్‌లో కనిపిస్తూ, ఇప్పటివరకు ఎన్నడూ చూడని ఫెరోషియస్ అవాతర్ లో ఆకట్టుకున్నారు. ఈ స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్యారడైజ్‌లో నాని నెవర్ బిఫోర్ జడల్ క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు. ఈ క్యారెక్టర్ కోసం జిమ్ లో ఇంటెన్స్‌గా వర్క్ అవుట్ చేస్తున్నారని ఈ స్టిల్ చూస్తే అర్థమవుతుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, రా స్టేట్మెంట్, గ్లింప్స్ వీడియోలకు నేషనల్ వైడ్ గా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమా టాకీ పార్ట్ షూటింగు హైదరాబాదులో వేసిన మ్యాసీవ్ సెట్స్ లో జరుగుతోంది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై  నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ది ప్యారడైస్ 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్  మొత్తం ఎనిమిది భాషల్లో రిలీజ్ అవుతూ ఇండియన్ సినిమాలో మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామాలలో ఒకటిగా నిలుస్తోంది.

# ఆహా ఓటీటీలో జెనీలియా



తెలుగులో అతి పెద్ద సింగింగ్ షో ఆహా ఓటీటీ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్ 4 ఎపిసోడ్ లో తాజాగా హాసినీగా తెలుగు ఆడియెన్స్ కు గుర్తుండిపోయిన హీరోయిన్ జెనీలియా అతిథిగా పాల్గొన్నారు. జెనీలియా అతిథిగా సందడి చేయడం తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4కు ఒక హైలైట్ గా నిలుస్తోంది. ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్‌గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్‌గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రతి శుక్రవారం, శనివారం సాయంత్రం 7 గంటలకు ఆహా ఓటీటీలో తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్4 ప్రసారమవుతోంది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ప్రతిభ ప్రోత్సహించేందుకు ఈ తరహా రియాలటీ షోలను ఆహా అందించడంపై సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి.

# ఇకపై స్మార్ట్ స్క్రీన్ థియేటర్లు



సినిమాకి వెళ్లడం అంటే సింగిల్ స్క్రీన్ థియేటర్ లేదా మల్టీప్లెక్స్ స్క్రీన్‌ని ఎంపిక చేసుకోవడం. కానీ ఈ రెండు రకాల వీక్షణ మాత్రమే కాదు. ఇకపై మూడో విధానం అమల్లోకి రానుంది. పివిఆర్ ఐనాక్స్ కొత్తగా స్మార్ట్ స్క్రీన్ సినిమాను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఆ మేరకు తాజా ఇంటర్వ్యూలో పివిఆర్ ఐనాక్స్ గ్రోత్ & ఇన్వెస్ట్‌మెంట్ సీఈఓ ప్రమోద్ అరోరా మాట్లాడుతూ, కంపెనీ తన స్మార్ట్ స్క్రీన్ సినిమా ఇనిషియేటివ్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని, ఈ ఫార్మాట్ టైర్-2 , టైర్-3 పట్టణాలకు క్వాలిటీ ఉన్న సినిమాను తీసుకురావడానికి రూపొందించినది అని తెలిపారు.  నేటి సగటు మల్టీప్లెక్స్ టికెట్ ధర రూ. 254 స్థాయిలో ఉంది. దాదాపు 30-35 శాతం తక్కువ ధరకు స్మార్ట్ స్క్రీన్ సినిమా వీక్షణకు అవకాశం కల్పించాలనేది ప్లాన్. భారతదేశంలో సంవత్సరానికి 1,200 కంటే ఎక్కువ సినిమాలు తీస్తున్నారు. కానీ విడుదలకు సరిపడినన్ని స్క్రీన్ లు లేవ్. తగినంత స్క్రీన్‌లు లేనందున ప్రపంచ బాక్సాఫీస్ ఆదాయంలో ఇప్పటికీ ఎనిమిదవ స్థానంలో ఉంది. స్మార్ట్ స్క్రీన్‌లతో థియేట్రికల్ ఆదాయం భారీగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మల్టీప్లెక్స్ లను తట్టుకోలేని ఆడియెన్ కోసం సినిమాను తీసుకురావడానికి అనుమతిస్తాయి! అని అన్నారు. స్మార్ట్ స్క్రీన్‌లకు గౌర్మెట్ ఫుడ్ కౌంటర్లు ఉండవు. బదులుగా సెల్ఫ్ సర్వీస్ సినిమాహాళ్లుగా ఉంటాయి. క్యూఆర్ కోడ్‌ల ద్వారా టిక్కెట్లు పుట్టుకొస్తాయి. సీట్ వెతుక్కోవడానికి లొకేటర్లు, పాప్‌కార్న్, స్నాక్స్ కోసం వెండింగ్ మెషీన్‌లు ఉపయోగిస్తారని సమాచారం. టికెటింగ్‌లో కస్టమర్‌లకు ఏఐ సాధనాలు ఉపయోగపడతాయి. డిసెంబర్ నాటికి మొదటి స్మార్ట్ స్క్రీన్‌లు తెరవాలనేది ప్లాన్. మొదటి సంవత్సరంలో 50-60 స్క్రీన్లు వస్తాయి. ఏటా 100 స్క్రీన్‌లను జోడిస్తారు.

# ఆస్కార్ దిశగా అడుగులు

ఒకప్పుడు ప్రాంతీయంగా సినిమాలు విడుదల చేస్తూ.. ప్రాంతీయ భాషలలో స్టార్స్ గా, సూపర్ స్టార్స్ గా చలామణి అయిన ఎంతోమంది హీరోలు.. ఆ తర్వాత రాజమౌళి పుణ్యమా అని పాన్ ఇండియా హీరోలుగా మారే ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా రాజమౌళి తన తొలి ప్రయత్నంలో రాణా, ప్రభాస్ వంటి బడా హీరోలతో మల్టీస్టారర్ 'బాహుబలి' మూవీని నిర్మించి.. తెలుగు సినిమా ఖ్యాతిని ఎల్లలు దాటించారు. అంతేకాదు ఆ సినిమాను



ఇండియా వైడ్ భాషలలో రిలీజ్ చేసి పాన్ ఇండియా హీరోలుగా తీర్చిదిద్దారు. ఆ సినిమా భారీ కలెక్షన్స్ వసూలు చేయడమే కాకుండా ఆ హీరోలకి పాన్ ఇండియా మార్కెట్ అందించడంతో చాలామంది ఇప్పటికీ అదే దిశగా అడుగులు వేస్తున్నారు. పాన్ ఇండియా కాదు గ్లోబల్ స్టార్ గా మారాలని ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే రాజమౌళి ఎన్టీఆర్ , రామ్ చరణ్ లతో 'ఆర్ఆర్ఆర్' సినిమా చేసి.. ఏకంగా ఆస్కార్ వేదికపై సినిమాను నిలబెట్టారు.అందులో భాగంగానే మిగిలిన దర్శకులు కూడా తామేమి ఇందుకు అతీతం కాదు అని తమ సినిమాలను గ్లోబల్ మార్కెట్లో రిలీజ్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే హాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన టెక్నీషియన్స్ రంగంలోకి దింపి.. మార్కెట్ పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఇప్పుడు ప్రత్యేకించి నలుగురు టాలీవుడ్ హీరోలు పాన్ ఇండియా కాదు ఏకంగా గ్లోబల్ మార్కెట్ టార్గెట్ అంటూ ఆస్కార్ అందుకునే దిశగా అడుగులు వేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. మరి ఆ హీరోలు ఎవరో ఇప్పుడు చూద్దాం. ఎస్ఎస్ఎంబి 29: మహేష్ బాబు - రాజమౌళి బాహుబలి, ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి.. మహేష్ బాబుతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న చిత్రం ఎస్ఎస్ఎంబి 29. ప్రస్తుతం ఈ వర్కింగ్ టైటిల్ తో రాబోతున్న ఈ చిత్రం ఈస్ట్ కెన్యాలోని ముసాయిమారా, అంబోసెలి ప్రాంతాలలో చిత్రీకరణ జరుపుకుంటోంది. దాదాపు రూ.1200 కోట్లకు పైగా భారీ బడ్జెట్తో.. రెండు భాగాలుగా ఈ చిత్రం విడుదల కాబోతోంది. మొత్తం 120 కి పైగా దేశాలలో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. పైగా బాక్సాఫీస్ రికార్డులను మాత్రమే కాదు ప్రపంచ దృష్టిని ఆకర్షించడం తో పాటూ ఆస్కార్ లక్ష్యంగా ముందడుగు వేస్తున్నారు.

# "లిటిల్ హార్ట్స్" ఎంటర్‌టైన్ చేస్తోందనే ప్రశంసలు వస్తున్నాయి

మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా నటించిన "లిటిల్ హార్ట్స్" సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను అద్భుతంగా ప్రమోట్ చేసి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాస్ తన బీవీ వర్క్స్, వంశీ నందిపాటి తన వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా థియేట్రికల్ గా రిలీజ్ చేశారు. "లిటిల్ హార్ట్స్" సినిమా అన్నివర్గాల ప్రేక్షకుల ఆదరణ



పొందుతూ, సూపర్ హిట్ కావడంతో మూవీ టీమ్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈటీవీ విన్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ - "లిటిల్ హార్ట్స్" సినిమాకు మంచి టాక్ వస్తోంది. ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. టికెట్ బుకింగ్స్ భారీగా జరుగుతున్నాయి. సినిమా జెన్యూన్‌గా సక్సెస్ అయితేనే మేము ఈటీవీ విన్ నుంచి సక్సెస్ మీట్స్ పెడతాం. "లిటిల్ హార్ట్స్" సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రాన్ని ఇంత బాగా ఆడియెన్స్ లోకి తీసుకెళ్లింది మా బన్నీవాస్, వంశీ నందిపాటిగారు. "లిటిల్ హార్ట్స్" సినిమా విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. అన్నారు. డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్ బన్నీవాస్ మాట్లాడుతూ - "లిటిల్ హార్ట్స్" లాంటి చిన్న సినిమాకు ప్రేక్షకుల ఆదరణ ఎలా ఉంటుందో అనే సందేహంతోనే నిన్న ఉదయం 11 గంటలకు 3 షోస్ తో ప్రీమియర్స్ స్టార్ట్ చేశాం. సాయంత్రం7 గంటలకు 29 షోస్ పడ్డాయి. ఈ షోస్ అన్నీ దాదాపు 90 పర్సెంట్ ఫిల్ అయ్యాయి. ఇప్పుడు మల్టీప్లెక్స్‌లో ఒక్క టికెట్ కూడా లేదు. మొత్తం సేల్ అయ్యాయి. రేపు శనివారం కూడా బుక్ అవుతున్నాయి. ఒక చిన్న చిత్రానికి ప్రేక్షకులు అసాధారణ విజయాన్ని అందించడం గొప్ప విషయం. మేము ఈ సినిమా మీద పెట్టుకున్న నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. ఒక మంచి సినిమా అందిస్తే అది చిన్నదా పెద్దదా అని చూడకుండా సక్సెస్ చేస్తారని ప్రూవ్ చేశారు. ఈ రోజు ప్రేక్షకులు కేవలం సూపర్ హిట్ చిత్రాలకే వెళ్తున్నారు. మా మూవీకి పెరుగుతున్న షోస్, టికెట్ సేల్స్ చూస్తే "లిటిల్ హార్ట్స్" సూపర్ హిట్ సినిమా అనే చెప్పాలి. ఈటీవీ విన్ వారు ఈ సినిమాను దాదాపు 50 రోజుల వరకు ఓటీటీలోకి తీసుకురావొద్దని కోరుతున్నా. ఈటీవీ నుంచి నువ్వే కావాలి లాంటి బ్లాక్ బస్టర్స్ వచ్చాయి.

# ముత్యంలా మెరిసిపోతున్న అనన్య

ప్రస్తుతం ప్రపంచ ఫ్యాషన్ ప్రియులను అలరించడానికి "జిక్యూ ఇండియా బెస్ట్ డ్రెస్డ్ 2025" ఈవెంట్ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ప్రత్యేకించి కొంతమంది హీరోయిన్స్ తమ అద్భుతమైన ఆకర్షణతో అందరి దృష్టిని తమ వైపు తిప్పుకున్నారు. ముఖ్యంగా వినూత్నమైన.. సరికొత్త హంగులతో రూపొందించిన ఈ దుస్తులు అటు చూసే ఆడియన్స్‌కు కన్నుల విందుగా అనిపించడమే కాకుండా.. వీటిని ధరించిన సెలబ్రిటీలను దేవకన్యలుగా మార్చేశాయని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే



తాజాగా ముత్యాలతో చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఒక డ్రెస్‌ను ప్రముఖ హీరోయిన్ అనన్య పాండే ధరించింది. ఈ డ్రెస్ ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. వన్ పీస్ డ్రెస్‌గా డిజైన్ చేసిన ఈ ముత్యాల డ్రెస్ థైస్ కనిపించేలా పైకి చాలా అందంగా తయారు చేశారు.. సుమారుగా కొన్ని వేల ముత్యాలను ఈ డ్రెస్ డిజైనింగ్ కోసం ఉపయోగించినట్లు తెలుస్తోంది. అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ చూసి కుర్రాలలో కవిత్వం పుట్టుకొస్తోంది. ముత్యములా కనిపిస్తున్న నిన్ను చూసి చంద్రుడు కూడా సిగ్గుపడతాడేమో సఖి అంటూ ఎవరికి వారు కవిత్వాలు పలికేస్తున్నారు. ఇంకొంతమంది అప్పుడే ముత్యపు దిబ్బ నుండి బయటకు వచ్చావా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ ఆమె అందాన్ని రెట్టింపు చేయడమే కాకుండా ఇలాంటి ఫ్యాషన్ దుస్తులు కూడా ఉంటాయా అని అభిమానుల సైతం నోరెళ్లపెట్టేలా చేస్తోందని చెప్పవచ్చు. ప్రస్తుతం అనన్యకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అనన్య పాండే కెరియర్ విషయానికి వస్తే.. ప్రముఖ నటుడు చుంకీ పాండే కూతురుగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది అనన్య పాండే.'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' చిత్రంతో నటిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. 1998 అక్టోబర్ 30న ముంబై మహారాష్ట్రలో జన్మించింది. ఈ చిత్రం తర్వాత 'పతి పత్ని ఔర్ ఓ' అనే సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక తర్వాత రెండు మూడు చిత్రాలలో నటించిన అనన్య పాండే.. తెలు గులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో.. రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటించిన 'లైగర్' అనే చిత్రంలో నటించింది. అటు విజయ్ దేవరకొండకు ఇది తొలి పాన్ ఇండియా చిత్రం కావడం గమనార్హం. ఇందులో అనన్య అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించింది కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. మొదటి సినిమా డిజాస్టర్ కావడంతో తెలుగులో మళ్లీ ఈమె అవకాశాలు అందుకోలేదు. దాంతో బాలీవుడ్ కే పరిమితమైన ఈమె.. అక్కడే పలు చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరి స్తోంది. కేసరి చాప్టర్ 2 చిత్రంతో ప్రేక్షకులను అలరించిన ఈమె.. ఇప్పు డు మరో రెండు చిత్రాలతో వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044